www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

గురువారం 17- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 210 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఆ స్థలం ఖాళీ చేయండి"..

మాజీ మంత్రి పెద్దిరెడ్డికి నోటీసులు



2వ పేజిలో..

TV3 CHANNEL

రాజధాని కడుతున్నారా..

## నగరం కడుతున్నారా..?

మాజీమంత్రి బుగ్గన సంచలన వ్యాఖ్యలు

2లో.

---

అక్రమ వసలదారులకు

# ట్రంప్ బంపర్ ఆఫర్

స్వీయ బిష్కరణ పథకం అందచేస్తామని ప్రకటన

విమాన ఖర్చులతో పాటు, దారి బత్తెం ఇస్తామని వెల్లడి

**వాషింగ్టన్, (నినాదం):** అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు ఇన్నాళ్లూ కఠిన నిబంధనలు అమలు చేస్తూ వచ్చిన అమెరికా ప్రభుత్వం.. తాజాగా వారికి ఓ బంపర్‌ఆఫర్ ఇచ్చింది. ఎవరైతే స్వచ్ఛందంగా అమెరికా వీడి తమ స్వదేశానికి వెళ్లిపోతారో.. వారికి విమాన టికెట్లతో పాటూ కొంత ఆర్థిక సాయం కూడా చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.



2వ పేజిలో..

---

భారీ లాభాలతో ముగిసిన

## స్టాక్ మార్కెట్లు



**న్యూఢిల్లీ, (నినాదం):** భారత స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. బుధవారం ఉదయం గ్యాప్ డౌన్ తో స్టార్ట్ అయిన మార్కెట్లు–.. నిమిషాల వ్యవధిలోనే కోలుకొని బుల్ ర్యాలీ తీశాయి. మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 309.40 పాయింట్లు (0.40 శాతం) లాభంతో.. 77,044.29 వద్ద, నిఫ్టీ 108.65 పాయిం(0.47శాతం) లాభంతో.. 23,437. 20 పాయింట్ల వద్ద నిలిచాయి. నిఫ్టీ రెండు వారాల గరిష్ట స్థాయిని తాకడం మరో విశేషం.

2వ పేజిలో..

---

## లిక్కర్ స్కామ్..

# రాజ్ కసిరెడ్డికి మరోసారి సిట్ నోటీసులు



**హైదరాబాద్, (నినాదం):** లిక్కర్ స్కామ్ కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఏప్రిల్ 19న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. ఇప్పటికే హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆయన బంధువుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేసిన సిట్ అధికారులు.. రాజ్ కసిరెడ్డి పెట్టుబడులకు సంబంధించిన కీలక వివరాలు సేకరించారు.



ఈ నేపథ్యంలోనే ఆయన పెట్టుబడులు పెట్టిన చిత్ర పరిశ్రమకు చెందిన వారిని సిట్ విచారించే అవకాశం ఉంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ ఇప్పటికే మూడు సార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆయన విచారణకు హాజరుకా లేదు. దీంతో మరోసారి నోటీసులు ఇచ్చారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో

02

---

## రాష్ట్రాన్ని నిలబెట్టండి..

# దేశం నిలబడుతుంది

### ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించండి

- గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పుల కుప్ప
- అభివృద్ధి చేసుకుంటూనే ముందుకు సాగుతున్నాం
- అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ

CM Meeting

**అమరావతి, (నినాదం):** రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు– చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం– బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.





రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన

2వ పేజిలో..

---

తిరుమల తులాభారం

# కానుకల గోల్‌మాల్

గత వైకాపా హయాంలో కాజేశారు

టిటిడి సభ్యుడు భాను ప్రకావ్ రెడ్డి ఆరోపణ

Golmaal




**తిరుమల, (నినాదం):** గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి ఆలయంలో భారీ స్కాం జరిగిందని, కోట్లాది రూపాయల తులాభారం కానుకలను ఇంటి దొంగలు కాజేసారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు.

స్వామి వారికి మొక్కులు చెల్లింపులో భాగంగా భక్తులు వివిధ రూపంలో తులాభారం సమర్పిస్తారని, తులా భారం ద్వారా నిత్యం 10 లక్షల రూపాయలు.. కానుకలను భక్తులు సమర్పిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కోట్లాది రూపాయల తులా భారం కానుకలను స్వాహా చేశారన్నారు. తులా భారంలో అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ నివేదిక ఇస్తే.. అధికారులు తాత్కాలిక ఉద్యోగులను తొలగించి మిన్నకుండిపోయారని భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తులా భారంలో అక్రమాలపై విజిలెన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు. శ్రీవారి ఆలయం వద్ద డ్రోన్ ఎగరడం.. నిఘా వైఫల్యంగా భావిస్తున్నామన్నారు. భద్రతా

2వ పేజిలో..

---



Gold Record

భారీగా పెరిగిన

## బంగారం ధరలు

**న్యూఢిల్లీ, (నినాదం):** ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న వాణిజ్య మార్పులు భారత మార్కెట్‌పై భారీ ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం 24 క్యారెట్ల బంగారం ధరలు రూ.1,650 పెరిగి 10 గ్రాములకు రూ.98,100కు చేరాయి. ఇదే సమయంలో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర కూడా రూ.1,650 పెరిగి రూ.97,650 స్థాయికి చేరుకుంది. ఈ ధరలు ప్రస్తుతం ఆల్ టైం గరిష్టస్థాయికి చేరుకున్నాయి. అమెరికా–చైనా వాణిజ్య సంబంధాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అనేక మంది కూడా సురక్షితమైన బంగారం పెట్టుబడులపైన ఫోకస్ చేస్తున్నారు.

---

## మార్క్ శంకర్‌పై అసభ్యకర పోస్టులు

వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు



**గుంటూరు, (నినాదం):** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టి.. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. బుధవారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడారు..

2లో..

---



రెండోరోజూ ఈడీ

# విచారణకు వాద్రా

భర్త వెంట వచ్చిన ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, (నినాదం):** హరియాణా భూ ఒప్పందానికి సంబంధించిన మనీ లాండరింగ్‌కేసువిచారణలో భాగంగా రాబర్ట్ వాద్రా వరుసగా రెండోరోజు ఇడి ముందు హాజరయ్యారు. ఇదికక్షపూరిత కేసని అన్నారు. ఎప్పుడో పాత కేసులో మళ్లీ ఇప్పుడు విచారణ ఏమిటని ప్రశ్నిం చారు. రాబర్ట్ వాద్రా బుధవారం మరోసారి ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఈసందర్భంగా ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు.ఈ కేసుకు సంబంధించి వాద్రాకు ఈడీ మంగళవారం నోటీసులు జారీచేసి తమ ముందు హాజరుకావాలని ఆదే శించిన సంగతి తెలిసిందే. నోటీసులు అందిన అనంతరం ఆయన నడు చుకుం టూ కార్యాలయానికి వెళ్లారు. దాదాపు 5 గంటల పాటు ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయగా..

2వ పేజిలో..

---

500 మంది

# ఉద్యోగుల తొలగింపు

**అమరావతి, (నినాదం):** ఉద్యోగాలంటే వీళ్లవి.. అసలు ఆఫీసులకు వెళ్లరు. పని చేయరు. కానీ జీతం తీసుకుంటారు. ఇదీ గత ప్రభుత్వంలో ఏపీ ఫైబర్ నెట్‌లో జరిగిన తంతు. 2017లో చంద్రబాబు ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చింది.

AP fiber

ఇంటింటికీ కేబుల్ టీవీ, ఫోన్, ఇంటర్నెట్ కనెక్షన్‌ను అతి తక్కువ ధరకే ఇవ్వాల నేదే ప్రభుత్వం ఉద్దేశం. ఇందులో భాగంగా కేబుల్ ఆపరేటర్లను భాగస్వాములను చేసింది. 2019 మార్చి నాటికి 17 లక్షల కనెక్షన్లు ఇచ్చింది. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫైబర్ నెట్ పడకేసింది. ఐదేళ్లలో 17 లక్షల కనెక్షన్లు 5 లక్షలకు దిగిపోయాయి. సంస్థ ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. కానీ ఉద్యోగులు మాత్రం జీతాలు కరెక్ట్‌గా తీసుకున్నారు. కొందరు కార్యాలయాలకు వచ్చి పని చేసి వేతనాలు తీసుకుంటే మరికొందరు మాత్రం వైసీపీ నేతల ఇళ్లలో పని చేస్తూ డబ్బులు తీసుకున్నారు. ఈ విషయాన్ని

2వ పేజిలో..

---

అమరావతిలో

# సచివాలయ నిర్మాణం

### టెండర్లను ఖరారు చేసిన సిఆర్‌డిఎ

**హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్తుల టవర్.. మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం**



**అమరావతి, (నినాదం):** రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్డీఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లను జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.



మే 1న సచివాలయ, హెచ్‌వోడీ టవర్లకు టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్ట్రక్చర్‌తో నిర్మించాలని సీఆర్డీఏ టెండర్ల షెడ్యూల్‌లో పేర్కొంది.రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణమే అత్యంత కీలకమని చెప్పుకోవచ్చు. ఈ సచివాలయ టవర్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రెండున్నర సంవత్సరాల గడువు విధించారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకుతో పాటు–, ఏడీబీ, హడ్కో, జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రాజధాని అమరావతిలో పలు నిర్మాణాల కోసం రూ.31వేల కోట్లు– రుణాలుగా సమకూర్చా యి. ప్రపంచ బ్యాంకుకు సంబంధించి ఇప్పటికే రూ.480 కోట్లు– మొదటి విడత రుణం కూడా మంజూరు అయ్యింది. ఈ మొదటి విడత రుణంతోనే సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది.

---

## వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

**కంచగచ్చబౌలి భూములపై సుప్రీం సీరియస్**

సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం

**ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం**

నాలగు వారాల్లో పునరుద్దరణ నివేదిక సమర్పించాలని ఆదేశం

**స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి... విచారణ మే 15కు వాయిదా**

**న్యూఢిల్లీ, (నినాదం):** కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.



2వ పేజిలో..

---

సుప్రీం తదుపరి సిజెగా

# జస్టిజ్ బిఆర్ గవాయ్

సిఫారసు చేసిన కొలీజియం

**న్యూఢిల్లీ, (నినాదం):** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుండటంతో



ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటించారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న అమ్రావతిలో జన్మించారు. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు.

---

బెంగగాల్ అల్లర్లలో

# ముగ్గురు మృతి

పదిలక్షల చొప్పున సిఎం ఎక్స్‌గ్రేషియా ప్రకటన



**కోల్‌కతా, (నినాదం):** వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లతో గత కొద్ది రోజులుగా బెంగాల్ అట్టుడుకుతోంది. వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున ముస్లింలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. పలు చోట్ల హింస చెలరేగడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయాలయ్యాయి. ఇక పోలీస్ బలగాలు రంగంలోకి దిగి లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టారు. అయినా కూడా అక్కడక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉన్నాయి.

2లో..

# రాష్ట్రాన్ని నిలబెట్టండి..



ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించాలా అని 16 ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, ఛైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రామీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతముందుకు వెళుతున్నా.. గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్– 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు,రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు.. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ–సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.

# అమరావతిపై కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారు

## మంత్రి నారాయణ ఆగ్రహం



**అమరావతి, (నినాదం):** రాజధాని అమరావతి పై కొంతమంది లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతుల భూముల ధర నిలవాలన్నా.. పెరగాలన్నా స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలని చెప్పారు. బుధవారం మీడియాతో మంత్రి మాట్లాడారు. "విదేశాల నుంచి వచ్చి పరిశ్రమలు పెట్టాలంటే ఫ్లైట్ కనెక్టివిటీ ఉండాలి. అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం కట్టాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన. స్మార్ట్ ఇండస్ట్రీస్ వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఎయిర్‌పోర్ట్ కోసం భూసేకరణ లేదా భూ సమీకరణ అనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే అమరావతిలో పనులు ప్రారంభం అయ్యాయి. భూములిచ్చిన రైతు సోదరులకు ఎలాంటి అపోహలు వద్దు. ఇచ్చిన మాట ప్రకారం అన్నీ చేస్తాం. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తవుతుంది" అని పి.నారాయణ తెలిపారు.

## మార్క్ శంకర్‌పై

# అసభ్యకర పోస్టులు

### వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

**గుంటూరు, (నినాదం):** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టి.. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. బుధవారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మార్క్ శంకర్ లక్ష్యంగా పెట్టిన పోస్ట్‌లపై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించామన్నారు. అందులోభాగంగా దర్యాప్తు చేపట్టామని... దీంతో ఈ పోస్టులు పెట్టిన వ్యక్తి..కర్నూలు జిల్లాకు చెందిన పొట్టపాశం రఘు అలియాస్ పుష్పరాజ్‌గా గుర్తించామని చెప్పారు. అనంతరం అతడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అల్లు అర్జున్, పవన్ కల్యాణ్ మధ్య జరిగిన సోషల్ మీడియా వార్‌లో భాగంగా అతడు ఈ పోస్ట్ చేశారని పేర్కొన్నారు. అల్లు అర్జున్‌కు మద్దతుగా మెగా కుటుంబంపై రఘు అలియాస్ పుష్పరాజ్ ద్వేషం పెంచుకున్నాడని తెలిపారు. గతంలో మహిళలపై సైతం ఇతడు అసభ్యకరమైన పోస్టింగ్స్ పెట్టాడని గుర్తు చేశారు. సింగపూర్‌లోని ఓ పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలయ్యాయి.ఈ ప్రమాద దంపై సమాచారం తెలియగానే.. పవన్ కళ్యాణ్‌తోపాటు.. ఆయన సోదరుడు చిరంజీవి దంపతులు సింగపూర్ వెళ్లారు. అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందిన మార్క్ శంకర్ ఆరోగ్యం ప్రస్తుతం కుదుట పడినట్లు– తెలుస్తోంది. మరోవైపు కుమారుడు ప్రాణాలతో సురక్షితంగా బయటపడడంతో.. మార్క్ శంకర్ తల్లి అన్నా.. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తలనీలాలు సమర్పించుకొన్నారు. అలాగే వెంగమాంబ సన్నిధిలో ఒక పూట భోజనానికి విరాళం సైతం అందజేశారు. అలాంటి వేళ.. మార్క్ శంకర్ గాయపడ డంతో.. అతడినే లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ క్రమంలో నిందితుడిని అరెస్ట్ చేశారు.

## శ్రీశైలం దారిలో వన్యప్రాణుల రక్షణ

### వాహనాలపై నిషేధంతో సత్ఫలితాలు

**శ్రీశైలం, (నినాదం):** నల్లమల అటవీ ప్రాంతమైన హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణాలను నిషేధించిన తర్వాత సత్ఫలితాలు ఇస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వాహనాల వేగం నిరోధించాలని అన్నారు. ఇక్కడ వాహనాల వేగం కారణంగా అటవీ జంతువులు వాటి కింద పడి చనిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతోపాటు రాత్రివేళ ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న వాహనాల వల్ల పలు వన్యప్రాణులు మరణించిన నేపథ్యంలో కొత్తగా వాహనాల వేగనియంత్రణకు చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇటీవల స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లతో జరిపిన వన్యప్రాణుల సర్వేలో వెల్లడైన వాస్తవాలతో ఇకనుంచి వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీంతోపాటు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిషేధించాలని నిర్ణయించారు. అభయారణ్యంలో రోడ్డు ప్రమాదాల బారినుంచి వన్యప్రాణుల పరిరక్షణ కోసం హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు 40 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కువగా నడపరాదని తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

# కానుకల గోల్‌మాల్

సిబ్బంది కొరత వుందని.. సిబ్బందిని కూడా పెంచుతామని ఆయన తెలిపారు. త్వరలోనే యాంటీ డ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తామని భానుప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. కాగా తిరుమల శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతంలో మంగళవారం డ్రోన్ ఎగరడం కలకలం రేపింది. అత్యంత పవిత్రమైన, భద్రతాపరంగా కీలకమైన ఈ ప్రాంతంలో డ్రోన్ కెమెరాను అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి రాజస్థాన్‌కు చెందిన ఓ యూట్యూబర్‌ను తిరుమల విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ మంగళవారం దాదాపు పది నిమిషాల పాటు– శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాను వినియోగించినట్లు– తెలిసింది. అంతకుముందు, ఉదయం నుంచే ఆ వ్యక్తి తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. డ్రోన్ గగనతలంలో ఎగురుతున్న విషయాన్ని గమనించిన విజిలెన్స్ సిబ్బంది తక్షణమే స్పందించారు. ప్రస్తుతం యూట్యూబర్ ను విచారిస్తున్నామని, డ్రోన్ కెమెరా మెమరీ కార్డును స్వాధీనం చేసుకొని అందులోని దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

## అభివృద్ధి, సంక్షేమం

# ధ్యేయంగా పాలన

### అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**గుంటూరు, (నినాదం):** అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న పరిస్థితులను ప్రజలకు వివరించి, పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ఏవిధంగా కష్టపడుతున్నదో తెలియజేయాలని సూచించారు.పరిశ్రమల స్థాపనతో ఉద్యోగాల కల్పన సాధ్యమవుతోం దని, ఆ దిశగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.

## బెంగాల్ అల్లర్లలో

# ముగ్గురు మృతి



ఇక నిరసనకారులు వాహనాలను తగలబెట్టారు. ఇదిలా ఉంటే ముర్షిదాబాద్ హింసలో మరణించిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సాయం ప్రకటించారు. రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను మమత ప్రకటించారు. ఇక అల్లర్ల కారణంగా వందలాది హిందూ కుటుంబాలు ఇళ్లను వదిలి వేరే చోట ఆశ్రయం పొందుతున్నారు. ఇక హింసకు పాల్పడిన 150 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదిలా ఉంటే వక్ఫ్ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోమని ఇప్పటికే సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. కానీ అల్లర్లు ఆగలేదు. తాజాగా బుధవారం నేతాజీ ఇండోర్ స్టేడియంలో ముస్లిం మతాధికారులు, ఇమామ్‌లు, ముజ్జిన్‌లు, ముస్లిం మేధావులతో మమతా బెనర్జీ అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల బాధ్యతను కోల్‌కతా మేయర్, ముస్లిం సమాజానికి చెందిన సీనియర్ టీఎంసీ నేత ఫిర్హాద్ హకీమ్‌కు అప్పగించారు. శాంతిని నెలకొల్పేందుకు ముస్లిం పెద్దలతో మమత చర్చించనున్నారు.

## రాజ్ కసిరెడ్డికి మరోసారి సిట్ నోటీసులు

కీలక పాత్రధారి కసిరెడ్డి రాజశేఖరరెడ్డి (రాజ్ కసిరెడ్డి).. దోచుకున్న నల్లధనాన్ని వైట్‌లోకి మార్చుకునేందుకు సినిమాల నిర్మాణం చేపట్టినట్లు దర్యాప్తులో తేలింది. చిత్ర నిర్మాణ సంస్థను నెలకొల్పి.. ఓ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించారు. తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో 2023 జూన్ 29న ఈ సినిమాను విడుదల చేశారు. దీనికి కథ కూడా రాజ్ కసిరెడ్డే సమకూర్చినట్లు టైటిల్స్‌లో వేసుకున్నారు. అయితే, ఆ సినిమాను ఎంత బడ్జెట్‌లో నిర్మించినట్లు చెప్పారు? దానికి వాస్తవంగా చేసిన వ్యయం ఎంత? ఈ సొత్తు ఎక్కడి నుంచి సమకూరింది? ఏయే రూపాల్లో చెల్లించారు? ఈ సినిమాకు జరిగిన వ్యాపార మెంత? తదితర వివరాలన్నీ ఇప్పటికే సిట్ సేకరించింది. కొంతమందికి నగదు రూపంలో చెల్లించినట్లు గుర్తించింది.

## రైతుల ఉచ్చుకు చిక్కుకున్న చిరుత

మదనపల్లె,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పొన్నేటిపాళ్యం గ్రామం సమీపంలోని అడవిలో ఓ చిరుత ఉచ్చులో చిక్కుకుంది. రైతులు తమ పంట పొలాలను అడవి జంతువుల నుంచి కాపాడుకోవడానికి ఏర్పాటు చేసిన ఉచ్చులో ఈ చిరుత చిక్కుకొని గంటల తరబడి నరకయాతన అనుభవించింది. బుధవారం ఉదయం పొలాలకు వచ్చిన రైతులు చిరుతను కనుక్కొని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున గుమి కూడారు. రాత్రి నుంచి ఉచ్చులో చిక్కుకున్న చిరుతను బయటకు తీసేందుకు ఫారెస్ట్ ప్రయత్నాలు చేసారు. ఎఫ్ ఆర్ వో జయ ప్రసాద్ రావు, సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు, ఫారెస్ట్ ఆఫీసర్లు సుమిత, జయరాం, ఉమాదేవిలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. తరవాత దానిని సురక్షితంగా అడవిలోకి వదిలారు.

## అక్రమ వసలదారులకు

# ట్రంప్ బంపర్ ఆఫర్

అమెరికా నుంచి బయటికి పంపించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. అమెరికాలోని వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ దేశం విడిచివెళ్లేవారికి విమాన ఛార్జీలు, స్టైఫండ్‌ను అందిస్తున్నట్లు– చెప్పారు. ఈ సందర్భంగా యాంకర్ ట్రంప్‌కు ఓ వీడియో చూపించారు. ఓ వ్యక్తి 20 ఏళ్ల క్రితం చట్టవిరుద్ధంగా అమెరికాకు వచ్చాడని, ప్రస్తుతం అతికి పిల్లలు కూడా ఉన్నారని ఆ వీడియో సారాంశం. తాను ఓటు వేయలేకపోయినా, తాను ట్రంప్‌కు మద్దతు ఇచ్చేవాడినని ఆ వ్యక్తి తెలిపారు. ఈ వీడియో చూసిన ట్రంప్.. ఇలాంటి వ్యక్తిని తమ దేశంలో ఉంచుకోవాలని అనుకున్నట్లు– చెప్పారు. ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా చెప్పారు. వలసదారులను దేశం నుంచి పంపించడమే తమ ప్రథమ లక్ష్యమని, అయితే వారు ఉండడానికి అర్హులని తేలితే.. తిరిగి వెనక్కి తీసుకురావడానికి కూడా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వీయ బహిష్కరణకు తుది ఉత్తర్వులు పొంది కూడా 30 రోజులు దాటి అమెరికాలో నివసిస్తున్న వారికి రోజుకు 998 డాలర్లు జరిమానాగా విధిస్తామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్వీయ బహిష్కరణ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. స్వతహాగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లడం వెళ్లాలనేకునే వారికి సాయం అందిస్తామని చెప్పారు. తమ దేశాలకు వెళ్లే క్రమంలో చార్జీలను భరించలేకపోతే.. సబ్సిడీ విమాన సర్వీసుకు కూడా అర్హులవుతారని అధికారులు పేర్కొన్నారు.

## కాకానికి వరుస షాక్‌లో
## ప్రధాన అనుచరులు టిడిపిలో చేరిక

**నెల్లూరు, (నినాదం):** ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మాజీమంత్రి కాకాణికి వరుసగా షాక్ మీద షాక్‌లు తుగులుతున్నాయి. ఆయన కేసుల్లో ఇరుక్కుని పరారీలో ఉండడంతో ఆయన అనుచరులు టిడిపిలో చేరుతున్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తానికి మొత్తంగా ఖాళీ అవుతోంది. ఈ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.. దగ్గర దగ్గర నెలరోజులుగా పరారీలో ఉన్నారు. అతడి కోసం జిల్లా పోలీసులు గాలిస్తున్నారు. ఆ క్రమంలో హైదరాబాద్,బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి కాకాణి కోసం జల్లెడ పడుతున్నారు. అందులోభాగంగా అతడి బంధువులు, స్నేహితుల నివాసాలపై నిఘాను సైతం పెంచారు. ఇక అతడు దేశం విడిచి వెళ్లకొండ లూక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు.దీంతో కుటు–ంబ సభ్యులతో ఫోనులో కూడా అందుబాటు–లో లేకుండా కాకాణి తప్పించుకొని తిరుగుతూన్నార. ఈ నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణిపై వైసీపీ లీడర్ నుంచి కేడర్ వరకు ప్రతి ఒక్కరిలో నమ్మకం సన్నగల్లితొంది. దాంతో ఆ పార్టీకి చెందిన వారంతా వైసీపీకి గుడ్ బై చెప్పేసి.. టీడీపీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. ఆ క్రమంలో వైసీపీ సీనియర్ నేత అక్కెం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 40 కుటుంబాల వారు.. టీడీపీలో బుధవారం చేరారు. వారిలో ముఖ్య నేతలు.. పెదమల్లు శ్రీనివాసులు రెడ్డి,శేషారెడ్డి,రమణారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు. వారిందరికి స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. పార్టీ కండువాలు కప్పి సాధరంగా టీ–డీపీలోకి ఆహ్వానించారు. దీంతో కాకాణికి దెబ్బ మీద దెబ్బ తగులుతోందనే ఓ చర్చ అయితే సర్వేపల్లి నియోజకవర్గంలో సాగుతోంది. ఎందుకంటే.. ఇప్పటికే ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పాడి.. కాకాణిని గాలిస్తున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని కేడరంతా గంపగుత్తగా టీడీపీలో చేరిపోతోంది.

# వరుసగా రెండోరోజూ ఈడి విచారణకు వాద్రా

బుధవారం కూడా హాజరుకావాలని ఆదేశించారు. ఈక్రమంలోనే ఆయన తాజాగా ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. ఈసందర్భంగా వాద్రా లోపలికి వెళ్తుండగా ప్రియాంక ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం వాద్రాను అధికారులు విచారిస్తున్నారు. ప్రియాంక కార్యాలయంలోని వెయిటింగ్ రూమ్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలాఉండగా.. విచారణకు హాజరయ్యే సమయంలో వాద్రా ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇది చాలా దురదృష్టకరం. ప్రభుత్వ తప్పిదాలను బయటకు చెప్పేవారిపై ఈడీతో సహా ఇతర ఏజెన్సీలు దాడులు చేస్తున్నాయి. దీన్ని దేశంలోని ప్రతిఒక్కరూ గమనిస్తున్నారు. ఈ ఏజెన్సీలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలా చేస్తున్నారు. నాపై చేస్తున్న తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా నేను పోరాటం చేస్తున్నా. అందుకే ఇది జరిగింది. ప్రజలు నాతో ఉన్నారు. వారు నన్ను రాజకీయాల్లో చూడాలను కుంటున్నారని వాద్రా పేర్కొన్నారు. ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు–. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్ల భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది.

## భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 738.25 పాయింట్లు–(1.41 శాతం) పెరిగి 53,117.75 వద్ద, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 371 పాయింట్లు– పెరిగి 52,345 వద్ద స్థిరపడటంతో మార్కెట్ సెంటిమెంట్ ఉత్సాహంగా ఉంది. ఈక్విటీ–బెంచ్‌మార్క్‌లు ఇవాళ్టి సెషన్‌ను రోజు గరిష్ఠ స్థాయిలో ముగించడం మరో ఆసక్తికర అంశం. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగం షేర్లలో బలమైన కొనుగోళ్ల కారణంగా వరుసగా మూడవ రోజు లాభాలను నమోదు చేశాయి. దలాల్ స్ట్రీట్‌లో బ్యాంకులు ముందంజలో ఉన్నాయి. యాక్సిస్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నిఫ్టీ లాభాల్లో కీలక పాత్ర పోషించాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ 4–5శాతం ర్యాలీ తీసి మిడ్‌క్యాప్ సూచీలను ముందుకు తీసుకెళ్లాయి. నిన్న భారత స్టాక్ మార్కెట్లు భారీ స్థాయిలో పెరిగిన సంగతి తెలిసిందే. అదే ఊపును మార్కెట్లు– ఇవాళ వరుసగా మూడో రోజు కొనసాగించడం విశేషం. నిన్న మంగళవారం సెన్సెక్స్ 1,671.65 పాయింట్లు– లేదా 2.22 శాతం లాభంతో.. నిఫ్టీ 513.45 పాయింట్లు– లేదా 2.25 శాతం లాభంతో ముగిసిన సంగతి తెలిసిందే.

## 500 మంది ఉద్యోగుల తొలగింపు

కూటమి ప్రభుత్వం గుర్తించింది. సూర్య ఎంటర్ ప్రైజెస్ ద్వారా నియమించిన వారంతా కార్యాలయానికి రాకుండానే జీతాలు తీసుకున్నట్లు తేలింది. దీంతో ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగిస్తూ ఆదేశించింది. ఇకపై ఎలాంటి పొడిగింపు ఉండబోదని స్పష్టం చేసింది



# తిరుపతి గోశాలను సందర్శించిన నారాయణ

### రాజకీయం చేయడం తగదని హితవు



**తిరుపతి, (నినాదం):** టీటీడీకి చెందిన ఎస్వీ గోశాలలలో వందలాది గోవులు మృతిచెందాయంటూ వైసీపీ నేతలు చేసిన ఆరోపణలపై దుమారం రేగింది.. అలాంటి ఏమీ లేదంటూ.. అదంతా తప్పుడు ప్రచారమేనంటూ టీటీడీ కొట్టిపారేసింది.. అయితే, క్షేత్రస్థాయిలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పరిశీలనకు వెళ్లారు.. తిరుపతిలోని ఎస్వీ గోశాలను పరిశీలించిన ఆయన.. గోవుల ఆరోగ్య పరిస్థితులు, గోవులకు అందుతున్న దాణాపై ఆరా తీశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. టిటిడి గోశాలలో సిబ్బంది నిర్లక్ష్యం ఎక్కడా లేదు, గోవులకు కావాల్సినంత దాణా ఉందని వెల్లడించారు.. ప్రతినిత్యం గోవుల ఆరోగ్యాన్ని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు.. గోవులు పుష్టిగా ఆరోగ్యంగా ఉన్నాయని తెలిపారు. గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి.. హరినాథరెడ్డిని సస్పెండ్ చేయడం కాదు విధుల నుంచి తొలగించాలని సీపీఐ నారాయణ డిమాండ్ చేశారు.. గతంలో గోవులకు పురుగుల దాణా పెట్టడం దారుణం అన్నారు.. కమిషన్ల కోసం హరినాథరెడ్డి గోవులను విక్రయించారు.. టైం స్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగుల నుంచి హరినాథరెడ్డి కమిషన్లు తీసుకునేవారు అంటూ ఆరోపణలు గుప్పించారు.. మరోవైపు.. తిరుపతి విమానాశ్రయంలో శ్రీవాణి టిక్కెట్లను అందిస్తుండడం శుభపరిణామంగా పేర్కొన్నారు. మూడు నెలలుగా శ్రీవాణి టిక్కెట్ల సంఖ్యను పెంచడాన్ని స్వాగతిస్తున్నాను అన్నారు.. అయితే, గోశాలను వైసీపీ రాజకీయలబ్ధి కోసం వాడుకోవడం కరెక్ట్ కాదు, టీటీడీని అప్రతిష్టపాలు చేయవద్దు అని నారాయణ విజ్ఞప్తి చేశారు

# ఆ స్థలం ఖాళీ చేయండి..

## మాజీ మంత్రి పెద్దిరెడ్డికి నోటీసులు

**తిరుపతి, (నినాదం):** వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి దేవాదాయ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చారు. తిరుపతి రాయల్ నగర్ ప్రాంతం బుగ్గమఠం స్థలాన్ని ఖాళీ చేయాలని పేర్కొన్నారు. తమ స్థలాన్నిపెద్దిరెడ్డి ఆక్రమించారంటూ బుగ్గమఠం నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదుతో ఆయనకు ఈ నెల 11న నోటీసులు జారీ చేశారు. వారంలో ఖాళీ చేయాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే పెద్దిరెడ్డి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం ఉదయం ఆయన ఇంటి వద్దకు అధికారులు వెళ్లారు. పెద్దిరెడ్డి ఆక్రమించుకున్న స్థలంలో కొలతలు చేపట్టేందుకు ప్రయత్నం చేశారు. అయితే అధికారులను పెద్దిరెడ్డి అనుచరులు అడ్డుకున్నారు. దీంతో అధికారులు వెను తిరిగి వెళ్లిపోయారు. దీంతో తదుపరి చర్యలపై అధికారులు దృష్టి పెట్టారు. కాగా తిరుపతి బుగ్గమఠం స్థలాన్ని ఆక్రమించారంటూ గతంలోనే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. తన ఇంటి కోసం బుగ్గమఠం స్థలంలో అక్రమంగా రోడ్డు నిర్మించి గేటు నిర్మాణం చేపట్టారని స్థానికుల ఫిర్యాదుతో మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. పెద్దిరెడ్డి ఏర్పాటు చేసిన రోడ్డు, గేటును తీసివేశారు. పెద్దిరెడ్డి హైకోర్టుకు వెళ్లినా ఎదురుదెబ్బ తగిలింది.

## అగ్ని ప్రమాద బాధితులకు

# చెక్కుల పంపిణీ..

### హోంమంత్రి అనిత హామీ



**అనకాపల్లి, (నినాదం):** బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత పరిహారం అందజేశారు. అనకాపల్లి జిల్లా కోటఊరట్ల మండలం కైలాసపట్నం లో బాణాసంచా తయారీ కేంద్రం లో పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో పలువురు మృతి చెందగా.. మరికొందరికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. బాదిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం రూ.15 లక్షలు పరిహారంగా ఇస్తామని ప్రకటించింది. ఇందులో భాగంగా హోం మంత్రి అనిత బుధవారం కైలాసపట్నం అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదంలో చనిపోయిన వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అంతేగాక వారి కుటుంబసభ్యులను ఓదార్చి, ప్రభుత్వం వారికి అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక అగ్ని ప్రమాదంలో చనిపోయిన కైలాసపట్నంకు చెందిన పురంపాప, గోవిందు, వేణుబాబు, చౌడివాడ గ్రామానికి చెందిన యస్.బాబురావు, రాజుపేట గ్రామానికి దాడి రామలక్ష్మి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.15 లక్షల పరిహారానికి సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదం జరగడం బాధాకరమని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందుతోందని తెలిపారు. అలాగే మృతుల కుటుంబాల్లో ఉన్న చిన్నారులు మహేష్, బాలసాయిలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. అంతేగాక త్వరలోనే క్షతగాత్రులకు కూడా పరిహారం అందజేస్తామని అనిత హామీ ఇచ్చారు.

# రాజధాని కడుతున్నారా.. నగరం కడుతున్నారా..?

## మాజీమంత్రి బుగ్గన సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, (నినాదం):** అమరావతి విషయంలో రాజధాని కడుతున్నారా.. నగరం కడుతున్నారా? కూటమి ప్రభుత్వం చెప్పాలని మాజీ ఆర్థికమంత్రి, వైసీపీ నేత బుగ్గన రాజేంద్రనాథ్ డిమాండ్ చేశారు. ఏపీలో ప్రభుత్వం చేస్తున్న అప్పులపై స్పందించిన బుగ్గన.. కూటమి ప్రభుత్వం పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14వ ఆర్థిక సంఘం సమయంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా.. 15వ ఆర్థిక సంఘం సమయంలో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఉన్నాయని తెలిపారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో ప్రభుత్వ అప్పు గురించి టీడీపీ ప్రజలను తప్పుదోవ పట్టించిందని అన్నారు. 2014–19 మధ్య అప్పుశాతం ఎక్కువ ఉన్నదని, 2019–24 మధ్య అప్పు శాతం తక్కువ ఉన్నదని, ఈ విషయాన్ని ఆర్బీఐ , కాగ్ ఇతర కేంద్ర సంస్థలన్నీ స్పష్టం చేశాయని తెలిపారు. పది నెలలలోపే ఈ ప్రభుత్వం 90వేల కోట్ల అప్పు చేసిందని అన్నారు. ప్రజలకు ఒక్క పథకం కూడా ఇవ్వలేదని, డబ్బులన్నీ ఏమవుతున్నాయో తెలియడం లేదనా మండిపడ్డారు. ఏమైనా రాజధాని అమరావతి నిర్మాణం అని చెబుతున్నారని, కూటమి ప్రభుత్వం ఒక రాజధాని కడుతున్నారా? నగరం కడుతున్నారా చెప్పాలి? అని ప్రశ్నించారు. ఇక 16వ ఆర్థిక సంఘం వివిధ రాష్ట్రాల పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిందని, ఈ ఆర్థిక సంఘానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున సూచనలు చేస్తున్నామని అన్నారు. ఆర్థిక సంఘం రాష్ట్రానికి సంబంధించిన పన్నుల వాటా, స్థానిక సంస్థల గ్రాంటు, ప్రత్యేక గ్రాంట్లు సిఫార్సులు చేస్తుందని, సెస్‌లు సర్ ఛార్జీల కారణంగా రాష్ట్రాలకు వచ్చే పన్నుల వాటా తగ్గుతోందని వివరించారు. అందుకే రాష్ట్రానికి రావాల్సిన వాటా 42 శాతానికి బదులుగా 50 శాతం వాటా ఇవ్వాలని కోరారు. ఇక కుటుంబ నియంత్రణ ద్వారా జనాభా తగ్గించుకున్న రాష్ట్రాలు నష్టపోకుండా వారికీ బోనస్ ఇవ్వాలని ఆర్థిక సంఘాన్ని బుగ్గన కోరారు.

# వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు–, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు– కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

## బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINSERV రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబై పూణే రోడ్ అకుర్డి పూణే 411035
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు 40 29 1 సి ఎస్‌పి స్క్వేర్ పార్క్ రోడ్ మలబార్ గోల్డ్ షాప్ కర్నూల్ 518001.
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు డోర్ నెం 14 21 85 ధర్వాప్ రోడ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, చీరాల, పిన్ 523155.
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు డోర్ నెం 32 9 17 మధు మహాలక్ష్మి ఛాంబర్స్, ఇమ్మిచెట్టు సెంటర్ దగ్గర, మొగల్రాజపురం విజయవాడ 520010
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ 2వ అంతస్తు ప్రదీప్ ప్లాజా 23 8 153 న్యూ బాలాజీ కాలనీ ఎయిర్ బైపాస్ రోడ్ తిరుపతి 517501
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 6 3 891 892 4వ అంతస్తు సోమాజిగూడ సర్కిల్ దగ్గర బెల్వెడేరే రాజ్‌భవన్ రోడ్ హైదరాబాద్.
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెంట్రల్ బ్యాంక్ పైన 2వ అంతస్తు 8 477 నుండి 483 మెయిన్ రోడ్ మంచిర్యాల తెలంగాణ 504208.

**సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు**

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఆస్తిపై చెల్లించిన గృహ రుణం/రుణాలకు సంబంధించి అసలు, వడ్డీ మరియు ఇతర ఛార్జీలను చెల్లించడంలో విఫలమైన రుణగ్రహీతలు సహ-రుణగ్రహీతలకు ఈ క్రింది నోటీసును ఇవ్వడమైనది. ఫలితంగా, రుణం/రుణాలు నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)గా మారాయి. దీని ప్రకారం, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని నిబంధనల యొక్క సెక్షన్ 13(2) కింద వారి చివరి చిరునామాలకు నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి అందించబడకుండా/బట్వాడా చేయబడకుండా తిరిగి ఇవ్వబడ్డాయి, కాబట్టి రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు కాలానుగతముగా పొందిన రుణ సౌకర్యాల కింద వారి బకాయిలను క్లియర్ చేయాలని ఈ ప్రచురణ నోటీసు ద్వారా వారికి తెలియజేయబడింది/తెలియజేయబడింది.

| లోన్ ఖాతా నెం./ రుణగ్రహీత(లు) తనఖాదారు(లు) హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం |
|---|---|---|
| LAN: P482PHF12992326<br>1. విక్రమ్ ట్రేడర్స్ మరియు ప్రొప్రైటర్ వానర్స అనిల్‌కుమార్<br>నివాసం: 76/102-4 వాసవి నగర్ బళ్లారి రోడ్ కర్నూల్ ఆంధ్రప్రదేశ్ 518003 మరియు ఇంటి నెం. 11/189 (పాత) కొత్త ఇంటి నెం. 62/189 చితంబరరావు స్ట్రీట్ ఫోర్ట్ కర్నూల్ ఎంపిఎల్ కార్పో & జిల్లా ఆంధ్రప్రదేశ్ 518001<br>2. సుధారాణి కురువ కేరాఫ్ వానర్స అనిల్‌కుమార్<br>3. వానర్స అనిల్‌కుమార్<br>క్ర.సం. 2 & 3 ఇరువురి నివాసం: 62/189 చితంబరరావు స్ట్రీట్ ఫోర్ట్ కర్నూల్ కర్నూల్ ఆంధ్రప్రదేశ్ 518001 | ఆంధ్ర ప్రదేశ్ 518001, కర్నూల్ ఎంపిఎల్ కార్పో & జిల్లా, చితంబర రావు స్ట్రీట్ ఫోర్ట్, కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 100 చ.గ.లు)తో పాటు ఇంటి నెం. 11/189 (పాత) కొత్త ఇంటి నెం. 62/189 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు- చంద్ర నాగి రెడ్డి ఇల్లు, పశ్చిమం- అనంత లక్ష్మి ఇంటి వెళ్లే మార్గం, ఉత్తరం- వీధి/సంధు, దక్షిణం- పబ్లిక్ రోడ్డు. | 10/03/2025 & 10.03.2025 నాటికి రూ.57,52,638/- (రూపాయలు యాభై ఏడు లక్షలు యాభై రెండు వేల ఆరు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) |
| LAN: P6R9PBS11489583<br>1. శ్రీ వేంకటేశ్వర కిరణా అండ్ డైరీ ఫామ్ మరియు ప్రొప్రైటర్ అసోడి సాంబశివారెడ్డి<br>నివాసం: డోర్ నెం 26-792 శారద కాలనీ చల్లారెడ్డి పాలెం వేటపాలెం గ్రామం వేటపాలెం మండలం బాపట్ల జిల్లా ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523157 మరియు డి.నెం. 6-26 సర్వే నెం. 195/4, అస్సెస్‌మెంట్ నెం. 849, నాయనిపల్లి గ్రామం వేటపాలెం మండలం చీరాల ప్రకాశం జిల్లా 523187.<br>2. బక్క సామ్రాజ్యం, నివాసం: భాగ్యనగర్ చినగంజాం ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523135 సంప్రదించు నెం.8688145503<br>3. అసోడి తులసి భర్త సాంబశివ రెడ్డి<br>నివాసం: 3-103-1 మార్కెట్ సెంటర్ కొత్త పాలెం చినగంజాం ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523135<br>4. అసోడి సాంబశివారెడ్డి తండ్రి రామకోటి రెడ్డి అసోడి<br>నివాసం: 2-69 సీతారామపురం చినగంజాం మోటు పల్లె మోటుపల్లి ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523184 | చీరాల ప్రకాశం జిల్లా 523187, వేటపాలెం మండలం, నాయనిపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 195/4 అస్సెస్‌మెంట్ నెం. 849, కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 144 చ.గ.లు)తో పాటు డి.నెం. 6-26 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు-గుంటూరు కోట నాగేశ్వరరావు ఆస్తి. పశ్చిమం- పంచాయతీ రోడ్డు ఉత్తరం- పటకమూరి వెంకటేశ్వర్లు ఆస్తి దక్షిణం- షేక్ నాగూర్ వలి మొదలైన వారి ఆస్తి. | 10/03/2025 & 10.03.2025 నాటికి రూ.32,85,863/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది వందల అరవై మూడు మాత్రమే) |
| LAN: P409PBT9951349<br>1. ఆనంది బ్లాక్ గ్రామ్స్ మరియు ప్రొప్రైటర్: చించిలి రాజేష్<br>నివాసం: డోర్ నెం 5-48 పొలసనపల్లి పొలసనపల్లె గ్రామం నూజివీడు మండలం ఏలూరు జిల్లా కృష్ణా ఆంధ్రప్రదేశ్ 521111 సంప్రదించు నెం. 9701016138 మరియు నివాసం: డి.నెం. 5-50 కొత్త డోర్ నెం. 5-12 ఆర్ ఎస్ నెం. 57/2 పొలసానిపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ ప్రాంతం నూజివీడు మండలం ఎస్‌ఆర్‌ఓ నూజివీడు ఏలూరు జిల్లా 521111<br>2. చించిలి భాను కేరాఫ్ చించిలి రాజేష్<br>నివాసం: 5-48 పొలసనపల్లి నూజివీడు మండలం పొలసనపల్లె కృష్ణా ఆంధ్రప్రదేశ్ 521111<br>3. చించిలి రాజేష్ తండ్రి చించిలి శ్రీనివాసరావు<br>నివాసం: 5-48 నూజివీడు పొలసనపల్లె పొలసానిపల్లి కృష్ణా ఆంధ్రప్రదేశ్ 521111 | ఏలూరు జిల్లా 521111, నూజివీడు మండలం మరియు ఎస్‌ఆర్‌ఓ నూజివీడు, పొలసానిపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 57/2, కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 435.6 చ.గ.లు)తో పాటు డి.నెం. 5-50 కొత్త డోర్ నెం. 5-12 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తాతా కృష్ణ స్థలం, పశ్చిమం: చించిలి నాగేశ్వరరావు స్థలం ఉత్తరం: ఆర్ & బి రోడ్డు, దక్షిణం: చించిలి ఆంజనేయులు స్థలం. | 20/03/2025 & 20.03.2025 నాటికి రూ.23,87,161/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ఎనభై ఏడు వేల నూట అరవై ఒకటి మాత్రమే) |
| LAN: P442PBL2985627<br>1. లక్ష్మి యాపిల్‌ఫార్మసీ మరియు ప్రొప్రైటర్ మురళి ఎరిగి సెట్టి<br>నివాసం: గ్రౌండ్ ఫ్లోర్ 1/2/94 ప్రకాశం రోడ్ తిరుపతి చిత్తూరు ఆంధ్రప్రదేశ్ 517501 మరియు నివాసం: చిత్తూరు రెవెన్యూ జిల్లా శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా తిరుపతి చంద్రగిరి సబ్ జిల్లా చంద్రగిరి మండలం నెం.71 ఏరియాపల్లి గ్రామ ఖాతాల సర్వే నెం. 292-1 3 సైట్ నెం 2-201 ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నెం. 657 ఎలక్ట్రిసిటీ సర్వీస్ నం. 5424222000143 చిత్తూరు జిల్లా. ఆం.ప్ర., 517102<br>2. మురళి ఎరిగి సెట్టి తండ్రి వెంకట రామయ్య ఎరిగి సెట్టి<br>నివాసం: 17-5-326 బలిజ స్ట్రీట్ తిరుపతి అర్బన్ తిరుపతి ఆంధ్రప్రదేశ్ 517501<br>3. ఇ లక్ష్మమ్మ భర్త ఇ వెంకట రామయ్య<br>నివాసం: 4-11 బలిజ స్ట్రీట్ ఆరెపల్లె చిత్తూరు ఆంధ్ర ప్రదేశ్ 517102 మరియు నివాసం: ఇం.నెం. 6-6 ఆరేపల్లి రంగంపేట చంద్రగిరి 517102 | ఆం.ప్ర., 517102, చిత్తూరు జిల్లా, చిత్తూరు రెవెన్యూ జిల్లా శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా తిరుపతి చంద్రగిరి ఉప జిల్లా చంద్రగిరి మండలం నం. 71లోని ఏరియాపల్లి గ్రామ ఖాతాల సర్వే నెం. 292-1 3 స్థలం మరియు ఆర్‌సిసి భవనం మరియు టెర్రస్డ్ ఇల్లు ప్రస్తుతం డోర్ నెం. 2-201 ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నెం. 657 విద్యుత్ సర్వీస్ నెం. 5424222000143 కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 1029 చ.గ.లు)తో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు- రాజా వీధి, పశ్చిమం- డికెటి భూమి, దక్షిణం- ఎం రామయ్య ఇల్లు, ఉత్తరం- ఇ.జయరామయ్య ఇల్లు. | 10/03/2025 & 10.03.2025 నాటికి రూ.21,06,000/- (రూపాయలు ఇరవై ఒక లక్షల ఆరు వేలు మాత్రమే) |
| LAN: P400PBL1065443<br>1. శివ్ శంకర్ మటన్ సప్లైయర్ మరియు ప్రొప్రైటర్ గోగికర్ శివశంకర్<br>నివాసం: శివశంకర్ మటన్ సప్లయర్ షాప్ నెం 2 మచ్చ బోలారం హైదరాబాద్ కుత్బుల్లాపూర్ మేడ్చల్ మల్కాజిగిరి హైదరాబాద్ తెలంగాణ 500010 మరియు నివాసం: ఇం.నెం. 2-3-524/55, ఫ్లాట్ నెం. 55/బి పార్ట్ సర్వే నెం. 143/ఎ, వార్డ్ నం.2 & బ్లాక్ నెం.3 మచ్చ బోలారం జిహెచ్‌ఎంసి అల్వాల్ సర్కిల్ అల్వాల్ మండలం మేడ్చల్ జిల్లా హైదరాబాద్ తెలంగాణ 500010<br>2. గోగికర్ మంజుల కేరాఫ్ గోగికర్ శివశంకర్<br>నివాసం: 2-3-524/55 కృష్ణ నగర్ కాలనీ గంగపుత్ర సంగం అల్వాల్ బోలరం హైదరాబాద్ తెలంగాణ 500010. మరియు ఎల్‌ఐజి 192/9 4వ ఫేజ్ 2 కెపిహెచ్‌బి కాలనీ కూకట్‌పల్లి బాలానగర్ రంగారెడ్డి 500085<br>3. గోగికర్ శివశంకర్ తండ్రి గోగికర్ పాండు, నివాసం: 2-3-524/55 కృష్ణ నగర్ కాలనీ గంగపుత్ర సంగం అల్వాల్ బోలరం హైదరాబాద్ తెలంగాణ 500010 | తెలంగాణ- 500010, హైదరాబాద్, మేడ్చల్ జిల్లా, అల్వాల్ మండలం, జిహెచ్‌ఎంసి అల్వాల్ సర్కిల్, మచ్చ బోలారం, వార్డు నెం. 2 & బ్లాక్ నెం.3, సర్వే నెం. 143/ఎ, ఫ్లాట్ నెం. 55/బి భాగములోని కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 110 చ.గ.లు)తో పాటు ఇం.నెం. 2-3-524/55 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు- ఫ్లాట్ నెం. 54/బి, పడమర- ఫ్లాట్ నెం. 55/బి భాగం, ఉత్తరం- 30'0" వెడల్పు రోడ్డు, దక్షిణం- పొరుగువారి భూమి. | 10/03/2025 & 10.03.2025 నాటికి రూ.33,11,882/- (రూపాయలు ముప్పై మూడు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ఎనభై రెండు మాత్రమే) |
| LAN: P544PBT10091218<br>1. అక్షయ హార్డ్‌వేర్ అండ్ సిమెంట్ ప్రొడక్ట్స్ మరియు ప్రొప్రైటర్: గోదారి కృష్ణస్వామి<br>నివాసం: 23-68 చున్నం బట్టి వాడ మంచిర్యాల, హైదరాబాద్ తెలంగాణ 504208 మరియు నివాసం: డి నెం. 23-68 కొత్త డి నెం. 23-93/1 సర్వే నెం. 475/13 అసెస్‌మెంట్ నెం. 1099008301 మున్సిపల్ బ్లాక్ నెం. 23 గర్మిల్ల గ్రామం మంచిర్యాల మండలం మరియు ఎస్‌ఆర్‌ఓ మంచిర్యాల మంచిర్యాల జిల్లా తెలంగాణ రాష్ట్రం 504208<br>2. గోదారి శిరీష<br>3. గోదారి కృష్ణస్వామి తండ్రి గోదారి పోషం<br>క్ర.సం. 2 & 3 ఇరువురి నివాసం: 23-93/1 చున్నం బట్టి వాడ మంచిర్యాల ఆదిలాబాద్ ఆంధ్రప్రదేశ్ మంచిర్యాల తెలంగాణ 504208 మరియు నివాసం: 23-68 చున్నం బట్టి వాడ మంచిర్యాల ఆదిలాబాద్ ఆంధ్రప్రదేశ్ 504208 మంచిర్యాల ఆదిలాబాద్ ఆంధ్రప్రదేశ్ 504208 | తెలంగాణ రాష్ట్రం- 504208, మంచిర్యాల జిల్లా, మంచిర్యాల మండలం మరియు ఎస్‌ఆర్‌ఓ మంచిర్యాల, గర్మిల్ల గ్రామం, మున్సిపల్ బ్లాక్ నెం. 23, అస్సెస్‌మెంట్ నెం. 1099008301, సర్వే నెం. 475/13, కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 202.23 చ.గ.లు)తో పాటు డి.నెం. 23-68 కొత్త డి నెం. 23-93/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు- దాత భూమి, పశ్చిమం- 15' వెడల్పు రోడ్డు. ఉత్తరం- దాత భూమి, దక్షిణం- దాత భూమి. | 24/03/2025 & 24.03.2025 నాటికి రూ.48,99,489/- రూపాయలు నలభై ఎనిమిది లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది మాత్రమే) |

ప్రత్యామ్నాయ నోటీసు సర్వీస్ కోసం ఈ చర్య తీసుకోబడింది. పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు, హామీదారులు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీతో సహా బకాయిలను చెల్లించాలని సూచించడమైనది, విఫలమైనచో (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర హక్కు పరిష్కారానికి భంగం కలిగించకుండా) సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి తదుపరి చర్యలు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(4)లోని నిబంధనల ప్రకారం ప్రారంభించబడతాయి. పైన పేర్కొన్న పేర్లు గల పార్టీలు పైన పేర్కొన్న ఆస్తులను అన్యాక్రాంతం చేయవద్దని, వాటిలో థర్డ్ పార్టీ ఇంటరెస్ట్‌ను సృష్టించవద్దని కూడా సూచించడమైనది. వాటిపై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చార్జ్ కలదు.

తేది: 17.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్ & తెలంగాణ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్



## ICICI Home Finance

కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి కుర్లా రోడ్, జె.బి.నగర్, అంధేరి (ఇ), ముంబై - 400 059, ఇండియా.
బ్రాంచ్ ఆఫీస్: 7/242,243-7, శ్రీ వెంకటేశ్వర కాంప్లెక్స్, కోనేరు సెంటర్, మచిలీపట్నం, ఆంధ్ర ప్రదేశ్ 521001 హైదరాబాద్ - కూకట్‌పల్లి పార్ట్ ఎ, 2వ అంతస్తు, ఎంఐజి ధర్మా రెడ్డి కాలనీ, జెఎన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072 బ్రాంచ్ ఆఫీస్: డి.నెం. 4-116/1/307, 3వ అంతస్తు, రాయిచందని స్క్వేర్, కోకాపేట్, నార్సింగి మున్సిపాలిటీ, హైదరాబాద్, తెలంగాణ- 500075 బ్రాంచ్ ఆఫీస్: 54-20-1బి, యూనిట్ నెం. 4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నం. 2, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్. బ్రాంచ్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి, డా॥ ఎన్.వి.రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్ 533001 బ్రాంచ్ ఆఫీస్: డి.నెం. 5-62, షాప్-8, 9, 10, 1వ అంతస్తు, బైపాస్ రోడ్, బస్వేశ్వర విగ్రహం దగ్గర, సంగారెడ్డి, తెలంగాణ 502001.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)లో నిబంధనల క్రింద స్థిర ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ తెలిపిన తేదిన వాటిని "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు రుణ ఖాతా నెం. | తెలిసిన తాకట్టు రుణ భారముల ఏవైనా ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరాలు | బకాయి మొత్తం | రిజర్వు ధర / బయానా | ఆస్తి తనిఖీ తేది మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేది కంటే ఒక రోజు ముందు | SARFAESI దశ |
|---|---|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | (D) | (E) | (F) | (H) | | (I) |
| 1 | పాండు రంగారావు క్యానం (రుణగ్రహీత) వన రాజేశ్వరి క్యానం (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా సం. LHVJW00001291465 | ఫ్లాట్ నెం:92, రోడ్ నెం:2, ఫేజ్-2, డ్రీమ్ సిటీ, కామర్సోలు బస్ స్టాప్ దగ్గర, విలేజ్ రోడ్, కామర్సోలు గ్రామం, ఆంధ్రప్రదేశ్ 520001 | రూ. 22,85,849/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 9,72,000/- / రూ. 97,200/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | భౌతికముగా స్వాధీనత |
| 2 | విశాల్ రాజ్ (రుణగ్రహీత) మున్ని కుమారి (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHDSK00001301755 | ఫ్లాట్ నెం.412, నాల్గవ అంతస్తు, బ్లాక్ బి, పదమ్ ప్రాజెక్ట్, సర్వే నెం. 135/ఎ మరియు 135/ఎఎ, మణికొండ జాగీర్ గ్రామం మరియు జి.పి. గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా తెలంగాణ రెడ్డి జిల్లా తెలంగాణ-500075 | రూ. 25,50,093/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 34,56,000/- / రూ. 3,45,600/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 3 | మున్ని కుమారి (రుణగ్రహీత) విశాల్ రాజ్ (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHDSK00001301756 | ఫ్లాట్ నెం.411, నాల్గవ అంతస్తు, బ్లాక్ బి, పదమ్ ప్రాజెక్ట్, సర్వే నెం. 135/ఎ మరియు 135/ఎఎ, మణికొండ జాగీర్ గ్రామం మరియు జి.పి. గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా తెలంగాణ రెడ్డి జిల్లా తెలంగాణ-500075 | రూ. 25,81,187/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 37,44,000/- / రూ. 3,74,400/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 4 | సంక సంజయ్‌కుమార్ (రుణగ్రహీత) సంక కృష్ణ మోహన్ (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా సం. LHDSK00001505503 | ఇంటి నెం.9-1-311, హరిదాస్ పుర, లంగర్ హౌస్, హైదరాబాద్, తెలంగాణ-500008 | రూ. 58,11,855/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 68,98,500/- / రూ. 6,89,850/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 5 | షేక్ జీనాథ్ (రుణగ్రహీత) షేక్ రహమతుల్లా (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHSEC00001514107 & LHSEC00001514440 | ఇంటి నెం.4-93, మంఖల్ గ్రామం, తుక్కుగూడ మునిసిపాలిటీ, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా తెలంగాణ | రూ. 50,97,510/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 55,34,136/- / రూ. 5,53,414/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 6 | అప్పల ఆనంద్ కుమార్ (రుణగ్రహీత) ఎ వెంకటేశ్వరరావు (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHVJW00001324972 & LHVJW00001358370 | ఇం.నెం. 2- 239, సర్వే నెం. 477/2, బుదవారం రోడ్, గన్నవరం గ్రామ పంచాయతీ, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా 521101 | రూ. 46,29,401/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 72,45,000/- / రూ. 7,24,500/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 7 | అచంట సతీష్ (రుణగ్రహీత) సంపర ఉమా నాగ బాల (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHRJY00001498437 & LHRJY00001498438 | ఆర్.ఎస్. నెం. 378/2, డోర్ నెం. 2-141/1ఎ దగ్గర, ఫ్లాట్ నెం. 4, ఫిజికల్, టి.ఎల్.పి.నెం. 4/2018/ఆర్, జువ్వలపాలెం రోడ్, కుంచనపల్లి గ్రామం మరియు పంచాయతీ, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్, పశ్చిమగోదావరి జిల్లా, | రూ. 46,87,446/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 55,08,000/- / రూ. 5,50,800/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 8 | గౌండ్ల సతీష్ గౌడ్ (రుణగ్రహీత) గౌండ్ల అంజమ్మ (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHKKY00001491943 & LHKKY00001501629 | ప్లాట్ నెం. 9, సర్వే నెం. 281 మరియు 282/1, ఇస్నాపూర్ గ్రామం మరియు జి.పి., పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ. | రూ. 51,04,535/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 55,36,188/- / రూ. 5,53,619/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **వాల్యూ ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in)లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు తెలిపిన మొత్తం బకాయిలు మరియు **22 మే, 25న సాయంత్రం 5.00** గంటలలోపు లేదా వరకు తదుపరి వడ్డీతో చెల్లించడానికి చివరి అవకాశముగా నోటీస్ ఇవ్వబడింది. లేనిచో సెక్యూర్డ్ ఆస్తులు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాగోరు బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో బయానా (ఇఎండి) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇని చూడండి)ను **22 మే, 25న సా. 04:00 గం.లకు** లేదా అంతకంటే ముందు దాఖలు చేయవలెను. కాగోరు బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద **22 మే, 25న సాయంత్రం 05.00 గం.లకు** లేదా ఆలోగా దాఖలు చేయవలెను. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద చెల్లించబడేలా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- ఆక్షన్"** పేరున నేషనలైజ్/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఉండవలెను.
తనిఖీ, వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకు లేదా టెండర్ల దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణల కొరకు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారిని **9920807300** పై సంప్రదించగలరు.
ఎటువంటి తదుపరి కారణాలను తెలుపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి కలదు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://www.icicihfc.com/ని దర్శించగలరు.

తేదీ: 17.04.2025 అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ CIN: U65922MH1999PLC120106


# అర్ధరాత్రి అకాల వర్షం

- మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు రైతు పరిస్థితి



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి అనంతగిరి మండల వ్యాప్తంగా పలుచోట్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవడంతో రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మూలిగే నక్క పై తాటిపండు పడ్డట్టు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఈదురుగాలులతో వర్షం పడింది .దీంతో ఎండబెట్టుకున్న ధాన్యం మళ్లీ తడిసాయి. ఏం చేయాలో రైతులు అర్థం కాని పరిస్థితిలో కన్నీటి పర్యంతమవుతున్నారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కొలిచలం లక్ష్మీనారాయణ కౌలు రైతు మూడు ఎకరాల కౌలుకు తీసుకొని పంట పండించానని మంగళవారం సాయంత్రం కోత కోశానని తెలిపారు. అర్ధరాత్రి అనుకోకుండా కురిసిన అకాల వర్షానికి పంట పూర్తిగా తడిసిపోయిందని పెట్టుబడి పెట్టి పండిస్తే ఈ విధంగా వర్షానికి ధాన్యం తడవడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని నినాదంతో వాపోయాడు. ప్రభుత్వ స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.


IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURTS COMPLE : AT HYDERABAD
O.S.No. 1029 OF 2025
BETWEEN :
1) Sri. Marti Someswara Sarma, S/o. (Late) Sri. Marthi Viswanadham @ M. Viswanadham @ M. Vishwanadham @ M. Viswanatham, Aged about : 70 years, Occupation : Retired Bank Employee, R/o. H. No. 3-4-484/2, Lingampally, PBVRR College, Lingampally, Himayathnagar, Station Kachiguda, Hyderabad – 500 027.
And 3 Others ....Plaintiffs
AND
1)The Tahsildar Himayathnagar Mandal, H. No. 1-7-106, 1065, Near RTC Kalyanamandapam, Vidyanagar Road, Musheerabad,Zamisthanpur, New Nallakunta, Hyderabad – 500 020. Cell no. 9848022338.
2)All Concerned DEFENDANT Nos. 1 & 2
TO
ALL CONCERNED
The above named plaintiffs have filed the above suit requesting this Hon'ble Court to declare themselves as the legal heirs of the deceased (Late) Sri. Marthi Viswanadham @ M. Viswanadham @ M. Vishwanadham @ M. Viswanatham, S/o. (Late) Sri. M. Somaiah @ M. Somaiah.who was expired on 26-12-1968 in H. No. 3-4-484/2, Lingampally, Hyderabad, which is within the limits of Registrar of Births and Deaths G.H.M.C. Circle No. 16, Amberpet, Vide Registration No. 1770 dated 19-09-2024 and (Late) Smt. Marthi Sree Mahalaxmi @ Sreemahalaxmi (who is the mother of the Plaintiffs) who was expired on 7-10-2007 in Kamineni Wockhardt Hospital, Hyderabad, Vide her death Certificate Registration No. 304 dated 06-11-2007 which was issued by Registrar of Births and Deaths, Circle No. 8, G.H.M.C. Hyderabad to mutate the property viz., H. No. 3-4-484/2, which si constructed in peace of plot of land bearing No. E known as Ghode Ki Khabar (Horse Grave) admeasuring to 714 Sq. yards bounded by North : Pipe Line :: South : Houses belonging to the public :: East : Plot No. F :: West : Plot No. D belonging to N.R. Mistry :: in their favour Vide O.S. No. 1029 of 2025. The above suit is posted to 01-05-2025 for appearance. Please take notice that if any body having any objections in the above matter, they may appear before the Hon'ble X Junior Civil Judge, City Civil Court Complex at Hyderabad on 01-05-2025 at 10.30 a.m. either in person or through an advocate with necessary documents. Otherwise the same will be decided in ex-parte.
(BY ORDER OF THE HON'BLE COURT)
K.V.S. SREEDHAR
COUNSELS FOR PLAINTIFFS
2-16-95, Prashanth Nagar,
Uppal, Hyderbad-500 039.
Cell No. 9949591593



BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
SIRICILLA
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 18.07.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, H. No: 12-5-69 & 12-5-70,
Gopal Nagar, Near Gopal Nagar Chowrasta,
Siricilla, Rajanna Sircilla District,
Telangana State, Pin – 505301.
Phone No - 08723230016, 09188903411, 09567174164.
Email id - mgsir2383@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise


## సంచార చాపల విక్రయ వాహనాన్ని ప్రారంభించిన మంత్రి, కలెక్టర్

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి
- బండి సంజయ్ సహకారంతో నవోదయ పాఠశాల



**భీమదేవరపల్లి ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. జిల్లాలో మొదటి సారి 60 శాతం సబ్సిడీతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వచ్చిన సంచార చాపల విక్రయవాహనాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మండలంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 16 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. భీమదేవరపల్లి లో నూరుగురు మహిళ రాజుల ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసి నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్న ప్రభాకర్ మాట్లాడుతూ, గత సీజన్లో సన్న వడ్లకు 500 బోనస్ పంపిణీ పూర్తి చేసుకున్నాం, అలాగే ఈ సంవత్సరం కూడా సన్నబట్టకు ప్రతి క్వింటాల్ 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఉగాది నుండి ప్రజలందరికీ సన్నబియ్యం పంపిణీ మొదలైందని ఈరోజు తెలంగాణలో ప్రతి బిడ్డ ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన క్రొత్త రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి చేసుకుంటున్నాము అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు అయ్యాయని, ప్రతి కులం ఇందిరమ్మ ఇల్లు వస్తున్నాయని తెలుపుతూ, అర్హులకు మాత్రమే ఇల్లు వస్తాయి ఇందులో రాజకీయ ప్రమేయం ఉండదు, అంటూ పారదర్శకంగా ఇల్లు ఎంపిక జరుగుతుందని అన్నారు. గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీలు అర్హులను ఎంపిక చేస్తాయి అని తెలిపారు. అంబేద్కర్ జయంతి నుండి ధరణి స్థానంలో భూభారతి ప్రారంభమైందని అన్నారు. ఈనెల 28వ తేదీన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి రైతులకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసి అమలు చేస్తున్నామని ఏప్రిల్ 14 నుండి ఉద్యోగ నియామకాలు చేయబడుతుందని అన్నారు. కుల గణన పూర్తి చేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎల్కతుర్తి లో అంబేద్కర్ జంక్షన్ చేస్తున్నామని ఎల్ కూడా జంక్షన్ అభివృద్ధి చేస్తామని అన్నారు. కేంద్రమంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సహకారంతో నవోదయ పాఠశాలను ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు.


Muthoot Finance **వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్** GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **23.04.2025,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 29.04.2025,02:00PM, వేలం చిరునామా : Muthoot Finance Ltd, 1-4-249/154,/D, D1,E And F, Shivasai Complex, Kudakuda Road, Suryapet, 508213 (Suryapet District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- త్రిముల్గెర్రీ(TE)(4531)- BVS- 314,

**2వ వేలం తేదీ : 29.04.2025,10:00AM, వేలం చిరునామా : Muthoot Finance Ltd,1-8-301/1, Near Bus Stand, Bhongir 508 116, WARANGAL, TELANGANA, 508116 (YADADRI Bhuvanagiri District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- వలిగొండ(TE)(4557)- MHL- 2576,

**2వ వేలం తేదీ : 28.04.2025,01:00PM, వేలం చిరునామా : Muthoot Finance Ltd,7-4-25/1, Omkar Nagar Bairamalaguda Village , Ranga Reddy 500074 (RANGAREDDY District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హయత్ నగర్(AP)(2425)- MSL- 50698, MHL- 8266, హైదరాబాద్-ఓంకార్ నగర్(3191)- MSL- 19427, గచ్చిబౌలి(TE)(4757)- MSL- 10685, హైదరాబాద్-కే పి హెచ్ బి(3459)- MAL- 8066, హైదరాబాద్-మాదాపూర్(1174)- MAL- 11702, MLM- 1716, హైదరాబాద్ - షాపూర్ నగర్ ప్రధాన రహదారి(3539)- MSL- 17430, హైదరాబాద్-నిజాంపేట్(2349)- MAL- 12848, శేర్లింగంపల్లి(AP)(3217)- MAL- 12320, ఇబ్రహీంపట్నం సాగర్ రోడ్(AP)(2348)- MHL- 8144, కేశంపేట్(TE)(5184)- MSL- 1680, తుక్కుగూడ(AP)(3346)- MHL- 5018, యాచారం(TE)(4631)- MSL- 9887, MLM- 1176,

**2వ వేలం తేదీ : 28.04.2025,10:00AM, వేలం చిరునామా : Muthoot Finance Ltd, 3-11-482/1 shiva gnaga colony SAROOR NAGAR MANDAL 500074 (HYDERABAD URBAN District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-గోషామహల్(3167)- MHL- 4649, హైదరాబాద్-మలక్పేట్(0429)- MAL- 9988, హైదరాబాద్-హస్తినాపురం(2087)- MSL- 37613, హైదరాబాద్-వనస్థలిపురం(0627)- MAL- 12355, హైదరాబాద్-అబిడ్స్(1303)- MSL- 16960, హైదరాబాద్-అంబర్పేట్-ఆజాద్ నగర్(2934)- MAL- 6319, MSL- 13014, 13856, కమల నగర్-వనస్థలిపురం(4609)- MHL- 2687, కొత్తపేట(0861)- MHL- 5226, షాలిబండ(0926)- MAL- 13071, హైదరాబాద్-కళ్యాణ్ నగర్(1081)- MHL- 6940, హైదరాబాద్-తోలి చౌకి(1119)- MSL- 44402, హైదరాబాద్-బల్కంపేట్(1655)- MAL- 6233, హైదరాబాద్-లంగర్హౌస్(1372)- MSL- 38187, హైదరాబాద్-అమీర్ పేట(2633)- MSL- 28857, 29075, 29672, 29523, MHL- 4947, హైదరాబాద్-హిమాయత్ నగర్(2017)- MHL- 2086, హైదరాబాద్-క్రిష్ణ నగర్(1351)- MSL- 35978, హైదర్ షాకోట్-సన్ సిటీ(2457)- MAL- 16560, కావూరి హిల్స్ హైదరాబాద్(5264)- MSL- 1503, సికింద్రాబాద్ - బోవెన్పల్లి - మార్కెట్ యార్డ్(3082)- MSL- 16906, యూసూఫ్గూడ-వెంగల్ రావు నగర్(TE)(4995)- MSL- 4425, అంబర్పేట్(0942)- MHL- 3713, MLM- 1283, హైదరాబాద్-అశోక్ నగర్(0537)- MAL- 5997, 5864, MHL- 2394, MLM- 1250, హైదరాబాద్-నాదారం(1089)- MHL- 4630, పద్మారావు నగర్(TE)(5203)- MAL- 619, 620, MSL- 1210, MHL- 1330, 1392, సికింద్రాబాద్-లాలాపేట్(3440)- MSL- 18643, సికింద్రాబాద్-ఈస్ట్ మర్రేడ్పల్లి(1825)- MHL- 3092, సికింద్రాబాద్-త్రిముల్గెర్రీ(1932)- HDL- 60, హైదరాబాద్-అత్తాపూర్(2034)- MAL- 13940, MLM- 1623, HDL- 145,

**2వ వేలం తేదీ : 28.04.2025,04:00PM, వేలం చిరునామా : Muthoot Finance Ltd - RUKMINIPURI COLONY BRANCH PLOT NO. 14/A, FIRST FLOOR, SURABHI COMPLEX, OPP. FOOD WORLD, RUKMINIPURI COLONY, A.S RAO NAGAR 500062 (Medchal-Malkajgiri District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-చింతల్(1575)- MAL- 17979, దమ్మాయిగూడ(TE)(4711)- MHL- 3584, హైదరాబాద్-మల్కాజ్గిరి-ఈస్ట్ ఆనంద్ బాగ్(3444)- MSL- 10707, హైదరాబాద్-(2217)- MLM- 619, హైదరాబాద్-రుక్మిణిపురి కాలనీ(1616)- MSL- 27678, మల్కాజ్గిరి-వినాయక్ నగర్(4804)- MSL- 4034, మల్కాజిగిరి-రాధాకృష్ణ నగర్(0835)- MSL- 41239, 41267, 41283, 41289, నేరెడ్మెట్(AP)(2449)- MSL- 15415, 14801, సికింద్రాబాద్-యాప్రాల్(3575)- MSL- 16547, ఉప్పల్-విజయపురి కాలనీ(3282)- MHL- 5833,

**2వ వేలం తేదీ : 29.04.2025,12:00PM, వేలం చిరునామా : Muthoot Finance Ltd, V.T.Nagar, Sagar Highway H.No - 133, First Floor 508245 (NALGONDA District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- చౌటుప్పల్(AP)(3142)- MAL- 14330, MSL- 23499,

**2వ వేలం తేదీ : 29.04.2025,11:00AM, వేలం చిరునామా : MUTHOOT FINANCE LTD , KOSGI BRANCH #H. NO. 2-25, BUS STAND ROAD, NARAYANPET (DIST.), TELANAGANA PIN- 509339 (NARAYANPET District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- కోస్గి(4810)- MHL- 4879, MPL- 277,

**2వ వేలం తేదీ : 28.04.2025,12:00PM, వేలం చిరునామా : MUTHOOT FINANCE LTD, VIKARABAD BRANCH, H.NO:4-3-303 FIRST FLOOR ALAMPALLY ROAD VIKARABAD, VIKARABAD DIST, TELANGANA STATE-501101 (VIKARABAD District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- తాండూర్(AP)(3499)- MSL- 34366, 34048, MHL- 4689, 6110,

గమనిక:- వేలం వేసే తేదీ (23.04.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : హైదరాబాద్
Date : 17.04.2025
For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62


# బియ్యమేనా.. పప్పు.. ఉప్పు ఏదీ?

- బియ్యం పంపిణీకే పరిమితం అవుతున్న రేషన్ షాపులు
- అంత్యోదయ కార్డులకు అడ్రస్సు లేని పంచదార
- అమ్మహస్తం పథకాన్ని పునరుద్ధరించాల్సిందే
- ప్రజల నుండి వస్తున్న డిమాండ్

**కోదాడ (నినాదం):** ప్రతి నిరుపేద కడుపునిండా పట్టెడు అన్నం తినాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అనేక అర్హులకు ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కూడా వెనకడుగు వేయకుండా నిరుపేదలకు దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రశంసలను మరోసారి నిరూపించుకుంది. ఎవరు ఏమి విమర్శించిన సన్నబియ్యం పంపిణీ పథకం మాత్రం పేదోడి గుండెను తాకింది అన్నది మాత్రం నిజం.... అంతేకాక ఈ పథకానికి గ్రామీణ ప్రాంతాల్లో విశేషమైన స్పందన లభిస్తుంది. ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని ఏటువంటి ఆటంకాలు లేకుండా భవిష్యత్తులో నిర్విఘ్నంగా కొనసాగించాలి. అప్పుడే ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది.

**2013లో అమ్మ హస్తం పథకానికి అంకురార్పణ..**

పేదోడి కంచంలో అన్నం గిన్నెగా మారిన ప్రజాపంపిణీ వ్యవస్థను బ్రష్టుగా మాపే నిత్యావసర సరుకులను అందించాలనే డిమాండ్ పేద, మధ్య తరగతి వర్గాల నుంచి వినిపిస్తుంది. సబ్సిడీ ధరలపై ప్రజలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాల్లో కేవలం బియ్యం పంపిణీకే పరిమితం అవుతున్నాయి. గతంలో రూ.2ల కిలో బియ్యం పేరిట దివంగత సీఎం




ఎన్టీఆర్ పేదోడి కంచంలో అన్నం పెట్టినట్లే పథకాన్ని ప్రారంభించగా తదనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సరుకులను జోడించి, పేద, మధ్య తరగతి వర్గాలకు తక్కువ ధరకే నిత్యావసర సరుకులను అందించింది. ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి 2013 ఏప్రిల్ నెలలో అమ్మ హస్తం పథకం కింద రూ.185కే 9 రకాల నిత్యావసర సరుకుల పంపిణీకి అంకురార్పణ చేసింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ అనతికాలంలో రాజకీయ సమీకరణలు మారడంతో అమ్మహస్తం పథకానికి మంగళం పాడడమే కాకుండా కేవలం రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీకే పరిమితం అయ్యారు. దీంతో పేదోడికి నిత్యావసర సరుకులు అందకుండా పోవడంతో పడరాని పాట్లు పడుతున్నారు. మార్కెట్లో ధరలు కొండెక్కడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు దినం పనిచేసి రెక్కలు ముక్కలు చేసుకుని తెచ్చిన డబ్బులు నిత్యావసర సరుకులకే వెచ్చించాల్సిన దుస్థితి నేడు గ్రామీణ ప్రాంతాలలో దాపురించింది. ఈ నేపథ్యంలో సంపన్నులు తినే సన్నబియ్యాన్ని సామాన్య ప్రజలు కడుపు నిండా తినాలని బృహత్తర లక్ష్యంతో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని హుజూర్ నియోజకవర్గ కేంద్రంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**పథకానికి అనూహ్య స్పందన..**

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పై ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 9లక్షల 89వేల 158 రేషన్ కార్డులుండగా 29,28,549 యూనిట్లకు గాను ఒక్కొక్కరికి 6 కిలోల బియ్యం చొప్పున ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. అందులో నల్గొండ జిల్లాలో 991 రేషన్ షాపుల ద్వారా 4,66,522 కుటుంబాలలో గల 13,85,442, సూర్యాపేట జిల్లాలో 650 రేషన్ 3,25,235 కుటుంబాల్లో గల 9,30,223 యూనిట్లకు, యాదాద్రి జిల్లాలో 515 రేషన్ షాపుల్లో ద్వారా 2,17,072 కుటుంబాల్లో గల 6,64,043 యూనిట్లు సన్నబియ్యం పొందుతున్నారు.గ్రామాలలో సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద లబ్దిదారులు పోటీ ఎత్తుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమ్మహస్తం పథకం కింద రూ. 185లకే చింతపండు, ఉప్పు, పప్పు, పామాయిల్, కారంపొడి, గోధుమపిండి,తదితర సరుకులను ప్రజలకు పంపిణీ చేయడంతో బడుగులకు కరువు తీరింది. ప్రతి పేదోడికి సన్నబియ్యం అందుతున్న నేపథ్యంలో...13 యేండ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన అమ్మహస్తం పథకాన్ని తిరిగి పునరుద్దరించాల్సిందేనంటూ సామాన్య మధ్య, పేద వర్గాల నుంచి డిమాండ్ రెకెత్తుతుంది.

## సన్నబియ్యంతో సహపంక్తి భోజనం

**గరిడేపల్లి ఏప్రిల్ 16(నినాదం న్యూస్) :** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె చాందిపాషా. సన్నబియ్యం లబ్ధిదారులు ఇంట్లో భోజనం కార్యక్రమాన్ని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేస్తూ ఈరోజు




కీతవారిగూడెం లో ఈ కార్యక్రమాన్ని నకరికంటి రోశమ్మ ఇంట్లో వారితో సహబంతి భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటి చైర్మన్ పెండెం శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల గుండ్ల, సీతారామిరెడ్డి , గుండు రామయ్య .మాజీ ఎంపీటీసీలు బాల్లారి సందీప్ .పాతాల పరమేష్, బొరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కడవ దేవదానం. కత్తి సైదులు కృష్ణారెడ్డి .పాలెల ముత్తయ్య, షేక్ మీరా ..ఐక్యయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా వాసుకి నంది అవార్డు

**కోదాడ,ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన భక్తి గీతాలు గాయకుడు నూకపంగు గోపాలకృష్ణ కు నంది అవార్డు ఉజ్వల సంస్థ అధ్యక్షురాలు లక్ష్మీ అధివారం ప్రకటించారు.జయ ఇంటర్నేషనల్ హోటల్ అబిడ్స్ హైదరాబాద్ లో అవార్డుల ప్రధానోత్సవం జరిగింది



. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సాంఘిక శాస్త్రాల డైరెక్టర్ బ్రహ్మ శర్మ చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్నారు. పేద కుటుంబంలో పుట్టిన గోపాలకృష్ణ కళ ను నమ్ముకుని స్వశక్తితో వందలాది భక్తి, సామాజిక, గీతాలు పాడుతూ అంచెలంచెలుగా ఎదిగారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం వెనుక యెన్నో ఏండ్ల శ్రమ ఉన్నాయన్నారు.నంది అవార్డుకు నన్ను ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ గోపాలకృష్ణ ను అభినందించారు. మున్ముందు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, కోదాడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !

సంపాదకీయం

అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహితంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శత్రువులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడిరది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలి మెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్యాంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడిరచడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడిరది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపతేం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు. చైనా తరహాలో కఠినంగా సాగితేనే ఇది సాధ్యమని గుర్తించాలి.

# చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

## ఊపిరిపీల్చుకుంటున్న రైతులు- జిల్లాల్లో పక్కాగా ధాన్యం సేకరణ



హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్లు అంటూ ఊదరగొట్టినా కొనుగోళ్లు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో అధికారులు రంగం సిద్ధం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగోళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఎట్టకేలకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని, మద్దతు ధరలకే కొంటామని ప్రకటించడమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అంద బోతోంది. ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ వ్యవహారం కూడా అధికారులకు కత్తిమీద సాములా మారబోతోందం టున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా జిల్లాలోకి ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీసారి ధాన్యాన్ని ఉంచేందుకు అవసరమయ్యే గోనే సంచుల కొరత తీవ్రమవుతున్న సంగతి తెలిసిందే. పంట కొనుగోలుకు అనుగుణంగా గోనెసంచులు అందుబాటులో లేకపోతుండడం ఇబ్బందులకు కారణమవుతోంది. కొనుగోళ్ళు ప్రారంభమైన కొద్దిరోజులకే గోనెసంచుల నిల్వలు అయిపోతున్న కారణంగా అధికారులు ఈ సంచుల కోసం నానా తంటాలు పడుతున్నారు. కాగా గోనే సంచులు సైతం బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుతం గోనే సంచుల వినియోగం కూడా తగ్గుముఖం పట్టడంతో వీటి ఉత్పత్తి పెద్దగా జరగడం లేదంటున్నారు. కేవలం ధాన్యంకోసం మాత్రం గోనె సంచుల అవసరం ఏర్పడుతోంది. ప్రతీఏటా పంటలను నిల్వ చేసేందుకు అవసరమయ్యే గిడ్డంగుల సౌకర్యం కొరతగా మారుతోంది. పంటల నిల్వ సామర్థ్యానికి అనుగుణంగా గిడ్డంగులు అందు బాటులో లేకపోతుండడం ఇక్కట్లకు కారణమవు తోందంటున్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులు అందుకు సన్నద్ధమవుతున్నారు. పూర్తిస్థాయిలో వరికోతలు ప్రారంభం కాకముందే సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

## దేశీయంగా సన్నద్ధతను సంతరించాలి - మేధావులు, రాజకీయ, ఆర్థికవేత్తలతో చర్చించాలి

**న్యూ ఢిల్లీ, (నినాదం):** ట్రంప్ అమెరికా అధ్యక్షుడుయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. జిఎస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండిరచిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోడీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి.




నల్లధనాన్ని తవ్వితీయ డమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్ధీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జిఎస్టీ కట్టే దరిద్రం దాపురించింది. అధికారం లోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ అమలు కాలేదు. ఈ క్రమంలో అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో విస్తృత చర్చ జరగాల్సి ఉంది.

## అగ్ని ప్రమాదాల పట్ల

# అప్రమత్తత అవసరం

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్ట్లు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆసుపత్రులు, హోటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి



వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టైయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించటానికి మరో స్టైయిర్‌కేస్ సమకూర్చుకోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసు కోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయో గించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదా లు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలి. అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

# ధాన్యం సేకరణలో పొరుగు కూలీలు

## ఏటా తరలివస్తున్న వేలాదిమంది

నిజామాబాద్: జిల్లాలో ధాన్యం సేకరణకు రెండు నెలల సమయం పట్టనుంది. ప్రతి సీజన్‌లో నెలరోజుల ముందుగానే కొనుగోలుపై నిర్ణయం తీసుకుని ఏర్పాట్లు చేసేవారు. ధాన్యం కేంద్రాల గుర్తింపుతో పాటు మౌలిక వసతులను అన్ని గ్రామాల పరిధిలో సమకూర్చేవారు. కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు ముందే సిద్ధం చేసి ధాన్యం సేకరించేవారు. వెంటవెంటనే వాహనాలను సమకూర్చి ధాన్యాన్ని మిల్లులకు తరలించేవారు. ధాన్యం సేకరణలో కూలీలు కూడా బాగా అవసరం ఉంది. ధాన్యం సేకరణ కోసం సుమారు 12వేల మంది కూలీల అవసరం ఉంటుందని అంచనా. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే ధాన్యం తరలించేందుకు సిద్ధమవుతున్నారు. కొనుగోలు కు అవసరమైన గన్నిబ్యాగులు, కూలీలు, వాహనాలపై దృష్టిపెట్టి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలు వచ్చి పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ధాన్యం సేకరణ సమయంలో బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలను రప్పించి ధాన్యం సేకరిస్తున్నారు. ఈ దఫా కూడా సహకార సొసైటీల ద్వారానే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ తర్వాత తరలించేందుకు వాహనాల అవసరం ఎక్కువగా ఉంది. అలాగే లారీలను అందుబాటులో ఉంచాలని కోరారు. వారి నుంచి లారీల వివరాలను కూడా తీసుకున్నారు. ఇవి సరిపోకపోతే గ్రామాల పరిధిలో ట్రాక్టర్‌లు, డీసీఎంలకు అవకాశం ఇచ్చి ధాన్యం తరలించాలని నిర్ణయించారు. తరలింపునకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల వాహనాలను కూడా అవసరమైతే వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం తో పనులు కొనసాగిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం సేకరిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కువ గ్రామాల్లో రైతులు వరి కోతలు మొదలుపెట్టినందున కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగానే ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేసి కొనుగోలు ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. సమయం తక్కువగా ఉన్న ఏ ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరిగేవిధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రతి సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించినందున మొదట కొన్ని రోజులు చిన్న చిన్న సమస్యలు ఏర్పడిన వాటిని పరిష్కరించుకుంటూ ధాన్యం సేకరణ పూర్తిచేస్తామని వారు తెలిపారు. సమయం తక్కువ ఇచ్చిన గన్నిబ్యాగులు, చేస్తున్నామని వారు తెలిపారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి

# బెంజమిన్ ఫ్రాంక్లిన్



బెంజమిన్ ఫ్రాంక్లిన్ (జనవరి 17, 1706 – ఏప్రిల్ 17, 1790) అమెరికా విప్లవంలో పాల్గొని అమెరికా దేశాన్ని, రాజ్యాంగాన్ని స్థాపించిన విప్లవకారుల్లో ఒకడు. ఆయన బహుకళా ప్రావీణ్యుడు, గొప్ప రచయిత, చిత్రకారుడు, రాజకీయ నాయకుడు, శాస్త్రవేత్త, మేధావి. ఆయన కనిపెట్టిన వాటిలో "ఛత్వారపు కళ్ళద్దాలు", "ఓడొమీటర్ (ప్రయాణించిన దూరాన్ని సూచించేది)" మొదలగునవి చాలనే ఉన్నాయి. అగ్నిమాపక విభాగం, తపాలా సేవ, ఆసుపత్రి, లైబ్రరీ, అకాడమీ స్థాపనలో ఫ్రాంక్లిన్ ప్రధాన పాత్ర పోషించాడు. ఫ్రాంక్లిన్ "మొదటి అమెరికన్" అనే బిరుదుని కూడా పొందాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ 1706 జనవరి 17 ఆదివారం మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో జన్మించాడు. పిడుగులు పడి ఎన్నో విలువైన కట్టడాలు కూలిపోతూ ఉండడాన్ని చూసిన ఆయన, పిడుగుల బారి నుండి కట్టడాలను కాపాడటం కోసం "లైట్నింగ్ కండక్టర్" లను తొలిసారిగా 1752లో రూపొందించాడు. సముద్రం మీద కూడా ఎన్నో రకాల పరిశోధనలు చేసి సముద్రంలో చమురు వేస్తే దాని అలజడి తగ్గుతుందని కనుగొన్నాడు. ఆయన రూపొందించిన స్టౌవ్ లు, బై ఫోకల్ కంటి అద్దాలు ఇప్పటికీ వాడబడుతూ ఉన్నాయి. ఆమ్లీకృతంగా ఉన్న భూములలో సున్నం కలిపి తటస్థం చేయవచ్చని సూచించాడు. గాలి, వెలుతురు లేని చోట్ల అంటువ్యాధులు త్వరగా ప్రబలుతాయని కూడా హెచ్చరించాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తండ్రి బెన్ బోధకుడిగా మారాలని కోరుకున్నాడు. ఎనిమిదేళ్ళ వయసులో అతన్ని వ్యాకరణ పాఠశాలకు పంపాడు. పది సంవత్సరాల వయస్సు వరకు కొత్త పాఠశాలలోనే ఉన్నాడు. తన పాఠశాల రోజుల నుండి, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఒక నావికుడు కావాలను కున్నాడు. అతని తండ్రి అంగీకరించ లేదు. బెన్‌ను తన అన్నయ్య ప్రింటింగ్ షాపులో నేర్చుకోవడానికి పంపాడు. బెన్ ఫిలడెల్ఫియా, తర్వాత ఇంగ్లాండ్‌లో ఈ అభ్యాసాన్ని కొనసాగించాడు. చివరికి ఫిలడెల్ఫియాలో తన సొంత ముద్రణ వ్యాపారాన్ని స్థాపించాడు. రాజకీయాలతో సంబంధం పెట్టుకునే ముందు, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఫిలడెల్ఫియాలో ఒక ప్రింటింగ్ షాపును కలిగి, 1747 లో ప్రింటింగ్ నుండి రిటైర్ అయ్యాక, ఫిలడెల్ఫియా యొక్క పోస్ట్ మాస్టర్, బ్రిటిష్ నార్త్ అమెరికా కో–డిప్యూటీ పోస్ట్ మాస్టర్‌గా కూడా పనిచేశాడు. 1775 లో, అతను యునైటెడ్ స్టేట్స్ యొక్క మొదటి పోస్ట్ మాస్టర్ జనరల్ అయ్యాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ సుదీర్ఘ ఆవిష్కరణల జాబితాలో బైఫోకల్స్, మెరుపు రాడ్, గ్లాస్ అర్మోనికా, ఒక లైబ్రరీ కుర్చీ, ఈత రెక్కలు, దీర్ఘకాల పరికరం, ఫ్రాంక్లిన్ స్టవ్, కాథెటర్ తదితరులు ఉన్నాయి. 1741 లో, బెన్ ఫ్రాంక్లిన్ స్టవ్ అనే ఇనుప కొలిమిని కనుగొన్నాడు. బెన్ వయసు పెరిగేకొద్దీ అతని దృష్టి క్షీణించింది. అతను చదవడానికి ఇష్టపడ్డాడు. రెండు జతల గ్లాసుల మధ్య మారడం అలసి పోయాడు. ఒకటి విషయాలు దగ్గరగా చూడటానికి అతనికి సహాయ పడింది, మరొకటి దూరంగా చూడటానికి. అందువల్ల అతను రెండు జతల నుండి కటకములను సగానికి కట్ చేసి, ఆపై ప్రతి లెన్స్‌లో సగం ఒకే చట్రంలో ఉంచి, బైఫోకాల్స్‌ను కనుగొన్నాడు. తన జీవిత కాలంలో, బెంజమిన్ ఫ్రాంక్లిన్ అనేక రచనలు చేశాడు. బాగా తెలిసిన వాటిలో పూర్ రిచర్డ్ యొక్క అల్మానాక్ , రిచర్డ్ సాండర్స్ అనే మారుపేరుతో రాసిన వార్షిక ప్రచురణ తదితరాలు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం, అమెరికన్ ఫిలాసఫికల్ సొసైటీ, పెన్సిల్వేనియా హాస్పిటల్ మరియు ఫ్రాంక్లిన్ మరియు మార్షల్ కాలేజీని స్థాపించారు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తన జీవిత కాలంలో అనేక అంతర్జాతీయ ప్రయాణాలు చేశాడు. 1776–84: ఫ్రాన్స్‌కు అమెరికన్ కమిషనర్‌గా పనిచేస్తూ, ఫ్రాన్స్‌తో కూటమి ఒప్పందంపై చర్చలు జరిపారు. ఫ్రాంక్లిన్ సుభాషితాలలో.... మరణానంతరం కూడా గుర్తుండాలంటే చదవదగిన పుస్తకాలు వ్రాయి లేదా వ్రాయదగిన పనులు చెయ్యి. తృప్తి పేదవాడ్ని ధనవంతుడిగా చేస్తుంది. అసంతృప్తి గొప్పవాణ్ణి పేదవాడిగా మారుస్తుంది. కోపంతో మొదలుపెట్టిన పని తప్పనిసరిగా అవమానాల పాలౌతుంది. ఖాళీ సమయం కావాలనుకుంటే సమయాన్ని సరిగ్గా వినియోగించు కోవాలి. కారణం లేకుండా ఎవరికి కోపం రాదు. అయితే ఎప్పుడో గాని సరైన కారణం ఉండదు. సహనం కలవాడు ఏదైనా సాధించగలడు. మంచి యుద్ధం, చెడ్డ శాంతి అనేది ఎప్పుడూ ఉండదు... ఆయనకు జీవిత కాలంలో ఎన్నో గౌరవ పురస్కారాలు లభించాయి. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ లో అతను సభ్యుడిగా ఎన్నుకోబడ్డాడు. అమెరికా స్వాతంత్ర్యం కోసం కృషి చేసి, 1766 జూలై 4న స్వాతంత్ర్య ప్రకటన చేస్తూ సంతకాలు చేసిన వారిలో ఫ్రాంక్లిన్ కూడా ఉన్నాడు. 1777 లో రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు ఇతను కూడా ఎంతగానో సహకరించాడు. శాస్త్రవేత్తగా, రాజకీయవేత్తగా పరిణితి చెందిన ఆయన 1770 ఏప్రిల్ 17న మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# రాష్ట్రాన్ని నిలబెట్టండి.. దేశం నిలబడుతుంది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఆర్థిక సంఘం బృందానికి వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు విరివి సాయం చేసి నిలబెడితే.. రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ ను ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా



పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వాటికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషల్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రావిరీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతముందుకు వెళుతున్నా.. గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్- 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు.. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV
నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబయి, పూణె రోడ్, అకుర్ది, పూణె-411035
బ్రాంచ్ అడ్రస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుత్తి ఆంధ్రప్రదేశ్-515401

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 (1)తో చదువబడుతూ అనుబంధం-4 ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ **రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్")** ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది.
సదరు రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయముగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి క్రింద తెలిపిన మొత్తము మరియు అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) /హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేది మరియు సెక్షన్ 13(2) క్రింద నోటీసులోని మొత్తము మరియు స్వాధీనతా తేది |
|---|---|---|
| **LAN-P6Q2PBS7936310** రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు: 1. కె. బదరినాథ్ తండ్రి శ్రీధర మూర్తి కల్లూరు నివాసం: సర్వే నెం. 460, డి.నెం. 18/323పి, వార్డు నెం. 18, గుంతకల్ మున్సిపాలిటీ, అనంతపూర్ రోడ్, గుంతకల్ ఎస్ఆర్‌డి అనంతపూర్ జిల్లా-515801 ఆంధ్రప్రదేశ్ 2. కల్లూరు సునీత భర్త కె. బదరినాథ్ తండ్రి కరణం సుబ్బా రావు, ఇరువురి నివాసం: 18/323-ఆర్2 రాజేంద్రనగర్ గుంతకల్ అనంతపూర్ గుంతకల్ 515801 ఆంధ్రప్రదేశ్ | ఆంధ్రప్రదేశ్ గుంతకల్ ఎస్ఆర్‌డి, అనంతపూర్ జిల్లా-515801 అనంతపూర్ రెవెన్యూ డివిజన్, గుంతకల్ మున్సిపాలిటీ, వార్డు నెం. 18, సర్వే నెం. 460, డోర్ నెం. 18/323పిలో కామన్ ఏరియాలలో సమాంతర వాటాతో పాటు (86.05 చ.గ.ల విస్తీర్ణములో) గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: మున్సిపాలిటీ ప్రదేశము, ఉత్తరం: కె. శ్రీదేవి గృహము, దక్షిణం: జి. బసవరాజు & జి. చెన్నయ్య ల ప్రదేశము. | 10.12.2024 రూ. 53,82,492/- (రూపాయలు యాభై మూడు లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల తొంభై రెండు మాత్రమే) స్వాధీనతా తేది: 11.04.2025 |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 11.04.2025
అధీకృత అధికారి
మెస్సర్స్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

**ICICI Home Finance**
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి కుర్లా రోడ్, జె.బి.నగర్, అంధేరి (ఇ), ముంబై - 400 059, ఇండియా.
బ్రాంచ్ కార్యాలయం: షాప్ నెం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ప్రక్కన, పార్క్ రోడ్, కర్నూల్- 5018001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)లో నిబంధనల క్రింద స్థిర ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ తెలిపిన తేదిన వాటిని "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు రుణ ఖాతా నెం. | తెలిసిన తాకట్టు రుణ భారముల ఏవైనా ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరాలు | బకాయి మొత్తం | రిజర్వు ధర / బయానా | ఆస్తి తనిఖీ తేది మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేది కంటే ఒక రోజు ముందు | SARFAESI దశ |
|---|---|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | | | | | | |
| 1 | ఎస్ సయీద్ అహ్మద్ (రుణగ్రహీత) సైదా అజీమ్ ఉన్నీసా (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. NHKNO00000834063 | కల్లూర్ సబ్-రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూల్ అధికార పరిధిలోని కర్నూలు నగరంలోని మాధవి నగర్‌లో, కల్లూర్ గ్రామంలోని సర్వే నంబర్ 728/1, ప్లాట్ నంబర్ 152, నెం. 87-107 గల ఇల్లు. | రూ. 21,88,070.38/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 89,00,100/- / రూ. 8,90,010/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 2 | ఎస్ సయీద్ అహ్మద్ (రుణగ్రహీత) సైద్ అజీమ్ ఉన్నీసా (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. ఖాతా నం. NHKNO00000834087 & NHKNO00000834088 | కల్లూర్ సబ్-రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూల్ అధికార పరిధిలోని కర్నూలు నగరంలోని వెస్సన్ కాలనీలో, కల్లూర్ గ్రామంలోని సర్వే నెం.385/1, ప్లాట్ నెం. 102, నెం. 45-142/70 గల ఇల్లు. | రూ. 43,72,824.00/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 1,42,55,870/- / రూ. 14,25,587/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **వాల్యూ ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in)లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు తెలిపిన మొత్తం బకాయిలు మరియు **22 మే, 25న సాయంత్రం 5.00** గంటలలోపు లేదా వరకు తదుపరి వడ్డీతో చెల్లించడానికి చివరి అవకాశముగా నోటీస్ ఇవ్వబడింది. లేనిచో సెక్యూర్డ్ ఆస్తులు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి. కాగోరు బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో బయానా (ఇఎండి) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇని చూడండి)ను **22 మే, 25న సా. 04:00 గం.లకు** లేదా అంతకంటే ముందు దాఖలు చేయవలెను. కాగోరు బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద **22 మే, 25న సాయంత్రం 05.00 గం.లకు** లేదా ఆలోగా దాఖలు చేయవలెను. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద చెల్లించబడేలా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- ఆక్షన్"** పేరున నేషనలైజ్డ్/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఉండవలెను.
తనిఖీ, వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకు లేదా టెండర్ల దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణల కొరకు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారిని **9920807300** పై సంప్రదించగలరు.
ఎటువంటి తదుపరి కారణాలను తెలుపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి కలదు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://www.icicihfc.com/ని దర్శించగలరు.
తేది: 17.04.2025, ప్రదేశం: కర్నూల్
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,
CIN: U65922MH1999PLC120106

# తిరుమల తులాభారం కానుకల గోల్‌మాల్

- గత వైకాపా హయాంలో కాజేశారు
- టిటిడి సభ్యుడు భాను ప్రకాష్‌రెడ్డి ఆరోపణ



**తిరుమల, ఏప్రిల్16 (నినాదం న్యూస్):** గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి ఆలయంలో భారీ స్కాం జరిగిందని, కోట్లాది రూపాయల తులాభారం కానుకలను ఇంటి దొంగలు కాజేసారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మీడియాతో మాట్లాడుతూ.. స్వామి వారికి మొక్కులు చెల్లింపులో భాగంగా భక్తులు వివిధ రూపంలో తులాభారం సమర్పిస్తారని, తులా భారం ద్వారా నిత్యం 10 లక్షల రూపాయలు.. కానుకలను భక్తులు సమర్పిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కోట్లాది రూపాయల తులా భారం కానుకలను స్వాహా చేశారన్నారు. తులా భారంలో అక్రమాలు జరిగినట్లు విజిలేన్స్ నివేదిక ఇస్తే.. అధికారులు తాత్కాలిక ఉద్యోగులను తొలగించి మిన్నకుండి పోయారని భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తులా భారంలో అక్రమాలపై విజిలేన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు. శ్రీవారి ఆలయం వద్ద డ్రోన్ ఎగరడం.. నిఘా వైఫల్యంగా భావిస్తున్నామన్నారు. భద్రతా సిబ్బంది కొరత వుందని.. సిబ్బందిని కూడా పెంచుతామని ఆయన తెలిపారు. త్వరలోనే యాంటీ డ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తామని భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. కాగా తిరుమల శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతంలో మంగళవారం డ్రోన్ ఎగరడం కలకలం రేపింది. అత్యంత పవిత్రమైన, భద్రతాపరంగా కీలకమైన ఈ ప్రాంతంలో డ్రోన్ కెమెరాను అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి రాజస్థాన్‌కు చెందిన ఓ యూట్యూబర్‌ను తిరుమల విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ మంగళవారం దాదాపు పది నిమిషాల పాటు- శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాను వినియోగించినట్లు- తెలిసింది. అంతకుముందు, ఉదయం నుంచే ఆ వ్యక్తి తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. డ్రోన్ గగనతలంలో ఎగురుతున్న విషయాన్ని గమనించిన విజిలెన్స్ సిబ్బంది తక్షణమే స్పందించారు. ప్రస్తుతం యూట్యూబర్ ను విచారిస్తున్నామని, డ్రోన్ కెమెరా మెమరీ కార్డును స్వాధీనం చేసుకొని అందులోని దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# కాకానికి వరుస షాక్‌లు



**నెల్లూరు, ఏప్రిల్16(నినాదం న్యూస్):** ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మాజీమంత్రి కాకాణికి వరుసగా షాక్ మీద షాక్‌లు తుగులు తున్నాయి. ఆయన కేసుల్లో ఇరుక్కుని పరారీలో ఉండడంతో ఆయన అనుచరులు టిడిపిలో చేరుతున్నారు. ఈ నియోజక`వర్గంలో మొత్తానికి మొత్తంగా ఖాళీ అవుతోంది. ఈ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.. దగ్గర దగ్గర నెలరోజులుగా పరారీలో ఉన్నారు. అతడి కోసం జిల్లా పోలీసులు గాలిస్తున్నారు. ఆ క్రమంలో హైదరాబాద్,బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి కాకాణి కోసం జల్లెడ పడుతున్నారు. అందులోభాగంగా అతడి బంధువులు, స్నేహితుల నివాసాలపై నిఘాను సైతం పెంచారు. ఇక అతడు దేశం విడిచి వెళ్లకొండ లూక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు.దీంతో కుటుంబ సభ్యులతో ఫోనులో కూడా అందుబాటు-లో లేకుండా కాకాణి తప్పించుకొని తిరుగుతూన్నార. ఈ నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణిపై వైసీపీ లీడర్ నుంచి కేడర్ వరకు ప్రతి ఒక్కరిలో నమ్మకం సన్నగిల్లితొంది. దాంతో ఆ పార్టీకి చెందిన వారంతా వైసీపీకి గుడ్ బై చెప్పేసి.. టీడీపీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. ఆ క్రమంలో వైసీపీ సీనియర్ నేత అక్కెం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 40 కుటుంబాల వారు.. టీడీపీలో బుధవారం చేరారు. వారిలో ముఖ్య నేతలు.. పెదమల్లు శ్రీనివాసులు రెడ్డి,శేషారెడ్డి,రమణారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు. వారిందరికి స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. పార్టీ కండువాలు కప్పి సాధరంగా టీ-డీపీలోకి ఆహ్వానించారు. దీంతో కాకాణికి దెబ్బ మీద దెబ్బ తగులుతోందనే ఓ చర్చ అయితే సర్వేపల్లి నియోజకవర్గంలో సాగుతోంది. ఎందుకంటే.. ఇప్పటికే ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులు ప్రత్యేక బృందాలగా ఏర్పాడి.. కాకాణిని గాలిస్తున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని కేడరంతా గంపగుత్తగా టీడీపీలో చేరిపోతోంది.

# పోర్న్‌సైట్లకు అశ్లీల వీడియోల సరఫరా..

- అమ్మాయిలను ట్రాప్ చేసి వీడియోల చిత్రీకరణ
- గుంతకల్లు కేంద్రంగా ముగ్గురు వ్యాపారం
- గుట్టురట్టు చేసిన ఎస్‌వోటి పోలీసులు

**గుంటూరు, ఏప్రిల్16(నినాదం న్యూస్):** అశ్లీల వెబ్‌సైట్లకు వీడియోలు సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు- 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ తెలిపారు. ముగ్గురు నిందితులను గుంటూరులో పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. అశ్లీల వెబ్‌సైట్లకు నిందితులు వీడియోలను అందిస్తున్నారు. క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. గుంతకల్లుకు చెందిన లూయిస్ కాల్ సెంటర్ నడుపుతూ అక్కడ పనిచేస్తున్న వారితో బలవంతంగా అశ్లీల వీడియోలు చిత్రీకరిస్తున్నాడు. వాటిని నిషేధిత వెబ్‌సైట్లకు విక్రయిస్తున్నాడు. సైప్రస్ దేశానికి చెందిన సైట్ నిర్వాహకులు ఆన్‌లైన్ చెల్లింపులు చేస్తున్నారు. లూయిస్‌తో పాటు- శ్రీకాకుళానికి చెందిన గణేశ్, జ్యోత్స్నలను అరెస్ట్ చేశాంఅని రవికృష్ణ తెలిపారు. అమ్మాయిలను ట్రాప్ చేసి ముగ్గులోకి దింపేవారు... అమ్మాయిల న్యూడ్ వీడియోలను బ్యాన్ చేసిన పోర్న్ వెబ్ సైట్లకు అమ్ముకుంటూ లక్షలకు లక్షలు సంపాదించేవారు... ఇలాంటి ఓ దుర్మార్గపు గ్యాంగ్ ఆట కట్టించారు సైబర్ సెక్యూరిటీ పోలీసులు.పల్లె గణేష్, తులగపు జ్యోత్స్నది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం. ఉద్యోగం కోసం బెగళూరు వెళ్లారు. వీరికి అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన లూయిస్ తో పరిచయం ఏర్పడింది. లూయిస్ గుంతకల్లులో కాల్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ముగ్గురూ కలిసి ఈజీగా డబ్బు సంపాదించడంపై దృష్టిపెట్టారు. పోర్న్ వెబ్ సైట్లకు అమ్మాయిల వీడియోలు అమ్మితే భారీగా డబ్బులు వస్తాయని భావించారు. అంతే అప్పటినుంచి అమాయక అమ్మాయిలను ట్రాప్ చేయడం మొదలుపెట్టారు. కాల్ సెంటర్ కు వచ్చే అమ్మాయిలను మాయమాటలు చెప్పి ట్రాప్ చేసేవాడు. గణేష్, జ్యోత్స్నలు కూడా బెంగళూరులో అమ్మాయిలను ట్రాప్ చేసేవారు. వీళ్లు ఒక స్టూడియో సెటప్ కూడా ఏర్పాటు చేసుకున్నారు. తమ ట్రాప్ లో పడిన అమ్మాయిలతో న్యూడ్ వీడియోలు తీసేవారు. సైప్రస్ కు చెందిన ఎక్స్ యాంపస్టర్ అనే పోర్న్ వెబ్ సైట్‌తో లింక్ పెట్టుకున్నారు. ఈ పోర్న్ సైట్ ఇండియాలో బ్యాన్ చేశారు. అయితే వీరు మాత్రం యూఆర్ఎల్ లింక్ ద్వారా పోర్న్ వెబ్ సైట్‌లోకి అమ్మాయిల న్యూడ్ వీడియోలను పంపించేవారు. ఈ వెబ్ సైట్ లో లైవ్ వీడియోలను కూడా పెట్టేవారు. ఇలా అమ్మాయిల న్యూడ్ వీడియోలు, లైవ్‌లో న్యూడ్ వీడియోలు పెట్టడం ద్వారా భారీగా సంపాదించేవారు. అయితే సైబర్ సెక్యూరిటీ పోలీసులకు వచ్చిన సమాచారంతో అలర్ట్ అయ్యారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. డబ్బులకోసం అమ్మాయిలను ట్రాప్ చేస్తున్నారని, వారి న్యూడ్ వీడియోలను లైవ్‌లో పెట్టేందుకు ఏకంగా స్టూడియో ఏర్పాటు చేశారని దర్యాప్తులో తేలింది. ఇప్పటికే ఎక్స్ యాంపస్టర్ పోర్న్ వెబ్ సైట్‌లో అనేక వీడియోలు, అమ్మాయిలతో లైవ్ లు కూడా ఇచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు.

అమ్మాయిల అశ్లీల వీడియోలు పెట్టడం ద్వారా నిందితులు గణేష్, జ్యోత్స్న, లూయిస్‌లు లక్షల్లో సంపాదించారని పోలీసుల విచారణలో తేలింది. గణేష్, జ్యోత్స్నలు 16 లక్షలు, లూయిస్ 11 లక్షలు పోర్న్ వీడియోలు సంపాదించినట్లు సైబర్ సెక్యూరిటీ పోలీసులు గుర్తించారు. ఈ డర్టీ గ్యాంగ్ ఎంతమంది అమ్మాయిలను ట్రాప్ చేసి న్యూడ్ వీడియోలను పోర్న్ వెబ్ సైట్లలో అప్ లోడ్ చేశారో గుర్తించే పనిలో పడ్డారు. సైబర్ మోసాలకు గురైనవారు వెంటనే 1930ను సంప్రదించాలని సూచిస్తున్నారు.

## జగన్ హెలికాప్టర్ వ్యవహారంలో..

# పైలెట్, కో పైలట్ల విచారణ


**అనంతపురం, ఏప్రిల్16(నినాదం న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనలో హెలికాప్టర్ వివాదంలో ఏపీ పోలీసులు చాలా సీరియస్‌గా ముందుకెళ్తున్నారు. జగన్.. పాపిరెడ్డిపల్లి పర్యటనలో జనం పెద్దఎత్తున దూసుకురావడంతో హెలికాప్టర్ దెబ్బతింది. దీంతో వీఐపీని అందులో తీసుకెళ్లలేమని పైలట్లు చెప్పారు. దీంతో జగన్ రోడ్డు మార్గాన బెంగళూరుకు వెళ్లారు. అయితే, ఇందులో నిజానిజాలెంత అనే దానిపై విచారణ చేపట్టారు. ఈ అంశంపై విచారణకు రావాలని పైలట్ అనిల్ కుమార్, కో పైలట్ శ్రేయస్ జైన్ కు నోటీసులు ఇచ్చారు. పోలీసుల నోటీసుల మేరకు బుధవారం చెన్నేకొత్తపల్లి పోలీసుల ఎదుట కోపైలట్ శ్రేయస్ జైన్ హాజరయ్యారు. కో పైలట్‌ని డీఎస్పీ, సీఐలు సుదీర్ఘంగా విచారించారు. సుమారు 3 గంటల పాటు..



100 ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. కుట్ర కోణం గురించి లోతుగా ఆరాతీశారు. టూవే బుకింగ్ చేసుకున్న సమయంలో హెలికాప్టర్ కు అర్ధాంతరంగా ఎందుకు ఫ్లై చేశారన్న కోణంలో ప్రశ్నలు అడిగినట్టు తేలుస్తోంది. అయితే మెయిన్ పైలట్ ను విచారణకు పిలిచే యోచనలో ఉన్నట్టు సమాచారం. రేపు పైలట్ అనిల్ కుమార్ కు నోటీ-సులు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. పైలట్ అనిల్ కుమార్‌తో పాటు థర్డ్ పార్టీ టికెటింగ్ ఏజెన్సీ చిప్సన్ ఏవియేషన్ కంపెనీకి కూడా నోటీ-సులు ఇస్తారని పోలీసు వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రజల వల్ల హెలికాప్టర్ దెబ్బతిందా? లేకపోతే ఇక వేరే కారణమని ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు ఆరా తీసినట్టు సమాచారం. చాపర్ అర్ధాంతరంగా వెనక్కి వెళ్లడంపై కో పైలట్ చెప్పిన అంశాలను రికార్డ్ చేశారు. ఏ నిబంధన ప్రకారం అలా వెళ్లాల్సి వచ్చిందో వివరణ కోరారు. ఊర లిస్ట్ ప్రకారం వెళ్లినట్లు పోలీసులకు సమాధానం ఇచ్చిన కో పైలట్.. ప్యాసింజర్ సైడ్ విండో క్రాక్ ఇవ్వడంపై కూడా వివరాలు తెలుసుకున్నారు. విచారణ మొత్తం వీడియో రికార్డింగ్ చేశారు. అయితే ఈ వ్యవహారం ఇంకా ఎంత దూరం వెళ్తుందన్నది చూడాలి.. మరోవైపు.. దీనిపై రాజకీయ ఆరోపణలు, విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి..

# తిరుపతి గోశాలను సందర్శించిన నారాయణ

- రాజకీయం చేయడం తగదని హితవు



**తిరుపతి, ఏప్రిల్16(నినాదం న్యూస్):** టీటీడీకి చెందిన ఎస్వీ గోశాలలలో వందలాది గోవులు మృతిచెందాయంటూ వైసీపీ నేతలు చేసిన ఆరోపణలపై దుమారం రేగింది.. అలాంటి ఏమీ లేదంటూ.. అదంతా తప్పుడు ప్రచారమేనంటూ టీటీడీ కొట్టిపారేసింది.. అయితే, క్షేత్రస్థాయిలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పరిశీలనకు వెళ్లారు.. తిరుపతిలోని ఎస్వీ గోశాలను పరిశీలించిన ఆయన.. గోవుల ఆరోగ్య పరిస్థితులు, గోవులకు అందుతున్న దాణాపై ఆరా తీశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. టిటిడి గోశాలలో సిబ్బంది నిర్లక్ష్యం ఎక్కడా లేదు, గోవులకు కావాల్సినంత దాణా ఉందని వెల్లడించారు.. ప్రతినిత్యం గోవుల ఆరోగ్యాన్ని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. గోవులు పుష్టిగా ఆరోగ్యంగా ఉన్నాయని తెలిపారు. గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. హరినాథరెడ్డిని సస్పెండ్ చేయడం కాదు విధుల నుంచి తొలగించాలని సీపీఐ నారాయణ డిమాండ్ చేశారు.. గతంలో గోవులకు పురుగుల దాణా పెట్టడం దారుణం అన్నారు.. కమిషన్ల కోసం హరినాథరెడ్డి గోవులను విక్రయించారు.. టైం స్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగుల నుంచి హరినాథరెడ్డి కమిషన్లు తీసుకునేవారు అంటూ ఆరోపణలు గుప్పించారు.. మరోవైపు.. తిరుపతి విమానాశ్రయంలో శ్రీవాణి టిక్కెట్లను అందిస్తుండడం శుభపరిణామంగా పేర్కొన్నారు. మూడు నెలలుగా శ్రీవాణి టిక్కెట్ల సంఖ్యను పెంచడాన్ని స్వాగతిస్తున్నాను అన్నారు. అయితే, గోశాలను వైసీపీ రాజకీయలబ్ధి కోసం వాడుకోవడం కరెక్ట్ కాదు, టీటీడీని అప్రతిష్టపాలు చేయవద్దు అని నారాయణ విజ్ఞప్తిచేశారు.

# శ్రీశైలం దారిలో వన్యప్రాణుల రక్షణ

- వాహనాలపై నిషేధంతో సత్ఫలితాలు

**శ్రీశైలం, ఏప్రిల్16(నినాదం న్యూస్):** నల్లమల అటవీ ప్రాంతమైన హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణలను నిషేధించిన తరవాత సత్ఫలితాలు ఇస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వాహనాల వేగం నిరోధించాలని అన్నారు. ఇక్కడ వాహనాల వేగం కారణంగా అటవీ జంతువులు వాటి కింద పడి చనిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతోపాటు రాత్రివేళ ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాల వల్ల పలు వన్యప్రాణులు మరణించిన నేపథ్యంలో కొత్తగా వాహనాల వేగనియంత్రణకు చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇటీవల స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లతో జరిపిన వన్యప్రాణుల సర్వేలో వెల్లడైన వాస్తవాలతో ఇకనుంచి వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీంతోపాటు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిషేధించాలని నిర్ణయించారు. అభయారణ్యంలో రోడ్డు ప్రమాదాల బారినుంచి వన్యప్రాణుల పరిరక్షణ కోసం హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు 40 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కవగా నడపరాదని తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

# ఏపీ ఫైబర్ నెట్ ప్రక్షాళన

- తిష్టవేసుకున్న 500 మంది ఉద్యోగుల తొలగింపు

**అమరావతి, ఏప్రిల్16(నినాదం న్యూస్):** ఏపీ ఫైబర్ నెట్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని ప్రక్షాళనేసే దిశగా చర్యలకు దిగింది. ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి బయటకు వెళ్లనున్నారు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని కూడా సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది. పులివెందుల, కడప జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చిన అంశంపై తీవ్రవిమర్శలు వచ్చాయి. అప్పనంగా ఇందులో సేదదీరుతున్న వారిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. గత టీడీపీ హయాంలో అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను ప్రభుత్వం అందించింది. తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్‌ను అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని ఆరోపణలు వచ్చాయి. వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్‌లో చోటు పొందారు. ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడడంతో పాటు,పీకల్లోతు అప్పులో కూరుకుపోవడంతో పాటు- కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి.దీంతో ఇందులో జరిగిన అక్రమాలను బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగగా.. దాదాపు రూ.500 కోట్లు- అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. వైసీపీ హయాంలో నియమితులైన ఉద్యోగులు కార్యాలయానికి రాకున్నా, వారికి జీతాలు మాత్రం చెల్లించేవారు. ఈ విషయం కూడా విచారణలో బయటపడింది.

# రైతుల ఉచ్చుకు చిక్కుకున్న చిరుత



**మదనపల్లె, ఏప్రిల్16(నినాదం న్యూస్):** అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పొన్నేటిపాళ్యం గ్రామం సమీపంలోని అడవిలో ఓ చిరుత ఉచ్చులో చిక్కుకుంది. రైతులు తమ పంట పొలాలను అడవి జంతువుల నుంచి కాపాడుకోవడానికి ఏర్పాటు చేసిన ఉచ్చులో ఈ చిరుత చిక్కుకొని గంటల తరబడి నరకయాతన అనుభవించింది. బుధవారం ఉదయం పొలాలకు వచ్చిన రైతులు చిరుతను కనుక్కొని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడారు. రాత్రి నుంచి ఉచ్చులో చిక్కుకున్న చిరుతను బయటకు తీసేందుకు ఫారెస్ట్ ప్రయత్నాలు చేసారు. ఎఫ్ ఆర్ వో జయ ప్రసాద్ రావు, సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు, ఫారెస్ట్ ఆఫీసర్లు సుమిత, జయరాం, ఉమాదేవిలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. తరవాత దానిని సురక్షితంగా అడవిలోకి వదిలారు.

# మార్క్ శంకర్‌పై అసభ్యకర పోస్టులు



**గుంటూరు, ఏప్రిల్16 (నినాదం న్యూస్):** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టి.. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. బుధవారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మార్క్ శంకర్ లక్ష్యంగా పెట్టిన పోస్ట్‌లపై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించామన్నారు. అందులోభాగంగా దర్యాప్తు చేపట్టామని... దీంతో ఈ పోస్టులు పెట్టిన వ్యక్తి..కర్నూలు జిల్లాకు చెందిన పొట్టపాశం రఘు అలియాస్ పుష్పరాజ్‌గా గుర్తించామని చెప్పారు. అనంతరం అతడిని అరెస్ట్ చేసినట్లు- తెలిపారు. అల్లు అర్జున్, పవన్ కల్యాణ్ మధ్య జరిగిన సోషల్ మీడియా వార్‌లో భాగంగా అతడు ఈ పోస్ట్ చేశారని పేర్కొన్నారు. అల్లు అర్జున్‌కు మద్దతుగా మెగా కుటు-ంబంపై రఘు అలియాస్ పుష్పరాజ్ ద్వేషం పెంచుకున్నాడని తెలిపారు. గతంలో మహిళలపై సైతం ఇతడు అసభ్యకరమైన పోస్టింగ్స్ పెట్టాడని గుర్తు చేశారు. సింగపూర్‌లోని ఓ పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై సమాచారం తెలియగానే.. పవన్ కల్యాణ్‌తో పాటు ఆయన సోదరుడు చిరంజీవి దంపతులు సింగపూర్ వెళ్లారు. అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందిన మార్క్ శంకర్ ఆరోగ్యం ప్రస్తుతం కుదుట పడినట్లు తెలుస్తోంది. మరోవైపు కుమారుడు ప్రాణాలతో సురక్షితంగా బయటపడడంతో.. మార్క్ శంకర్ తల్లి అన్నా.. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తలనీలాలు సమర్పించుకొన్నారు. అలాగే వెంగమాంబ సన్నిధిలో ఒక పూట భోజనానికి విరాళం సైతం అందజేశారు. అలాంటి వేళ.. మార్క్ శంకర్ గాయపడ దంతో.. అతడినే లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ క్రమంలో నిందితుడిని అరెస్ట్ చేశారు.

# అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- 17 నుంచి 30 వరకు భూ భారతి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ
- షెడ్యూల్ విడుదల చేసిన ఇంచార్జి కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్ 16( నినాదం న్యూస్ ):** ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం భూ భారతిపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఖమ్మం జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల నిర్వహణ, షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, మండల కేంద్రాల్లోని ముఖ్యమైన ప్రదేశాలు, గ్రామ పంచాయతీ ఆఫీసులు, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద పోస్టర్స్ ప్రదర్శించాలని, కరపత్రాలను తయారుచేసి గ్రామాలలో పంచాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.

-ఏప్రిల్ 17 నుండి 30 వరకు ఉదయం 9.00 గంటల నుండి మ. 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నియోజకవర్గ మండల కేంద్రాల వారీగా నిర్వహించు అవగాహన కార్యక్రమాల వివరాలు

-పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఏప్రిల్ 17 న ఉదయం 9.00 గంటలకు నేలకొండపల్లి మండలంలో, ఏప్రిల్ 19న ఉదయం 9.00 గంటలకు తిరుమలాయపాలెం మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు కూసుమంచి మండలంలో, ఏప్రిల్ 21 న ఉదయం 9.00 గంటలకు ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

-ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గంలో ఏప్రిల్ 21 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఖమ్మం అర్బన్ మండలంలో, ఏప్రిల్ 22న ఉదయం 9.00 గంటలకు రఘునాథపాలెం మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

-మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 22 న మధ్యాహ్నం 2.00 గంటలకు ముదిగొండ మండలంలో, ఏప్రిల్ 23 న ఉదయం 9.00 గంటలకు మధిర మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఎర్రు పాలెం మండలంలో, ఏప్రిల్ 24న ఉదయం 9.00 గంటలకు చింతకాని మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు బోనకల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

-వైరా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోలి ఏప్రిల్ 25 న ఉదయం 9.00 గంటలకు వైరా మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఏన్కూరు మండలంలో, ఏప్రిల్ 26 న ఉదయం 9.00 గంటలకు కొణిజర్ల మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు సింగరేణి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

-సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 28న ఉదయం 9.00 గంటలకు సత్తుపల్లి మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు వేంసూర్ మండలంలో, ఏప్రిల్ 29 న ఉదయం 9.00 గంటలకు కల్లూరు మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు పెనుబల్లి మండలంలో, ఏప్రిల్ 30న ఉదయం 9.00 గంటలకు తల్లాడ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

-ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 30 న మధ్యాహ్నం 2.00 గంటలకు కామేపల్లి మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న జీతాలు ప్రభుత్వం మంజూరు చేయాలి



**ఖమ్మం, ఏప్రిల్16( నినాదం న్యూస్ ):** ఉపాధి హామీ సిబ్బందికి పెండింగ్ లో ఉన్న జీతాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలలో భాగంగా బుధవారం రోజున ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓకి, తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కి 03 నెలల పెండింగ్ వేతనాలు, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల అధ్యక్షులు జిల్లా జాయింట్ సెక్రెటరీ బరిగెల కోటేశ్వరరావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చల్లా వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు .రాధిక, జిల్లా ప్రధాన కార్యదర్శి తూరిగంటి సూర్యం, ప్రసాద్, నాగులుమీరా, ఉపేందర్, శ్రీను, మస్తాన్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి మరియు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ పాల్గొనడం జరిగింది..

## కళ్యాణలక్ష్మి చెక్కు పంపిణీ



**ఖమ్మం, ఏప్రిల్16( నినాదం న్యూస్):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సహకారంతో రేగులచిలక గ్రామానికి చెందిన కేతాబోయిన సీతమ్మకి కల్యాణ లక్ష్మి చెక్కును (100116) అందించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో రేగులచిలక మాజీ ఉపసర్పంచ్ యండపల్లి సత్యం కోయచేలక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధంశెట్టి హనుమంత్ రావు ,చెరుకూరి ముత్తయ్య పాల్గొన్నారు.

## ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత వస్తుంది



**ఖమ్మం, ఏప్రిల్16( నినాదం న్యూస్):** ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుడితే ఇంటికి పరిపూర్ణత వస్తుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రూపొందించి ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికార్లచే నిర్వహించే లిమా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలోలి భాగంగా రఘునాథ పాలెం గ్రామంలోని వాంకుడోత్ సునీత నరేష్ దంపతులకు 19 మార్చి, 2025న రెండవ ఆడపిల్ల జన్మించిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు, మగ పిల్లలతో సమానంగా చూడడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందజేయాలని తెలిపారు.ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి వారి భావాలకు గౌరవం ఇస్తూ కుటుంబ సభ్యులు తోడుగా నిలువాలని అన్నారు. స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత ఏలాంటిదో ఇంచార్జ్ కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి స్ఫూర్తి, తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు అందిస్తున్నామని తెలిపారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికేట్ అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చలో ఆదివాసి భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

### - తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపుడి వెంకటేశ్వర్లు



**ఆళ్లపల్లి/గుండాల ఏప్రిల్ 16 నినాదం న్యూస్ :** చలో ఇల్లందు ఎస్టీ వర్గీకరణ కోసం నేటి రోజు జరిగే తుడుం దెబ్బ భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపుడి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా గుండాల మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం వారు మాట్లాడుతూ... ఎస్టీ వర్గీకరణ జరిగితేనే ఆదివాసిలకు ఆదిమ తెగలకు విద్యా ఉద్యోగ రాజకీయ ఉపాధి రంగాలతో పాటు భూములు విషయంలో కూడా న్యాయం జరుగుతుంది ఆదివాసులకు చెందవలసిన రిజర్వేషన్ శాతాన్ని ఉపయోగించుకొని ఉన్నతమైన చదువులు చదవటానికి అవకాశాలు వస్తాయని ప్రజలందరూ గుర్తించాలని గుండాల మండల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆదివాసి బహిరంగ సభను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు, జిల్లా ప్రచార కార్యదర్శి ఈసం సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వజ్జా ఎర్రయ్య, జిల్లా కార్యదర్శి ఈసం లక్ష్మయ్య, మండల అధ్యక్షులు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి మోకల మహేందర్, భాస్కర్, వసంతరావు, జగ్గారావు, కృష్ణ,సుధాకర్, ప్రవీణ్, కృష్ణ, మహేందర్, ప్రసాద్, నరసయ్య, ముత్తయ్య, శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ లైన్‌లో గ్రాడ్యుయేషన్ డే

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :**




నగరంలోని ఆర్యనగర్ లో ఉన్న ఫ్యూచర్ లైన్ ప్రీ ప్రైమరీ స్కూల్ లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ప్రీ ప్రైమరీ ఎ డ్యుకేషన్ పూర్తి చేసుకొని ప్రైమరీ ఎడ్యుకేషన్ లోకి అడు గుపెడు తున్న చిన్నారులకు స్కూల్ డైరెక్టర్ ప్రియాంక సిబ్బంది శుభాకాం క్షలు తెలిపారు. విద్యా జీవితంలో ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీ ఎడ్యుకేషన్‌లోకి ప్రవేశించడమంటే మొదటి మెట్టు నుం చి రెండో మెట్టుకు చేరుకోవడం వంటిదని, విద్యార్థులు క్రమ శిక్షణతో ఏకాగ్రతతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీచర్లు లావణ్య, సంధ్య, మాధవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో బిజెపి నిరంకుశ పాలన కొనసాగిస్తుంది

### - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, రాయల



**ఖమ్మం, ఏప్రిల్ 16( నినాదం న్యూస్):** ఈ దేశంలో బీజేపీ నిరంకుశ పాలన మోడీ, షాల అరాచకత్వం ప్రతిపక్ష పార్టీని నేరుగా ఎదుర్కోలేక మా అగ్ర నాయకుడైన %శ్రీ% రాహుల్ గాంధీ పై, సోనియా గాంధీ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మీ జేబులో ఉన్నటు వంటి రాజ్యాంగ సంస్థలను వాడుకొని ఈడి ఇన్కమ్ టాక్స్ లాంటివి మీ ఇంట్లో పని మనుషుల్లాగా ఉసిగొలిపి రాహుల్ గాంధీ పై సోనియా గాంధీ పై కేసులు బనాయించి వారిని దెబ్బతీసే విధంగా మీ వ్యవహార శైలి ఉందని ఇలాంటి సిగ్గుమాలిన పనిగా ఉందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల్ నాగేశ్వరరావు అన్నారు. ఏఐసిసి పిలుపు మేరకు బుధవారం ఖమ్మం నగర పరిధిలో ఉన్న జీఎస్టీ కార్యాలయంతో కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బీజేపీ ప్రభుత్వాన్ని అతి త్వరలోనే భూస్థాపితం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాము.. అదేవిధంగా బీజేపీ ప్రభుత్వం మోడీ షాలు కలిసి ఈ దేశంలోని రాహుల్ గాంధీని గాంధీ కుటుంబాన్ని అభాస పాలు చేయాలని బ్లాక్ మెయిల్ చేస్తూ ఇట్లాంటి కుటీర రాజకీయాలకు తెర తీసి ఎలక్షన్స్ వచ్చినప్పుడు గాంధీ కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేసి ఎలక్షన్లో లబ్ధి పొందాలని చూస్తున్న బిజెపికి కచ్చితంగా గుణపాఠం చెప్పే రోజు వస్తుంది గతంలోనే ఈ కేసులోని సుబ్రహ్మణ్యస్వామి అనే అతను ఆరోపణలు చేసి కేసు వేయడం జరిగింది ఆ కేసులో అన్ని విచారణలు జరిపి ఈ కేసులో ఎటువంటి తప్పుడు లేదని ఆనాడు కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. కానీ ఈరోజు మళ్లీ అదే కేసుని బీహార్ ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ పై గాంధీ కుటుంబం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ వారు లబ్ధి పొందాలని చూస్తున్నారు వారి కచ్చితంగా తగిన గుణపాఠం చెప్తామని తెలియజేస్తున్నాము... అనిల్ అంబానీ ముకేశ్ అంబానీ లాంటి కొంతమంది వ్యాపార వ్యక్తుల కోసం మీ రాజ కీయ వ్యవస్థ నడుస్తుంది వీటన్నిటికీ తగిర బుద్ధి చెప్పే రోజు వస్తుంది రాహుల్ గాంధీని కానీ కాం గ్రెస్ పార్టీని గాని మీరేమీ చేయలేరని ఈ సం దర్భంగా మేము తెలియజేస్తున్నాం ఇలాంటి కేసులకు భయపడం ఈ కేసులో ఆల్రెడీ కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీకి వారి కుటుంబానికి గతంలోనే కోర్టులు క్లియరెన్స్ ఇచ్చిందని బిజెపి ప్రభుత్వం బీహార్ ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ గారిపై ఎలాంటి ఆరోపణలు చేసి మీరు కాలం ఎల్లబుచ్చుకోవాలని చూస్తున్నారు కచ్చితంగా మీకు బీహార్ ప్రజలు దేశ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు నగరం మేయర్ నీరజ, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హనుమంతరావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు,నగర కార్పొరే టర్లు మిక్కిలినేని మంజులనరేందర్, పైడిపల్లి కవిత సత్యనారాయణ, మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్,కొప్పేర సరిత ఉపేం దర్, మండడపు లక్ష్మీ మనోహర్, గజ్జల లక్ష్మీ వెం కన్న, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి, కమ ర్తపు మురళీ, రాపర్తి శరత్, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, ముస్తఫా రఫీదా బేగం,జిల్లా అనుబంధ సం ఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యదిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ప్రతిరోజూ 'మైనర్ స్పెషల్ డ్రైవ్'

- పట్టుబడితే తల్లిదండ్రులకు లేదా వాహన యజమానికి మూడేళ్ల జైలు
- రూ.25వేల జరిమానా
- సీపీ సాయిచైతన్య వెల్లడి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** మైనర్ల రోడ్లపై వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, కమిషనరేట్ పరిధిలో ఇక నుంచి ప్రతి రోజూ 'మైనర్ స్పెషల్ డ్రైవ్' నిర్వహించనున్నట్లు సీపీ పోతరాజు సాయిచైతన్య బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మైనర్లు వాహనాలు నడుతూ పట్టుబడితే, పోలీసులే వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి జరినామా వేసేవారని, మైనర్ డ్రైవింగ్ ను అరికట్టేందుకు ఇక నుంచి కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడపడం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇకముందు మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారి తల్లిదండ్రులకు లేదా వాహన యజమానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.25వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. వాహనం నడుపుతూ పట్టుబడిన మైనర్ తనకు 25 ఏళ్లు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు అర్హుడు కాదని, వాహనం రిజిస్ట్రేషన్ ను సంవత్సరం వరకు రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

## 'మెడికవర్'లో అరుదైన కీ హోల్ వాస్కులర్ చికిత్స




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** నగరంలోని మెడికవర్ ఆస్పత్రి వైద్యులు ఇద్దరికి అరుదైన కీ హోల్ వాస్కులర్ చికిత్స విజయవంతంగా పూర్తి చేశారు. నిజామాబాద్ రూరల్ మండలం కాలూర్ గ్రామానికి చెందిన 53 ఏళ్ల అంజయ్య, ఇందల్వాయి మండలం అన్సాన్ పల్లికి చెందిన 50ఏళ్ల మల్లయ్య వేర్వేరు రోజుల్లో కాళ్లలో తీవ్రమైన నొప్పి, మానని పుండ్లు, కొద్ది దూరం కూడా నడవలేని పరిస్థితుల్లో మెడికవర్ ఆస్పత్రికి వచ్చారు. వారిని పరీక్షించిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ రవి కిరణ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ ఫేరిపెరల్ యాంజియోగ్రామ్ పరీక్ష ద్వారా కాళ్ల రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టినట్లు నిర్ధారించి స్టంట్ వేసి రక్తప్రసరణను సాధారణ స్థితికి తీసుకువచ్చారు. ప్రస్తుతం అంజయ్య, మల్లయ్య ఎటువంటి ఇబ్బంది లేకుండా నడవగలుగుతున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కిరణ్ మాట్లాడుతూ.. ఇటువంటి ఫెరిఫరల్ ఇంటర్వెన్షన్ చికిత్స ఎటువంటి కోత లేకుండా చిన్న రంధ్రం ద్వారా చేయటం నిజామాబాద్ జిల్లాలో మొట్టమొదటిసారి మెడికవర్ హాస్పిటల్ జరిగిందని, ఎటువంటి కుట్లు, కోత లేకుండా నిర్వహించామని తెలిపారు. ఇటువంటి వ్యాధులు సాధారణంగా ధూమపానం చేయడం రావొచ్చని పేర్కొన్నారు. సెంటర్ హెడ్ స్వామి మాట్లాడుతూ.. ఇటువంటి అరుదైన సర్జరీలు చేసే సౌకర్యాలు మెడికవర్ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బాధితులు ఎవరైనా ఉంటే హైదరాబాద్ కు వెళ్లకుండా తక్కువ ఖర్చుతో నిజామాబాదులోనే చికిత్స పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్, డీఎంఎస్ డాక్టర్ యజ్ఞ పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆటవిడుపు కేంద్రం : పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్ ) :** చదువుతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న చిన్నారులకు, ఈ వేసవి సెలవుల్లో ఇళ్లలో బంధీలుగా ఉండకుండా, పిల్లల ఆటవిడుపు కోసం ఇన్ఫినిటీ మాల్ లో వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఇన్ఫినిటీ మాల్ లో చిన్నారుల ఆటవిడుపు కోసం విభిన్న రకాల, వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే ఏరియాను పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, నిర్మాత రాక్ లైన్ శ్రీ వెంకటేష్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక వినోదాన్ని అందించేందుకు గేమ్ ఆన్ ప్లే జోన్ ను చందా నగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వాహకులు అభిలాష్, శ్రావ్యలు మాట్లాడుతూ చిన్న, పెద్ద వయస్సుతో సంబంధం లేకుండా అందరూ సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుందన్నారు. వర్చువల్ గేమ్స్, బౌలింగ్, సాఫ్ట్ ప్లే, క్రికెట్, హ్యూమన్ క్లా, కార్నివాల్ గేమ్స్, డాషింగ్ కార్స్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయని, వీటితోపాటు పుట్టినరోజు వేడుకలు, రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, గేమ్ ఆన్ నిర్వాహకులు, డైరెక్టర్ బాబీ, నటులు సామ్రాట్, రోల్ రైడా, గాయత్రి భార్గవి, జనార్దన్ మహర్షి, తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్ర రథం బహుకరణ

### సేవా మార్గమే సేవే లక్ష్యం



**ఆళ్లపల్లి/గుండాల ఏప్రిల్ 16 నినాదం న్యూస్ :** గుండాల గ్రామపంచాయతీకి మానాల భద్రయ్య శాంతమ్మల గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అంతిమయాత్ర రథం బుధవారం బహుకరించారు. గుండాల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తాసిల్దార్ మేకల ఇమ్మానియేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఎవరైనా గోరంత సాయం చేస్తే కొండంతగా ప్రచారం చేసుకునే ఈ రోజుల్లో సేవే మార్గం సేవే లక్ష్యం అనే నినాదంతో మానాల భద్రయ్య శాం తమ్మల కుమారులు ముందుకొచ్చి గ్రామాభివృద్ధికి ఎనలేని సేవ చేస్తున్నారు వారి సేవలు వెలకట్టలేదని కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మానాల భద్రయ్య కుటుంబం మారుమూల ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వ హించి ఈ ప్రాంత ప్రజలకు ఇతోరికంగా సేవ చేస్తుందని అన్నారు. గతంలో కూడా గ్రామపంచాయతీకి మార్చురీ ఫ్రిడ్జ్ బాక్స్ బహూకరించడం ద్వారా మారుమూల ప్రాంతంలోని ఈ ప్రాంత ప్రజలు 224 మంది ఈ ప్రెజర్ బాక్స్ ను ఉచితంగా ఉపయోగించుకున్నారని అన్నారు. ఎవరైనా చనిపోతే దూర ప్రాంతాల నుండి ఫ్రీజర్ బాక్స్ లేకుండా స్థానికంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఆరు లక్షల విలువచేసే అంతిమయాత్ర రథం బహూకరించడం హర్షించదగ్గ పరి ణామం అన్నారు. మానాల బ్రదర్స్ గతంలో కూడా వాసవి క్లబ్ మండల ఆర్యవైశ్య సంఘం ద్వారా కరోనా కష్టకాలంలో పేదలకు అండగా నిలిచి నిత్యవసర సరుకులు పంపిణీ చేశా రని ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ఇబ్బందులకు గురైన గత ఏడాది సాయనపల్లి,ముత్తాపురం గ్రామ ప్రజలకు అండగా ఉండి ఎరువులు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారని వారి సేవలు మరువలేమన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులను చూసి ఫ్రీజర్ బాక్స్, అంతిమయాత్ర రథం ఉచితంగా బహు కరించడం గొప్ప విషయమని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్యాంసుందర్ రెడ్డి, స్థానిక ఎస్సై రాజమౌళి,వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మానాల బ్రదర్స్ మానాల నారాయణమూర్తి, మానాల వెంకటేశ్వర్లు, మానాల వీరన్న, మానాలప్రభాకర్, మానాల సతీష్, మానాల శ్రావణ్, మానాల ప్రణీత్, ఆర్యవైశ్య ప్రముఖులు పల్లబోతు సాయిబాబా, గౌరిశెట్టి శ్రీనివాస్, అనుమోల వెంకటేశ్వర్లు, పొద్దుటూరి నాగేశ్వరరావు,కందెరమేష్, అనుబాబు, బసవయ్య మాజీ జెడ్పిటిసి,రామక్క మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, గ్రామ పుర ప్రముఖులు గుండాల వాసవి ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రామగళ్ళ మన్నెంకొండ,అలివేళ కుమారుడు మల్లికార్జున్, శిరీష వివాహ వేడుకలకు బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆశీర్వ దించారు.

ఎమ్మెల్యే వెంట వనపర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు కొమ్ము వెంకటస్వామి, రమేష్ యాదవ్, సాక వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్, సత్య రెడ్డి, అమ్మపల్లి వేంకటేశ్వర్ రెడ్డి, గట్టు యాదవ్, బాలు, డీలర్ నాగరాజు, గట్టు మన్నెం తదితరులు ఉన్నారు.

## ఎంజిబి బాలికల వసతి గృహం సందర్శించిన కలెక్టర్

- పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించండి
- కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ పమేలా సత్పతి



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** హుజురాబాద్ కేసి క్యాంపు వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ఇక్కడ తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు ఎస్.ఏ -2 హిందీ పరీక్ష రాస్తుండడంతో కల్పించిన ఏర్పాట్లపై ఉపాధ్యాయు లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్లోని గదులను, డైనింగ్ హాల్, కిచెన్ సం దర్శించారు. వంట పాత్రలు బాగా శుభ్రం చేయా లని, నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. వీరి వెంట ప్రధానోపాధ్యా యురాలు టి.శారద ఉన్నారు.

### మిషన్ భగీరథ గ్రిడ్ పరిశీలన

హుజురాబాద్ కెసి క్యాంప్ పరిధిలోని మిషన్ భగీరథ గ్రిడ్, కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలె క్టర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ఇంట్రా, డివిజన్, గ్రిడ్ కార్యాలయ గదులను, ఇక్కడ ఏర్పాటుచేసిన ల్యాబ్ ను పరిశీలించారు. కార్యాలయ పరిధిలోని సిబ్బంది వివరాలను, ఫీల్డ్ సిబ్బంది విధులను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం దృష్ట్యా మిషన్ భగీరథ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, తాగునీటి సరఫరాలో సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వీరి వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్ కుమార్, డివిజనల్ ఇంజనీరింగ్ నసీమొద్దీన్ ఉన్నారు.

### మున్సిపల్ కార్యాలయం సందర్శనం

హుజురాబాద్ పురపాలక సంఘం కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఇక్కడ మెప్మా సిబ్బం ది ఆధ్వర్యంలో పొడి చెత్తను సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. రిసోర్స్ పర్సన్లు పొడి చెత్త సేకరిస్తుం డగా ( డ్రై రిసోర్స్ సెంటర్‌లకు) తరలిస్తున్న విధా నాన్ని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కలెక్టర్ కు వివరించారు. ఆర్డిఓ రమేష్, రిసోర్స్ పర్సన్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్‌కార్డులలో మార్పుల ప్రక్రియ వేగవంతం చేయాలి

- మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తిచేయాలి
- అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** రేషన్‌కార్డులకు సంబంధించి కొత్త కార్డులు మరియు కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు కొరకు మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో రేషన్ కార్డు లు విచారణ, ఆన్లైన్ నమోదు తదితర అంశాలపై తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన మరియు గ్రామసభలలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే విచారణ చేసి అర్హత మేరకు మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తున్నారని అలాంటి దుష్ప్రచార ప్రచారం ప్రజలు నమ్మొద్దని ఆయన ప్రజలకు సూచించారు. అసత్య ప్రచారం చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని ఫోర్టిఫైడ్ బియ్యమని, ప్లాస్టిక్ బియ్యం సరఫరా చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేసే వ్యక్తులపై పోలీస్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించొద్దని తప్పుడు వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో కొందరు సామాజిక మాద్యాలలో ప్రచారం చేస్తే సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ నెల నుండి సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కాగా ఇప్పటివరకు 88.21 శాతం పంపిణీ జరిగినట్లు తెలిపారు. పంపిణీ తేదీ 15 వరకు ఉండగా దానిని 17వ తేదీ వరకు పెంచినట్లు తెలిపారు. ఇట్టి అవకాశమును జిల్లాలోని రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నెలవారిగా చౌకధరల దుఖానాల తనిఖీలు చేసి సన్న బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రారంభం అవుతున్నందున మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిత్యం తనిఖీలు చేస్తూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం



**నర్సంపేట, ఏప్రిల్ 16(నినాదం):** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు దండుగా కదిలి తరలి వచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అన్నారు. ఖానాపురం మండల కేంద్రంలో రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని నిర్వహించి, స్థానిక పార్టీ నాయకులతో కలిసి పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని కూల్చడానికి ఆ పార్టీ ఎమ్మెల్యేలే కుతంత్రాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబీ సైనికులుగా మనం అండగా ఉండాలని కోరారు. ఖానాపురం మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి మండల కేంద్రంలో గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ నిర్వహించే రజతోత్సవ సభ కోసం స్థానిక మాజీ ఎంపిటీసీ బోడ పూలు నాయక్ 2000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమం లో మహాలక్ష్మి వేంకట్రామ్ నర్సయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అజహర్ సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ పార్టీ నాయకులు వేజల్ల కిషన్ రావు, తరాల శ్రీనివాస్, మర్రి రామస్వామి, రాగం సత్యం, కుందనపల్లి సుధాకర్, కామని ప్రకాష్, తూనం నాగరాజు, రెడ్డి నాగార్జున రెడ్డి, బోడ పూలు నాయక్, బొప్పిడి పూర్ణచంద్రరావు, వేములపల్లి కృష్ణారావు, ఉప్పు రాజు, తరాల నరేష్, గంగాపురం రాజు, యాకయ్య, వల్లెపు శ్రీనివాస్, చెన్నూరు సత్యం, మహమ్మద్ గులాం మహమ్మద్, గొల్లపూడి శివప్రసాద్, నజీర్, మర్రి రామస్వామి, రాగం సత్యం, వడ్డె రాజశేఖర్, దుర్సోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఇబ్బందుల దృష్ట్యా.. మరో రెండు కొనుగోలు కేంద్రాలు

- కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** రైతుల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని అనంతగిరి మండలంలో మరో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చనుపల్లి,పాలవరం గ్రామాలలో (ఐకెపి)ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ... అనుకొని అకాల వర్షంతో పంట తడిసిందని,రైతులు ఆందోళన చెందవద్దని తప్పనిసరిగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేగ కొండయ్య,ఏపీఎం లక్ష్మి,వ్యవసాయ అధికారి అన్వేష్,పంచాయతీ కార్యదర్శి రమాదేవి,పాలవరం గ్రామ శాఖ అధ్యక్షుడు మట్టపల్లి రామకోటయ్య, కృష్ణారెడ్డి, మట్టపల్లి నరేష్,బిక్షం,మట్టపల్లి లక్ష్మయ్య రైతులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ



**నేరేడుచర్ల, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** ఐకాన్ అఫ్ హెల్త్ కేర్ అవార్డు గ్రహీత,ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డాక్టర్ రాపోలు కరుణాకర్ జన్మదినం సందర్భంగా బుధవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ యస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ...వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా డాక్టర్ కరుణాకర్ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని,ఆయన మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పున్న నాగిని,షిరిడీ సాయి సేవ ఆశ్రమం చైర్మన్ దేవరశెట్టి వెంకన్న,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి,సామాజిక కార్యకర్త తకెళ్ళనాగార్జున,బచ్చలకూరి శ్రీనివాస్,(డాల్ఫిన్) కొప్పు రామకృష్ణ,ధీరావత్ శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



**చింతపల్లి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎల్లంకి అశోక్ అన్న, ఎల్లంకి యాదయ్య, ధనమ్మ దంపతుల కుమార్తె స్వాతి, హర్దీప్ కుమార్ ల వివాహం మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి , జిల్లా నాయకులు ఉజ్జిని విద్యాసాగర్ రావు లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు పూల వెంకటయ్య, ఎలిశెట్టి సత్యనారాయణ, ఎల్లంకి చంద్రశేఖర్,బాదేపల్లి నిరంజన్ గౌడ్, గడ్డం శేఖర్, నల్ల శంకర్, హజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## యాలం నర్సింహరావు మృతి చాలా బాధాకరం

- రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య



**మంగపేట, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** యాలం నర్సింహరావు మృతి చాలా బాధాకరమని, రైతు కుటుంబానికి అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ములుగు, భద్రాచలం మాజీ ఎంఎల్ఏ పొదెం వీరయ్య అన్నారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంట దెబ్బతినడంతో మండలంలోని మొట్లగూడెం గ్రామానికి చెందిన రైతు యాలం నర్సింహరావు ఆత్మహత్య చేసుకున్నాడు. తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ములుగు, భద్రాచలం మాజీ ఎంఎల్ఏ పొదెం వీరయ్య బుధవారం యాలం నర్సింహరావు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రైతు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుది కుటుంబానికి పది వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదెం వీరయ్య బంధు మిత్రులు కుడుముల లక్ష్మినారాయణ, తాటి కృష్ణ, కోరెం నర్సింహులు, కొమరం రాంమూర్తి , చిట్టిమల్ల సమ్మయ్య, ముకుందం, పూజారి శ్రీనివాస్, అమిలి చంద్రం, గుడివాడ శ్రీహరి, ముగులుట్ల సత్యనారాయణ, అల్లె జనార్ధన్, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన కల్పించాలి

- మండల తహసీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు



**భూపాలపల్లి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లతో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలపై రూపొందించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహణకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ప్రతి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అవగాహన సదస్సులకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చేలా గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో పని చేసే ప్రతి ఉద్యోగికి ఈ నూతన చట్టంపై సమగ్రమైన, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు, వారికి చట్టం యొక్క నిబంధనలు, ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో భూ భారతి హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి ప్రజలకు సహాయతను అందచేయాలని ఆదేశించారు. గతంలో ఉన్న ధరణి స్థానంలో ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన భూ భారతి చట్టం యొక్క విధి విధానాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. భూ భారతి చట్టంపై ప్రజల యొక్క స్పందన సేకరించాలని అన్నారు. అవగాహన సదస్సులలో నూతన చట్టం ఏ విదంగా అమలు జరుగుతుంది, చట్టం యొక్క ప్రధాన లక్ష్యం ప్రజలకు తెలియచేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిష్పక్షపాతంగా భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుతో పాటు శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో జరుగుతుందని, విధుల నుండి తొలగించడం కూడా ఉంటుందని, చాలా జాగ్రత్తగా చట్టం ప్రకారం సేవలు అందించాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహణపై మండల స్థాయిలో అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమాలు విజయవంతానికి కృషి చేయాలని తెలిపారు.

అనంతరం భూ భారతి చట్టం ... రైతుల చుట్టం అనే నాలుగు పేజీలతో కూడిన పుస్తకాన్ని తహసీల్దార్లకు అందచేశారు. అంతకు ముందు భూ భారతి చట్టం యొక్క విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు సాగునీరు విడుదల



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** జూరాల నుంచి పంట పొలాలకు సాగునీరు విడుదల చేయకుంటే ఈ నెల 17న రైతులతో కలిసి దీక్ష చేస్తానని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రకటించడంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం హుటాహుటిన నీటిని విడుదల చేశారు. వివరాల్లోకి వెళితే.. జూరాల ఎడమ కాలువ నుంచి సాగునీరు విడుదల కాకపోవడంతో.. దాదాపుగా 65 వేల ఎకరాలలో సాగు చేసినా పంట పొలాలు ఎండిపోయే పరిస్థితికి ఏర్పడింది. మంగళవారం జూరాల వద్ద రైతులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించినా అధికారులు స్పందించకపోవడంతో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ రాచాల యుగంధర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన బుధవారం జూరాలకు చేరుకొని రైతులతో మాట్లాడి ఆత్మకూరు రోడ్డు భవనాల అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు. వర్షాలు పుష్కలంగా కురిశాయి, వరదలు పెద్ద ఎత్తున వచ్చాయి.. నీటిని చెరువులు, కుంటలలో నిలువ చేసుకోవడంలో ఎక్కడ పొరపాట్లు జరిగాయి..? రైతులు ఆందోళన చేస్తుంటే ఈ ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారు అంటూ యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి, ఎమ్మెల్యేలు కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడితే జూరాలకు నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయడానికి అంగీకరించారని మీడియాకు చెప్పారు. కానీ ఇప్పటివరకు కర్ణాటక ప్రభుత్వం కేవలం ఒక టీఎంసీ నీటిని విడుదల చేయగా.. జూరాలకు చేరింది అర టీఎంసీ మాత్రమే అని యుగంధర్ గౌడ్ తెలిపారు. పంట చేతికి వచ్చే సమయంలో సాగునీరు అందక రైతులు ఆందోళన చేస్తుంటే., ప్రజా ప్రతినిధులు సంబరాలు జరుపుకుంటూ, పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. బుదవారం సాయంత్రం వరకు జూరాల నుంచి సాగునీటిని విడుదల చేయకుంటే ఈనెల 17న జూరాల వద్ద రైతులతో కలిసి దీక్ష చేపడతానని, నీటిని వదిలేవరకు అక్కడే కూర్చుంటానని ఆయన హెచ్చరించారు. రాచాల యుగంధర్ గౌడ్ ప్రకటనతో స్పందించిన ఎమ్మెల్యే, అధికారులు హుటాహుటిన జూరాల చేరుకుని నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మ్యాదరి రాజు, రైతులు విజయ్, శ్రీను, తిరుపతయ్య, వెంకటయ్య, గుంటిపల్లి రాములు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ముఠా గుట్టురట్టు



- వివరాలు వెల్లడించిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు

**భూపాలపల్లి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** అక్రమ వ్యసనాలకు బానిసలుగా మారి, జల్సాలే ధ్యేయంగా అక్రమంగా గంజాయిని సరఫరా చేస్తున్న ముఠాను మంగళవారం సాయంత్రం గణపురం పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. బుధవారం భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు ప్రెస్ మీట్ లో తెలిపిన కథనం ప్రకారం కేసు వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం 05.00 గంటలకు గంజాయి రవాణా గురించి నమ్మదగిన సమాచారం మేరకు భూపాలపల్లి డిఎస్పి, ఏ. సంపత్ రావు ఆదేశాల మేరకు చిట్యాల సిఐ మల్లేశ్ పర్యవేక్షణలో ఎస్ఐ అశోక్ తన సిబ్బందితో కలిసి రవినగర్ గ్రామ శివారులో గల మంగలోని కుంట మత్తడి వద్ద మాటు వేసి ఉండగా ముగ్గురు వ్యక్తులు రూ.5,60, 500/- (1 కేజీ 50,000) విలువ గల 11 కిలోల 210 గ్రాముల నిషేదింపబడిన ఎండు గంజాయి ఒక సంచిలో పట్టుకొని ఉండగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. పైన పేర్కొన్న వ్యక్తులు సంపాదించే డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో గత కొద్ది రోజులుగా వీరు అక్రమంగా ఒరిస్సా రాష్ట్రం లోని కొండ ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర తక్కువ ధరకు తెచ్చి భూపాలపల్లి, ఘనపురం మండల పరిసర ప్రాంతాల్లో అమ్ముతున్నారని తెలిపారు. పట్టుబడిన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని గుర్రంపేట గ్రామానికి చెందిన ఆరెల్లి అఖిల్ ( గతంలో హన్మకొండ పోలీసు స్టేషన్ లో గంజాయి కేసులో నేరస్తుడు), చెల్పూర్ గ్రామానికి చెందిన ఆముదాల కార్తీక్, వరంగల్ జిల్లా వరికోలు గ్రామానికి చెందినముస్కే రోహిత్ లు ఉండగా వీరిని విచారించి కేసు నమోదు చేసి కోర్టులో హాజరపరిచినట్లు డిఎస్పి తెలిపారు. ఈ సంధర్భంగా భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు మాట్లాడుతూ గంజాయి నియంత్రణకు ప్రజలు సహకరించాలని, పూర్తి స్థాయిలో నియంత్రించుటకు పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని, గంజాయి కి సంబంధించిన ఈ సమాచారం ఉన్నా డయల్-100 ద్వారా గాని స్థానిక పోలీసు అధికారికి చేరవేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి 11 కిలోల 210 గ్రాముల పట్టుకోవడంలో ఉత్తమ విధులు నిర్వహించిన చిట్యాల సీఐ మల్లేశ్, సిసిఎస్ సిఐ వెంకటేశ్వర్లు, ఘనపురం (ము) ఎస్ ఐ అశోక్, సిసిఎస్ ఎస్ఐ భాస్కర్ రావు, సిబ్బంది శ్రీనివాస్, అశోక్, క్రాంతి, నేతాజీలను డీఎస్పీ సంపత్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

## లంబాడీలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి

- లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో 35 లక్షల జనాభా కలిగిన లంబాడి తెగలకు దామాస ప్రకారం రెండు మంత్రి పదవులు ఇవ్వాలని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. బుధవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అజ్మీర ఫూల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గంలో లంబాడీలకు చోటు కల్పించకుండా నిర్లక్ష్యం చేసి లంబాడి జాతి ఆత్మగౌరవం పైన దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం అన్యాయమని అన్నారు. ఈ ఎన్నికల్లో ఉత్తర తెలంగాణ దక్షిణ తెలంగాణలో గిరిజనులు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని ఓట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివిన గిరిజన నిరుద్యోగులు తమ తల్లిదండ్రులను పోషించలేని పరిస్థితులు ఉన్నారని వారి కోసం గిరిజన డిఎస్సీ ప్రకటించి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయ వృత్తిలో పాశం సంజీవ రెడ్డి సేవలు ఎనలేనివి



**మహాముత్తారం, ఏప్రిల్ 16, (నినాదం న్యూస్):** ఉపాధ్యాయ వృత్తిలో పాశం సంజీవ రెడ్డి సేవలు ఎనలేనివని డిటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. లింగా రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారిగా పనిచేస్తున్న పాశం సంజీవ రెడ్డి రజితదేవి పదవీ విరమణ అభినందన సన్మానసభ బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన లింగా రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదన్నారు. ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు. సుమారు 36 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత వారికి దక్కుతుందని అన్నారు. మండల విద్యాధికారిగా, నోడల్ అధికారిగా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సమర్థ వంతంగా చేసి విద్యా రంగంలో మండలాన్ని ముందంజలో నిలిపారని అన్నారు. ఆత్మీయ అతిథి డెమాక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంగాధర్ మాట్లాడుతూ సేవా భావమే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం సంజీవ రెడ్డి ఎన్నో సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయలన్నారు. డి టి ఎఫ్ సంఘం లో అంకితభావం గల కార్యకర్తగా వివిధ పదవుల్లో పనిచేస్తూ సంఘం బలోపేతానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. కార్యక్రమానికి సంజీవ రెడ్డి బంధుమిత్రులు ఉపాధ్యాయ మిత్రులు పెద్ద ఎత్తున హాజరై వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలువేరు అశోక్, ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రేగూరు సుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్, డి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు రామ్ మనోహర్, సోమయ్య, ప్రభాకర్ ఆయా మండలాల ఎం ఈ ఓ లు దేవ నాయక్, లక్షణ్ బాబు, ప్రకాష్, వెంకట్ రాజం, సి ఎం ఓ రమేష్, ఏ ఎం ఓ లక్ష్మణ్, రఘుపతి రెడ్డి, ఆరే రాకేష్ రెడ్డి, బుచ్చి రాములు, అశోక్, విజయ్ పాల్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, భూమి రెడ్డి, కృష్ణ ఉపాధ్యాయులు అనిల్ నాయక్, సకారం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకల, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, గీత రెడ్డి, విద్యా సాగర్ రెడ్డి, ఉమా రెడ్డి, సింధుజ, కార్తీక్ రెడ్డి, పిట్ట రాజి రెడ్డి, మానెమ్మ, లెక్కల,రవీంద్ర రెడ్డి, సునీత బంధువులు రామా దేవి తదితరులు హాజరైనారు సుమారు 700 మంది వరకు ఉపాధ్యాయులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాకారులకు సన్మానం



**నేరేడుచర్ల, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** ఆర్ట్స్ కళకారుల దినోత్సవం సందర్భంగా బుధవారం వాసవి క్లబ్ జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్ అధ్వర్యంలో ఆర్ట్ కళాకారులైన నరసింహారావు,చందు,సురేశ్,భరత్ లను శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్ మాట్లాడుతూ...ఆర్ట్స్ కళాకారులలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కనువిందు చేసే కళా నైపుణ్యం సామాజిక మార్పుకు అవసరమన్నారు. సన్మానం పొందిన ఆర్ట్ కళాకారులు మాట్లాడుతూ..నేరేడుచర్ల ఆర్ట్ కళకారులను వాసవి క్లబ్ గుర్తించి సన్మానించటం గర్వంగా ఉందన్నారు. ఈ సన్మానంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు వూటుకూరి నటరాజు,వుప్పల పుల్లయ్య,చెరకు రాము, లక్ష్మణ్,ప్రసాద్,వెంకటనర్సయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని, దళారులను ఆశ్రయించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు రమేష్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, బాల్ చంద్రయ్య, సాక వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్, సత్య రెడ్డి, అమ్మపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గట్టు యాదవ్, బాలు, మహిళా సమాఖ్య అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే కార్పొరేషన్ లక్ష్యం

## ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**నాచారం, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన దాసోజు శ్రవణ్ కుమార్ ఈ రోజు శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు,మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్‌కుమార్‌కి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## "వికసిత్ భారత్" దిశగా మోడీ ప్రయాణం అమోఘం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కేంద్రంలో వేగవంతమైన సంస్కరణలతో కాలానుగుణంగా అవసరమైన చట్టాలు రూపొందిస్తూ, ప్రపంచంలో భారత్ ను ప్రబలమైన ఆర్థిక శక్తిగా నిలపడానికి కృషి చేస్తున్నారని కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ అన్నారు. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడోసారి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం దేశ రాజకీయాల్లో, అభివృద్ధిలో పరావర్తన కొత్త శకానికి నాంది పలికే ప్రక్రిలో భాగంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు గావ్ చలో బస్తి చలో కార్యక్రమాన్ని రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లింగంపల్లి డివిజన్, ఆల్విన్ కాలనీ డివిజన్లో స్థానికంగా ఉన్నటువంటి ఆలయాల శుభ్రత, బస్తీ దవఖానలో ఉన్నటువంటి అసౌకర్యాలు, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు, స్మశానవాటికలు సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యలను అధికారుల దృష్టికి, రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం బూత్ అధ్యక్షుల ఇంటివద్ద భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించి, స్థానిక దళిత నాయకుని ఇంట్లో భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో గత పది సంవత్సరాలలో "వికసిత్ భారత్" దిశగా దేశ ప్రయాణం అమోఘమని తెలుపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ కేంద్రం తీసుకున్న వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు, వక్ఫ్ బోర్డ్ సవరణ, జీరో టాక్స్ పరిమితిని 12 లక్షల వరకు పన్ను చెల్లింపు దారులకు ఉపశయనం కల్పించడం వంటి దేశ సామాజిక సమీకరణాలను ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమ ఇన్చార్జులు మణిభూషణ్, శాంతిభూషణ్, నర్సింగ్ యాదవ్, నర్సింగ్ రావు, వెంకటస్వామి రెడ్డి, సీనియర్ నాయకులు రామరాజు, కేశవరావు, నరేందర్ రెడ్డి నరసింహ చారి, కుమార్ యాదవ్, కమలాకర్ రెడ్డి రమేష్, రామ్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, రాయల్, గోవింద్, రాజు, సందీప్ గౌడ్, సురేష్ , ఎస్ కే చాంద్, అనిత, స్రవంతి, జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

### దాసోజు శ్రవణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన సాయిజెన్ శేఖర్



**నాచారం, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్ కు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారుడు దాసోజు శ్రవణ్ తెలంగాణ జాతిపిత గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదాలతో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా వారిని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

## కీసర సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో డాక్యుమెంట్ రైటర్ల నిరసన

- ప్రభుత్వం మా పొట్ట కొట్టొద్దని ఆవేదన వ్యక్తం చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు



**కీసర ప్రతినిధి, ఏప్రిల్ 16, (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా, కీసర మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్లో డాక్యుమెంట్ రైటర్లు నిరసన దీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా పాత పద్ధతి ముద్దు, కొత్త పద్ధతి వద్దంటూ డాక్యుమెంట్ రైటర్ల ఐక్యత వర్ధిల్లాలని అంటూ నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇక రిజిస్ట్రేషన్ పద్ధతిని మార్చి స్లాట్ బుకింగ్ సిస్టంని ప్రవేశపెడుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 144 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న దాదాపు 30 వేలమంది డాక్యుమెంట్ రైటర్లు రోడ్డున పడతామని, ఈ స్లాట్ బుకింగ్ పద్ధతిని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కీసర సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు ప్లకార్డ్, పోస్టర్లు పట్టుకొని కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డాక్యుమెంట్ రైటర్లు 30 సంవత్సరాల నుంచి డాక్యుమెంట్ చేసుకుంటూ బతుకుతున్నామని, మా పొట్ట కొట్టదని లైసెన్ సిస్టం ఏర్పాటు చేసి లైసెన్సులు ఇచ్చి డాక్యుమెంట్ చేయాలని, ప్రభుత్వానికి విన్నవించుకున్నారు, లేనిచో డాక్యుమెంట్ రైటర్లు గత ప్రభుత్వంలో చేసినట్టే మహా ధర్నాకు దిగి మా హక్కులని మేము సాధించుకుంటామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని తెలిపారు. వాళ్ల వినతులను సబ్ రిజిస్టర్‌కి వినతిపత్రంలో పేర్కొనడం జరిగిందని తెలిపారు.

### ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఏఐవైఎఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్



**మహేశ్వరం, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** జిల్లా వ్యాప్తంగా కమర్షియల్ భవనాల్లో 45 పైగా ప్రవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాలలు కొనసాగుతున్నాయి. విద్యార్థుల వద్ద రూ. 50వేల నుంచి రూ.2లక్షలకు పైగా ఫీజుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. కమర్షియల్ భవనాల్లో జూనియర్ కళాశాలలే ఉండొద్దని చట్టాలు చెబుతున్నా.. అనుమతులు ఇవ్వడంలో ఇంటర్ బోర్డు చొరవ చూపడం సరికాదు. చట్టాల గురించి పట్టించుకోని ఇంటర్ బోర్డు ప్రయివేటు కార్పొరేటు జూనియర్ కళాశాల యజమాన్యాలకు ఇంటర్మీడియట్ అధికారులు చుట్టం మారుతున్నది. కమర్షియల్ భవనాల్లో నడిపించే జూనియర్ కళాశాలలకు ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకారం ఎలాంటి గుర్తింపు లేని కళాశాలలుగా గుర్తించొచ్చు. కానీ గుర్తింపు లేని కళాశాల్లో కూడా గుర్తింపు ఉన్నట్టుగా అధికారులు క్రియేట్ చేసి నడిపించడం దుర్మార్గం. ఇంటర్మీడియట్ బోర్డు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లా ఇంటర్మీడియట్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

- జెఎంసీ కమిషనర్ ఎన్.వసంత

**జవహర్‌నగర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** ప్రజల, బాటసారుల, దాహార్తిని తీర్చడమే మున్సిపల్ కార్పొరేషన్ లక్ష్యమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం వెలుపల బస్ స్టాప్ దగ్గర మండుతున్న ఎండల దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ వసంత తెలిపారు. బాలాజీ నగర్ లోని ప్రయాణికులు, బాటసారులు ఎక్కువగా సంచరించే ప్రాంతమైన మున్సిపల్ కార్యాలయం పక్కన బాటసారుల దాహార్తిని తీర్చే విధంగా మున్సిపల్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఇదే స్ఫూర్తితో డివిజన్కు ఒకటి చొప్పున దాతలు, స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని



పిలుపునిచ్చారు. మానవసేవే మాధవసేవ అని మానవులకు అన్నదానం తో పాటు జలదానం కూడా చేయాలని తెలిపారు. అనంతరం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ డిఈ మాధవాచారి, మున్సిపల్ ఆర్వో వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెమికల్ కంపెనీల పొగతో ఉక్కిరిబిక్కిరి

- భూగర్భజలాలు కలుషితమై దుర్వాసన వెదజల్లుతున్నాయి
- చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారి ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిది బౌరంపేట్, దుండిగల్, తండా 1, తండా 2, గాగిల్లాపూర్, డి పోచంపల్లి, మల్లంపేట్ గ్రామాలు గతంలో మారుమూల గ్రామాలుగా ఉండేవి. అడవి, వ్యసాయం అధికంగా ఉండేది. అప్పుడు హైదరాబాద్, జనావాసాలకు దూరంగ మెదక్ బోర్డర్‌లో కంపెనీలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం బౌరంపేట్,దుండిగల్, తండా 1,తండా 2,గాగిల్లాపూర్,డి పోచంపల్లి, మల్లంపేట్ గ్రామాలు ప్రస్తుతం జిహెచ్ఎంసిలో విలీనం చేయడం జరిగింది. ప్రస్తుతం ఈ గ్రామాల పరిధిలో అధికంగా కాలనీలు,గేటెడ్ కమ్యూనిటీలు ఇంటర్నేషనల్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్ పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఔటర్ రింగ్‌రోడ్ ఎగ్జిట్లు వల్ల అధిక జనాభా నిత్యం తిరుగుతున్నారు. కెమికల్ కంపెనీలు వదిలే



పొగవల్ల ప్రజలు తీవ్ర ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. చర్చి గాగిల్లాపూర్ ఏరియాలో భూగర్భ జలాలు మొత్తం వ్యర్థ రసాయనాలతో కలుషితమై దుర్వసన వస్తున్నాయి. తాగడానికి కాదుకదా స్నానానికి కూడా పనికిరావడం లేదు. ఈ నీటిని వినియోగించడం వలన చర్మ వ్యాధులు వ్యాపించి అలర్జీ వస్తుంది. ప్రైవేట్ భూములలో ప్లాస్టిక్ గోదాంలు ఏర్పాట్లు చేసి అర్ధరాత్రి వేలలో వ్యర్థ రసాయన పదార్థాలను తగలబెట్టడం జరుగుతుంది. వీటిపైన చర్యలు తీసుకొని పర్యావరణాన్ని కాపాడాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారికి ఫిర్యాదు చేశారు.

## ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం సీఎంఆర్ఎఫ్



- పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదు కుంటున్నదని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి మహంకాళి నగర్ కాలనీకి చెందిన మడపతి దివ్యకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2,75,000 ఆర్థిక సహాయానికి సంబందించిన ఎల్.ఓ.సి మంజూరి పత్రాన్ని బుధవారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. అనంతరం బాధితుల కుటుంబ సభ్యులు వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- టియుసిఐ ఐక్య కార్యాచరణ రౌండ్‌టేబుల్ సమావేశ తీర్మానం

**జవహర్‌నగర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రోగ్రెసివ్ (టి యు సి ఐ)రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ అధ్యక్షతన హైదరాబాద్ లోని విద్యానగర్ మార్క్స్ భవన్లో బుధవారం ఆటో మోటార్ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో పలు సంఘాల నేతలు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా టి యూసిఐ రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రవీణ్ మాట్లాడుతూ మోడీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని సెంట్రల్ మోటార్ వెహికల్ యాక్ట్ చట్టం (2019) రద్దు చేయాలని మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 25 లేక 26వ తేదీల్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహించాలని మే మొదటి వారంలో రాష్ట్రవ్యాప్త



వాహన ర్యాలీలు నిర్వహించాలని మే 20వ తేదీన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్ అశోక్, సిఐటియు నాయకులు పి శ్రీకాంత్, ఐ ఎన్ టి యు రాష్ట్ర నాయకులు పి రామకృష్ణారెడ్డి, ఐ ఎఫ్ టి యు కే మంగ్ల బి ఆర్ టి యు నాయకులు సిహెచ్ బాల నర్సింహ, టీజీ ఎఫ్ డబ్ల్యూ డి ఏ కొండ్రరెడ్డి, టీఎస్ డిఏ నాయకులు అంజి ,టి ఆర్ సి పి టి యు నాయకులు సతీష్ కుమార్, ఎస్ రవీందర్, రామకృష్ణ, మహేష్, అజయ్ బాబు, ఎల్ కొండల్, సిహెచ్ జంగయ్య, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ కాదు.. సింగరేణి కాలనీ

- చెత్తాచెదారంతో నిండినా పట్టించుకోని బల్దియా అధికారులు, ప్రజా పాలకులు

**మహేశ్వరం, ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్):** ప్రజలకు పరిశుభ్రత పరిరక్షణ స్వచ్ఛ భారత్ అన్ని ప్రదేశాలలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రతి చెత్త బండికి ఉచితంగా అందించడం జరిగింది కానీ ఇంటింటికి రూ.150 వసులు చేస్తున్నారు. హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీ డంపింగ్ యార్డు లను తలపిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎలాంటి సమస్య తల్లితకుండా చూడవలసిన బాధ్యత జిహెచ్ఎంసి అధికారులదని పలు సూచనలు సలహాలు వినిపిస్తూనే ఉన్నాయి కానీ పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో చెత్తా చెదారంతో కంపుకొడుతున్నాయి. జీహెచ్ఎంసీ సైదాబాద్ సంతోష్ నగర్ చంపాపేట్ మాదన్నపేట్ ఐ ఎస్ సదన్ డివిజన్ సింగరేణి కాలనీ పరిధిలోని ప్రధాన రహదా రిలో ప్రత్యేక హోదా అధికారులు నిత్యం జిహెచ్ఎంసి అధికారులు కార్మికులు సిబ్బంది తదితరులు ఈ మార్గంలోనే వెళ్తుంటారు. బల్దియాకు చెందిన ఈ పార్కులో భారీ వెదురు వృక్షాలతో పాటు యూకలిప్టస్ చెట్లు ఉన్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో పలు కాలనీలో డివిజన్లు పేరుకుపోయిన చెత్తచెదారం అంతేకాకుండా సమీపంలోని దుకాణదారులతో పాటు పారిశుధ్య సిబ్బంది చెత్తాచెదారాన్ని తీసుకువచ్చి రోడ్డుపై వేయడం ప్రారంభించారు. పక్కనున్న భవ నాల డ్రైనేజీ నీరు పార్కులోకి వదిలిపెడుతుం డడంతో మురుగు గంట ఏర్పడింది. దాంతో సింగరేణి కాలనీ డంపింగ్ యార్డ్ను తల పిస్తోంది. తీవ్రమైన దుర్వాసనలతో పాటు దోమలకు నిలయంగా మారింది.



**కన్నెత్తి చూడని అధికారులు**

జీహెచ్ఎంసీ విభాగం అధికారులు సిబ్బందులు సింగరేణి కాలనీ వైపు కన్నెత్తి చూడటంలేదని, చెత్తను శుభ్రం చేయాల్సిన శానిటేషన్ విభాగం సైతం ఏ మాత్రం పట్టిం చుకోవడంలేదని సమీప కాలనీలవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే రహదారిపై వెళ్తున్నా ప్రజా ప్రతినిధులు, ప్రజా పాలకులు, జిహెచ్ఎంసి అధికారులకు చీమకుట్టినట్లయినా లేదంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పెద్ద పెద్ద పైపర్లు కేవలం ఆడ్ కోసమే పనిచేస్తున్నాయని ఎక్కడైతే డబ్బులు ఇస్తారు అక్కడ మాత్రమే న్యూస్ రాస్తారు ఆ ప్రజా పాలన అధికారులు వారికి మాత్రమే, నిరుపేదలకు పాటింపకుండా కేవలం అధికారులు ప్రజాపాలకులు డబ్బు ఇస్తేనే వాళ్ళ న్యూస్ వస్తున్నాయి నిరుపేదల సంగతి ఏమయ్యా అని ఆవేదనం వ్యక్తం చేశారు. సింగరేణి కాలనీ నిర్వహణపై దృష్టి సారించాలని సిపిఐ ఐ ఎస్ సదన్ డివిజన్ సెక్రెటరీ షేక్ మొహమ్మద్ కోరుతున్నారు.

## వర్షానికి పలు ప్రాంతాలు జలమయం

**మహేశ్వరం, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** అకాల వర్షం ఒక్కసారిగా పడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మధ్యాహ్నం సుమారు అరగంట పాటు కురుసిన వర్షానికి మలక్ పేట, యాకుత్ పుర నియోజక వర్గాల్లో పలు డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయ మయ్యాయి. రోడ్లపై, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వరద నీటిని జీహెచ్ఎంసీ సిబ్బంది రంగంలోకి దిగి తొలగించారు. అక్బర్ బాగ్ అక్షయ టిఫిన్ సెంటర్ వద్ద, శంకేశ్వర బజార్, ఖాజాబాయ్, సింగరేణి కాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్లపై నీళ్లు నిలవడంతో వాహనదారులకు కొంత సేపు ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది రంగంలోకి దిగి వరద నీటిని తొలగించ డంతో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.



### టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్‌లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈ.డి కార్యాలయం ముందు చేపట్టిన ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గార్లతో కలిసి పాల్గొన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రత్యేకపూజలో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** మాగనూరు మండలం అమ్మపల్లి గ్రామంలో వెంకటప్ప సాయిబన్న గారి ఎల్లమ్మ బండారు ఉత్సవాల్లో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది హనుమంతరావు, బద్దేపల్లి భీమ్ రావు, జెక్కా మోహన్ రెడ్డి, యాది రెడ్డి, రామాచారి, భరత్ కుమార్, పాండు రాజ్, అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### సింగరేణి కాలనీని సందర్శించిన రాష్ట్ర చైర్మన్



**మహేశ్వరం, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీలో సందర్శించిన భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఎంపీటీసీ పి. జోజి, కమిటీ సభ్యులు బి. డేవిడ్, సైదాబాద్ పీస్ కమిటీ సభ్యులు రామావత్ రవి నాయక్ స్థానిక నాయకులతో కలిసి స్వల్ప అగ్నిప్రమాదం జరిగిన కుటుంబ సభ్యుల విస్లావత్ మంజుల భర్త రమేష్‌కు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాధితులకు నష్టపరిహారం ఇప్పించడం తోటి వాళ్లకు శాశ్వతమైనటువంటి ఇల్లు కూడా సాంక్షన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కట్టుబట్టతో బయటకు వెళ్లిన కుటుంబ సభ్యులకు తినడానికి తిండి లేకుండా పిల్లలకు చదువులకు బుక్కులో బ్యాగులు అన్ని కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కుటుంబ సభ్యులకు అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని విన్నవించారు.

### మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- 16 నుండి 18 వరకు ఉత్సవాలు నిర్వహణ



**అల్వాల్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** అఖిలాండ కోటి బ్రహ్మాండర్ నాయకుడైన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి స్వస్తిశ్రీ చంద్రమాన విశ్వ వసు నామ స్వామివారికి నవమ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమైనట్లు ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి వెల్లడించారు. ఈరోజు నుండి ఈనెల 18 వరకు మూడు రోజులు పాటు ఇట్టి ఉత్సవాలు జరుగుతాయి అన్నారు. ప్రపంచంలోనే అరుదైన మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానం కానాజిగూడలో స్వామివారికి పెందల కడనే సుప్రభాత సేవ ,విశేష అభిషేకం, కలశ స్థాపన యాగశాల ప్రవేశము, పుణ్యాహవాచనం, అంకురార్పర ,అగ్ని ప్రతిష్టాపన వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో లక్ష్మీ గణపతి, కుబేర ,నరసింహ, భూ సూక్త హోమాలు నిర్వహించామన్నారు. బ్రహ్మోత్సవ హోమాలలో పాల్గొనే భక్తులచే కుంకుమార్చనలు చేయించారు. తదనంతరం అన్న ప్రసాద వితరణ గా వించారు.

# హుజురాబాద్‌లో ఘనంగా పోషణ జాతర

### మహిళల సీమంతం వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి





**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధి లోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హుజురాబాద్ ఆధ్వర్యంలో హుజురాబాద్ లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పోషణ జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. పోషణ జాతరలో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసిన పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, చేతుల పరిశుభ్రత, మిషన్ భగీరథ నీటి ప్రాధాన్యత ప్రయోగం పటీవి పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య ను పూర్తిచేసిన చిన్నారులకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లు అందజేశారు. అంగన్వాడీ చిన్నారులు, పాఠశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన కూరగాయల సంతను పరిశీలించి వారి నుండి కూరగాయలను కొనుగోలు చేశారు.

**సీమంతాలు, అన్నప్రాసన**

పోషణ పక్షంలో భాగంగా పోషణ జాతరను పరిశీలించిన అనంతరం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజ రయ్యారు. 25 మంది గర్భిణీలకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ్ పక్షాల్లో భాగంగా ఈనెల 22 వరకు పౌష్టికాహార ప్రాధాన్యత తెలిపే కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, మెప్మా పిడి వేణు మాధవ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ చందు, తహ సిల్దార్ కనకయ్య, ఎంపీడీఓ సునీత, సిడిపిఓ సుగుణ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, సూ పర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ



**కరీంనగర్, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటా రని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ అన్నారు. బుధవారం రోజున కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు కోతి రాంపూర్, కట్టరాంపూర్ సెక్టార్‌లోని త్రివేణి గోదావరి , ఆదర్శ ధరణి ఐసిడిఎస్ , మెప్మా ల ఆధ్వర్యంలో పోషన్ పక్వాడా ప్రోగ్రాంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ, పోషన్ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అం గన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధునిక కాలంలో రసాయనిక ఎరువుల వినియోగంతో పండించిన పంటల వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు . అం దువల్ల ఊర్లో ఇంటి వద్ద పండించిన కూరగాయలను తల్లులు , గర్భి ణీలకు అందించాలని సూచిం చారు. ఆహారపు అలవాట్ల గురించి ఇంటింటికి వెళ్లి అవగాహన పెంచా లని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తులు బరువులు పరీక్షించి అవసరమైన పౌష్టికా హారాన్ని అందించాలని కోరారు. పిల్లల వయసుకు తగినబరువు,ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌ ష్టికాహారాన్ని గర్భిణీలు బాలిం తలు పిల్లలకు పోషణ విలువలతో కూడిన ఆహారం బాలామృతం ఎంతో ఉపయోగపడుతుందని తెలియ జేశారు. అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని , పుట్టిన గంటలోపు ముర్రు పాలు పిల్లలకు తాగిం చాలన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించివివరించారు. పిల్లల్ని వీలైనంతవరకు ఫోన్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని, వాటి వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, బిసి సతీష్ ,మెప్మా సీఈవో అంజలి, బిజెపి ఈస్ట్ జోన్ జనరల్ సెక్రెటరీ మాసం గణేష్ , ఆర్ పి రమాదేవి అంగన్వాడి టీచర్లు, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కమిషనర్ గౌస్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** కరీంనగర్‌లో శాంతిభద్రతల విషయంలో అహర్నిశలు కృషి చేస్తూ, సమా జానికి దిక్సూచిగా నిలుస్తున్న పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం,ను స్థానిక కరీంనగర్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూ ర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి .

## గాంధీ కుటుంబంపై బిజెపి ప్రతీకార చర్యలకు పాల్పడుతుంది


- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసు లో చార్జ్ షీట్ లో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లు నమోదు చేసి బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నేడు జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఇన్కమ్ టాక్స్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తో పాటు, ఇతర ముఖ్య నేతలు హాజరై బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ, ఈ దేశం కోసం దేశ స్వాతంత్రం కోసం తమ ఆస్తులను ప్రాణాలను త్యాగం చేసిన గాంధీ కుటుంబంపై బీజేపీ ప్రతికార చర్యలకు పాల్పడుతోంది.

బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టిన నాటినుండి కాంగ్రెస్ పార్టీపై దాడులు కొన సాగుతున్నాయి, దేశవ్యాప్తంగా కార్యకర్తల, అభిమానుల విరాళాలతో నడిపించిన నేషనల్ హెరాల్డ్ పత్రికకు అక్రమ ఆస్తులను అంటగడుతూ కుట్ర పూరితంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలైన సోనియా రాహుల్ గాంధీ లపై కేసులు పెడుతున్నారు. కాంగ్రెస్ పార్టీపై 2014 నుండి బిజెపి నేత సుబ్రమణ్య స్వామి ఫిర్యాదుల నుండి మొదలైన కుట్ర కుతంత్రాలు 11 సంవత్స రాలుగా కొనసాగుతున్నాయి. మా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై బురద జల్లడానికి కుట్రలో భాగంగా పథకం ప్రకారం నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసు చార్జి షీట్‌లో సోనియా రాహుల్ గాంధీ పై కేసు నమోదు చేశారు, గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ అక్రమాలకు పాల్పడ్డాని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, వైద్యుల అంజన్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, బానోతు శ్రవణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, సమద్ నవాబ్, మల్యాల సుజిత్ కుమార్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్నా సింగ్, బొబ్బిలి విక్టర్, నిహాల్, వంగల విద్యా సాగర్, కర్ర రాజశేఖర్, చర్ల పద్మ, ఎస్ఏ మోసిన్, కుర్ర పోచయ్య, దిండిగాల మధు, గుడిపాటి రమణ రెడ్డి, పెంచాల కిషన్ రావు, ఇరుముల్ల మల్లేశం, మాదాసు శ్రీనివాస్, మూల జైపాల్, సలీముద్దీన్, మేకల నరసయ్య, ఉమాపతి,పెద్ది గారి తిరుపతి, బొమ్మ రాతి సాయి కృష్ణ, కోడూరు రవీందర్ గౌడ్ ముక్కా భాస్కర్, నెల్లి నరేష్, కమరుద్దీన్, పొన్నం మధు, హస్త పురం తిరుమల, ములకల కవిత, అనారాసు కుమార్, తంగేళ్ల కిరణ్, శ్రీగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి. బుధవారం హుజరాబాద్ నియోజకవర్గం లో జరిగిన పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. జమ్మికుంట పట్టణంలోని స్వాతి గార్డెన్ లో జరిగిన హుజరాబాద్ మండలం చెల్పూరు గ్రామానికి చెందిన అప్పని రవీందర్ శ్రీలత దంపతుల కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇందిరానగర్ లో గల దినేష్ కన్వెన్షన్ హాల్లో జరిగిన జమ్మికుంట వార్త రూరల్ రిపోర్టర్ సదానందం గౌడ్ కుమారుడు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండా శ్రీనివాస్ హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాజీ కౌన్సిలర్ మద్ది లావణ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని పెట్రోల్ బంక్ సమీపంలో మరో రోడ్డు ప్రమాదం జరగడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం జమ్మికుంటలో రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మర్చిపోకముందే బుధవారం మరొక వ్యక్తి ద్విచక్ర వాహనం పై వస్తూ ట్రాక్టర్ ఢీకొని తీవ్ర గాయాలైన ఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది.

జమ్మికుంట పట్టణానికి చెందిన పెరుమళ్ళ సుధాకర్ కుటుంబ సభ్యుల వివాహ శుభకార్యానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన సూరి సురేష్ అనే వ్యక్తి చెందిన ట్రాక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సుధాకర్ను ఢీ కొట్టింది. దీంతో సుధాకర్ తీవ్రంగా గాయపడగా ప్రాథమిక చికిత్స కోసం ప్రవేటు ఆసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌కు తరలించారు. సుధాకర్ చిట్యాల మండలంలోని ఓ రైస్ మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్నాడు . ప్రమాదానికి కారణమైన డ్రైవర్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని పలు ప్రధాన వీధుల వద్ద ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ పోలీసు యంత్రాంగం సరిగా స్పందించకపోవడంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జితోపాటు గాంధీ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తాల వద్ద పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

## గురుకులాన్ని సందర్శించిన అంబేద్కర్ సంఘ నాయకులు



**కోరుట్ల ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్‌లో గల రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను అంబేద్కర్ సంఘ నాయకులు బుధవారం సందర్శించి పరిశీలించారు. గత రెండు రోజులుగా పాఠశాలలోని పలువురు విద్యార్థులు జ్వరాలతో బాధ పడుతూ ఆసుపత్రిలో చేరుతున్న సందర్భంగా వారు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాబును కలిసి జరిగిన పరిస్థితుల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాబు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ఐదుగురు విద్యార్థులకు జ్వరం వచ్చిందని, మరుసటి రోజు మరో అయిదురికి జ్వరం వచ్చినట్లు తెలిపారు. వీరిని ఆసుపత్రికి తీసుకెళ్తే పాఠశాలలో ఉన్న మిగతా విద్యార్థులకు కూడా పరీక్షలు చేశారని అందులో కొంతమందికి జ్వరం ఉన్నట్లు నిర్ధారణ అయితే ఆసుపత్రికి తీసుకువచ్చామన్నారు. ఇది కాస్త వైరల్ కావడంతో కొంత ఇబ్బంది కరమైన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలోని అందరు విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నారని ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. అనంతరం అంబేద్కర్ సంఘ నాయకులు మాట్లాడుతూ గురుకులాలలో పేద విద్యార్థుల విద్యను అభ్యసిస్తారని విద్యతోపాటు ఆరోగ్యం పై కూడా శ్రద్ధ చూపాలని కోరారు. ఒకరిద్దరికి ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే ఆసుపత్రిలో చూపించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు అనేక ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, పొట్ట లక్ష్మణ్, ఉయ్యాల శోభన్, బద్ది మురళీధర్, గురు మంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, బలిజ సంతోష్ కుమార్, అన్నం చిరంజీవి తదితరులు ఉన్నారు.

## విద్యను నమ్మిన యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుంది


### డా. కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** పౌర సమాజం ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కా రానికి ఉత్తమ సాధనం చదువు మాత్రమే అని, విద్యను నమ్మిన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దని ప్రముఖ రచయిత, కాలమిస్టు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు వాణినికేతన్ డిగ్రీ పిజీ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన కంప్యూటర్ శిక్షణ వ్యక్తిత్వ వికాస బోధన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాట్లాడుతూ క్రమశిక్షణ కలి గిన దిన చర్య, అకడెమిక్ ప్రతిభ, ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, శాస్త్రసాంకేతిక నైపు ణ్యాలు పొందిన యువతకు ఆకాశమే హద్దు అవుతుందని సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పర చుకొని వాటి సాకార దిశగా ధైర్యంగా ముందడుగు వేయాలని తెలిపారు. పేదరికం మనలో కక్షను పెంచాలని, పట్టుదలతో ఎదిగితే ఓటమి పారిపోతుందని, గెలుపు తలుపు తడుతుందని అన్నారు. సభాధ్యక్షత వహించిన సంస్థ చైర్మన్ దీపిక మాట్లాడుతూ, నేటి యువత డిజిటల్ వలయంలో చిక్కి భవిష్యత్తును నాశనం చేసుకుం టున్నారని, దీనికి విరుగుడుగా తమ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన యువతకు ఉచితంగా 45 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో వాణినికేతన్ డిగ్రీ పిజీ కళాశాల డైరెక్టర్ జి. వేణుగోపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ డి. వేణుగోపాల్ రెడ్డి, ఎంబిఏ డైరెక్టర్ రామారావు, బిఈడి కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ రావు, సమావేశ అనంతరం కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డిని లక్ష్మి దీపిక, యాజమాన్యం తగు రీతిలో సత్కరించారు.

## కాంగ్రెస్ బలం పెరుగుతుందనే సోనియా, రాహుల్ గాంధీలపై ఈడి వేధింపులు

- బీజేపీ అంటేనే ఈడి,మోడీ ,ఐటీ దాడులుగా పని చేస్తుంది
- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** ఎన్నికల తరువాత కాంగ్రెస్ బలం పెరుగుతుండడం, ప్రజల కోసం అనేక ఉద్యమాలు కార్యక్రమాలు చేస్తుండడంతో బీజేపీ మీద వ్యతిరేకత జరుగుతున్న సందర్భంలో మా అధినాయకత్వం అయిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ ను నేషనల్ హెరాల్డ్‌లో ఈడి పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని, నేషనల్ హెరాల్డ్ పై ఏమైనా ఉంటే చర్యలు తీసుకోవచ్చు కానీ వేధింపుల కొరకు మాత్రమే ఉపయోగించుకొని హర్రస్మెంట్ కోసమే ప్రభుత్వ విధానం నడుస్తుందన్నారు. నరేంద్ర మోదీకి ఇది మంచిది కాదని పార్లమెంట్ లో రాహుల్ గాంధీకి జవాబు చెప్పలేక దేశ వ్యాప్తంగా బీజేపీ వైఫల్యాల పట్ల కాంగ్రెస్ పోరాటాలు చేస్తుందని అన్నారు. మా పార్టీ ఇంకా రెట్టింపు ఉత్సాహంతో బీజేపీ వైఫల్యాల ప్రజా వ్యతిరేకత పై మా పోరాటాలు కొనసాగిస్తాం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వెంట దేశం మొత్తం ఉందన్నారు. ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాన్ని వేధిస్తే మంచిది కాదు

అంబేద్కర్‌కి దండ వేసి, నివాళులు అర్పించని పార్టీ ప్రముఖులు అంబేద్కర్ దగ్గర కు వస్తె రాజకీయం చేస్తే అంబేద్కర్ మీద ప్రేమ ఎంత ఉందో తెలుసున్నారు. అంబేద్కర్ జంకి వారసులు కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం రక్షించేది కాంగ్రెస్ పార్టీ, మేము రాజ్యాంగ రక్షణ కోసం మాట్లాడుతుంటే ఓర్వలేకనే మాట్లాడుతున్నారు.

## ఒలంపియాడ్లలో అల్ఫోర్స్ విద్యార్థులకు ప్రధమ స్థానం



**కరీంనగర్, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే వివిధ పోటీ పరీక్షలలో ముఖ్యంగా ఒలంపియాడ్లలో పాల్గొనే విధంగా ప్రోత్సాహం అందించాలని తద్వారా వారికి వివిధ అంశాలలో పట్టు వస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి వివిధ రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ పోటీలలో ప్రధమ ర్యాంకులు సాధించడంపట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే వివిధ సంస్థల వారు నిర్వహిస్తున్నట్టువంటి ప్రతిభా పాటవ పోటీలలో పాల్గొనే విధంగా వనరులను అందించాలని చెప్పారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థుల పోటీ తత్వాన్ని అలపర్చడంలో కృషి చేయాలని ఉపాధ్యాయులకు తోడ్పాటునందించి వారి పిల్లల సర్వతోముఖాభివృద్ధియే ప్రధాన ధ్యేయంగా ఉండాలని వారు కోరారు. ఒలంపియాడ్లలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించారని హర్షం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్ప గుచ్చాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంజి ఫుడ్ కోర్ట్‌లో కుళ్ళిన చికెన్, ఆహార పదార్థాలు

**- 5 వేలు జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు**






**చేవెళ్ల ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** కూలిపోయిన చికెన్ కోడి గుడ్లు ఫ్రిజ్లో నిల్వ ఉంచి కస్టమర్లకు వండి పెడుతన్న ఘటన చేవెళ్ల ఒక హోటల్ నిర్వహకుడు అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఈ ఘటన చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రం వెలుగు చూసింది. చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని షాబాద్ చౌరస్తా కూడలిలో ఉన్న ఎంజి ఫుడ్ కోర్ట్ లో కుళ్ళిపోయి ఉన్న చికెన్ కోడిగుడ్లు, కూరగాయలు ఇతర ఆహార పదార్థాలు అధికారులకు దర్శనం వచ్చాయి. ఆహార తనకి లో భాగంగా బుధవారం మున్సిపల్ అధికారి రాఘవేందర్ రెస్టారెంట్ హోటల్లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఫ్రిజ్లో బూజు పట్టిన కుళ్లిపోయిన చికెన్ కోడిగుడ్లు ఇతర ఆహార పదాలను చూసి అధికారులు అవాకయ్యారు. కస్టమర్లకు నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న హోటల్ నిర్వాహకుడు 5000 రూపాయలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన కలెక్టర్ పమేలా సత్పతి

### కొనుగోలు కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయండి



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో, తుమ్మనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాలు పనితీరును పరిశీలించారు. కల్లాల వద్ద సన్నాలు, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను, మిల్లింగ్ కు పంపే ధాన్యం వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్దిష్ట తేమ శాతానికి రాగానే ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కట్టింగు, కోతలు లేకుండా కొనుగోళ్లు జరపాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం వచ్చేలా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చే మహిళలకు, ఉపాధి హామీ కూలీలకు 'ఆరోగ్య మహిళ' ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మెడికల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసీల్దార్ కనకయ్య, ఎంపిడిఓ సునీత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈఓ సౌమ్య ఉన్నారు.

## కొత్తపల్లి జంక్షన్ ఏర్పాటుకు కృషి: మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జంక్షన్ లలో ముఖ్యమైన జంక్షన్ కొత్తపల్లి జంక్షన్ అని, దీని ఏర్పాటు చేయబోతున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. బుధవారం కొత్తపల్లి జంక్షన్ ఏర్పాటు స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఇల్లందకుంట, ధర్మారం, కొత్తపల్లి వెళ్ళు దారిలో ఉన్న ప్రధాన కూడలి కొత్తపల్లి కూడలి (జంక్షన్) అని, ప్రజలకు ఎవరికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జంక్షన్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఇప్పటి వరకు 15లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన నిధులకై సిడిఎంఏకు లేఖ పంపినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఇల్లందుకుంట సీతారామ చంద్ర స్వామి ఆలయానికి వెళ్ళే వారు, ధర్మారం వైపు వెళ్ళేవారు, కొత్తపల్లి వారికి ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా చూస్తామన్నారు. ఈ జంక్షన్‌ను చూడగానే జమ్మికంట అభివృద్ధి తెలియాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, టి. పి. ఓ. శ్రీధర్, ఆర్ ఐ భాస్కర్ లతో పలువురు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**( చేవెళ్ల 16 (నినాదం న్యూస్):** చేవెళ్ల లోని పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ %డ% వైద్య కళాశాలలో ప్రీ కాన్వకేషన్ డే కోసం మొదటి బ్యాచ్ 2019 విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా ఫోటో సెషన్ లో విద్యార్థులతో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి,డైరెక్టర్ సంతోష్ రెడ్డి, డీన్ సత్యనారాయణ,కళాశాల ప్రిన్సిపాల్ జోయారాణి, తదితరులు పాల్గొన్నారు.

రాత్రి భోజనం తర్వాత 10 నిమిషాలు

# వాకింగ్ చేయండి చాలు..


## ఎన్ని లాభాలో తెలిస్తే..



భోజనం చేసిన తర్వాత కాసేపు వాకింగ్ చేయడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ పెరగకుండా ఉంటాయి. దీంతో డయాబెటిస్ ముప్పు నుంచి రక్షించుకోవచ్చు. వాకింగ్ చేయడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.
పేగుల నుంచి ఆహారం కిందకు జారేలా చేసి జీర్ణశక్తిని పెంచుతుంది. దీంతో జీర్ణ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనం చేసిన తర్వాత కాసేపు వాకింగ్ చేస్తే మెటబాలిజం రేటు పెరిగి కేలరీల ఖర్చు రెట్టింపు అవుతుంది. దీంతో బరువు అదుపులో ఉంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు భోజనం చేసిన తర్వాత వాకింగ్ చేయడం అలవాటు చేసుకోండి. దీనివల్ల పేగులు ఆరోగ్యంగా ఉండి మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ప్రతిరోజూ భోజనం చేసిన తర్వాత వాకింగ్ చేస్తే గుండెకు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీంతో హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉంటాయి. భోజనం తర్వాత వాకింగ్ చేస్తే ఒత్తిడి తగ్గిపోయి మనసు ప్రశాంతంగా మారుతుంది. ఉల్లాసంగా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. తిన్న తర్వాత వాకింగ్ చేస్తే రక్తంలోని కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. దీంతో రక్తపోటు అదుపులో ఉంటుంది. బీపీ సమస్యతో బాధపడేవారు భోజనం తర్వాత వాకింగ్ చేయడం మంచిది. భోజనం తర్వాత వాకింగ్ చేస్తే మెదడుకు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీంతో జ్ఞాపకశక్తి బాగుంటుంది. ఏకాగ్రత పెంచుకోవచ్చు. రాత్రి భోజనం తర్వాత కాసేపు వాకింగ్ చేయడం వల్ల బాడీ, మనసు ప్రశాంతంగా మారతాయి. ఒత్తిడి తగ్గి మంచి నిద్ర పడుతుంది. నిద్రలేమితో బాధపడేవారు వాకింగ్ అలవాటు చేసుకోవడం మంచిది. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారు కచ్చితంగా అన్నం తిన్నాక వాకింగ్ చేయడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు.


# ఖాళీ కడుపుతో ఆపిల్ సైడర్ వెనిగర్ తాగితే ఏమవుతుంది..

## ఈ జాగ్రత్తలు మస్ట్..



పండ్ల నుండి కొన్ని అద్భుతమైన ఉత్పత్తులు లభిస్తాయి. వాటిలో యాపిల్ సైడర్ వెనిగర్ ప్రత్యేకమైనది. ఇది సహజంగా పులియబెట్టిన ద్రవం, దీని తయారీకి యాపిల్స్ ను వాడతారు. ఇది వంటకాలలో, ఆరోగ్య చిట్కాలలో, అలాగే సౌందర్య సాధనాలలో ఒక ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకుంది. అయితే, దీనితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయి. ఉదయం వేళ ఖాళీ కడుపుతో యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుంటే శరీరంలోని విష పదార్థాలు తొలగిపోయి ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతారు. అయితే దీనిని సరిగా వినియోగించుకోవడం చాలా ముఖ్యం. దీన్ని ఎలా వాడాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వీటి వల్ల కలిగే బెనిఫిట్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:



ఆపిల్ సైడర్ వెనిగర్‌లోని సహజ ఆమ్లాలు మీ ప్రేగులు ఆహారాన్ని మరింత సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి. ఇది రోజంతా సాఫీగా జీర్ణక్రియకు దారితీస్తుంది ఉబ్బరం తగ్గడానికి సహాయపడుతుంది.

శరీర జీవక్రియకు మద్దతు ఇస్తుంది:

ఆపిల్ సైడర్ వెనిగర్‌లోని ఎసిటిక్ ఆమ్లం కొవ్వు జీవక్రియ జీర్ణక్రియకు సహాయపడుతుంది, తద్వారా మీ శరీరం శక్తిని మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుంది. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం చిన్న మోతాదులో తీసుకోవడం మంచిది.

సహజ రిఫ్రెషనర్:
దీని పుల్లని రుచి మీ ఇంద్రియాలను ఉత్తేజపరుస్తుంది. టీ కాఫీల వంటి కెఫీన్ పదార్థాలపై ఆధారపడకుండా ఉదయాన్నే ఉల్లాసంగా ఉండే శక్తిని అందిస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిలకు:
ముఖ్యంగా భోజనానికి ముందు నీటిలో కలుపుకుని తాగడం వల్ల ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెర స్థాయిలు శరీరానికి అందుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో ఏసీవీ కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర, హెచ్ బీఏ1సి స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది.

తాజా శ్వాస:
దీని సహజ ఆమ్లత్వం నోటిలోని చెడు బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే, దీనిని వాడిన వెంటనే ప్లెయిన్ వాటర్ తో నోటిని శుభ్రం చేసుకోవాలి.

మీ శరీరాన్ని రీసెట్ చేస్తుంది:
భోజనం తర్వాత, ఆపిల్ సైడర్ వెనిగర్ జీర్ణక్రియను సున్నితంగా ప్రేరేపిస్తుంది. దీంతో కడుపు నిండిన భావనను తగ్గిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును తగ్గిస్తుంది.

పేగు ఆరోగ్యానికి:
ముడి, వడకట్టని ఆపిల్ సైడర్ వెనిగర్‌లో ప్రయోజనకరమైన బ్యాక్టీరియా, ఎంజైమ్‌లు ప్రోటీన్లుంటాయి. ఇది ఆరోగ్యకరమైన పేగుకు దోహదం చేస్తుంది. సమతుల్య పేగు జీర్ణక్రియ, శక్తి స్థాయిలు మొత్తం శ్రేయస్సును మెరుగుపరుస్తుంది.

జాగ్రత్తలు:
ఈ ఆపిల్ సైడర్ వెనిగర్ ను ఎల్లప్పుడూ నీటితో కలిపి (6-8 ఔన్స్ నీటిలో 1-2 టీస్పూన్లు) తాగాలి, లేకపోతే ఇది గొంతు లేదా దంతాల ఎనామెల్‌ను దెబ్బతీస్తుంది. నీరు కలపకుండా తాగితే కడుపు సమస్యలు తలెత్తవచ్చు లేదా మందులతో సంకర్షణ జరగవచ్చు. మధుమేహం లేదా రక్తపోటు మందులు తీసుకునే వారు డాక్టర్‌ను సంప్రదించాలి.


# ఈ పండు యమ డేంజర్..!



## తినేముందు ఇవి చెక్ చేయండి

**మస్క్‌మెలన్ (ఖర్బూజా) వేసవిలో అత్యంత ఇష్టంగా తినే పండు. పుచ్చపండులాగానే ఇందుతోల కూడా తేమ శాతం అధికంగా ఉండి వెంటనే దాహాన్ని తీరుస్తుంది. ఇందులో నీటి శాతం (90-95%), ఫైబర్, విటమిన్ ఎ, సి, పొటాషియంతో సమృద్ధిగా ఉంటుంది. ఈ పండు జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ప్రయోజనాలను అందిస్తుంది. అయితే, ఈ నాలుగు రకాల సమస్యలు ఉన్నవారు దీనిని తినడం మానుకోవాలి లేదా వైద్య సలహా తీసుకోవాలి, ఎందుకంటే అధిక ఫైబర్, ఫ్రక్టోస్, పొటాషియం సమస్యలను తీవ్రతరం చేయవచ్చు. మితంగా, పగటిపూట మాత్రమే తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.**

జీర్ణ సమస్యలు
మస్క్‌మెలన్‌లో ఫైబర్ మరియు నీరు (90-95%) అధికంగా ఉంటాయి, ఇవి సాధారణంగా జీర్ణక్రియకు సహాయపడతాయి. కానీ, సున్నితమైన కడుపు, ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఐబీఎస్), లేదా గ్యాస్ట్రైటిస్ వంటి దీర్ఘకాల జీర్ణ సమస్యలు ఉన్నవారికి దీనిలోని ఫైబర్ మరియు సహజ చక్కెరలు (ఫ్రక్టోస్) కడుపు ఉబ్బరం, గ్యాస్, లేదా అసౌకర్యాన్ని కలిగించవచ్చు. ఎక్కువగా తినడం వల్ల ఈ సమస్యలు తీవ్రమవుతాయి.



సలహా తీసుకోవడం మంచిది.

మధుమేహం
మస్క్‌మెలన్‌కు మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్ (సుమారు 65) ఉంది, ఇది ఎక్కువ మొత్తంలో తిన్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్ ఉన్నవారు దీనిని తక్కువ మొత్తంలో, తక్కువ గ్లైసెమిక్ ఆహారాలతో కలిపి తినాలి. వైద్యుడు లేదా డైటీషియన్

మూత్రపిండ సమస్యలు
మస్క్‌మెలన్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది, ఇది సాధారణంగా ఉపయోగకరమైనప్పటికీ, దీర్ఘకాల మూత్రపిండ వ్యాధి వంటి సమస్యలు ఉన్నవారికి హానికరం. అధిక పొటాషియం స్థాయిలు మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచి, హైపర్‌కలేమియా వంటి సమస్యలను కలిగిస్తాయి.

**జాగ్రత్తలు:**
మస్క్‌మెలన్‌ను మితంగా, పగటిపూట తినడం మంచిది, రాత్రి తినడం వల్ల జీర్ణ సమస్యలు రావచ్చు. పైన పేర్కొన్న ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టర్‌ను సంప్రదించి ఆహారంలో చేర్చుకోవాలి. తినేముందు ఈ పండును శుభ్రంగా కడగాలి. ఈ సమాచారం సాధారణ ఆరోగ్య సలహా ఆధారంగా ఇవ్వబడింది, కాబట్టి ఆహార మార్పుల ముందు వైద్య నిపుణులతో సంప్రదించడం ఉత్తమం.



అలెర్జీలు లేదా సెన్సిటివిటీ
కొందరికి మస్క్‌మెలన్‌కు అలెర్జీ ఉండవచ్చు లేదా ఓరల్ అలెర్జీ సిండ్రోమ్ కారణంగా నోటిలో దురద, వాపు, లేదా గొంతు చికాకు వంటి లక్షణాలు కనిపించవచ్చు. పండ్లు, ముఖ్యంగా మెలన్‌లకు అలెర్జీ ఉన్నవారు దీనిని తినకుండా ఉండాలి లేదా వైద్య సలహా తీసుకోవాలి.

# వేసవిలో వీరు వెల్లుల్లి తిన్నారంటే..!

వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తినిస్తాయి. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. కానీ వేసవిలో వీటిని తినవచ్చా లేదా? అనే విషయంలో చాలా మందికి అయోమయం ఉంటుంది. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వేసవిలో వీటిని అధికంగా తీసుకోవడం మంచిది కాదు. ఎందుకంటే వెల్లుల్లి శరీరంలో సహజంగా వేడిని పెంచే ప్రభావాన్ని కలిగి ఉంటుంది. అంటే ఇది శరీరంలో వేడిని పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. వేసవిలో వాతావరణం ఇప్పటికే వేడిగా ఉన్నందున వీటిని అధికంగా తీసుకోవడం అంత మంచిది కాదు. దీని వల్ల మన శరీర వేడి మరింత పెరిగే అవకాశం ఉంది. మరి వేసవిలో వెల్లుల్లిని ఎవరు తినకూడదో? ఆ వివరాలు మీ కోసం..

**వెల్లుల్లి ఎవరికి మంచిది కాదు?**

నోటి పూతల, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు వేసవిలో పచ్చి వెల్లుల్లిని తినకూడదు. ఎందుకంటే ఇది ఆరోగ్య పరిస్థితిని



మరింత దిగజారుస్తుంది. ఒకవేళ ఖచ్చితంగా తినవలసి వస్తే, వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే తినడం మంచిది.

**ఎవరు తినవచ్చు?**

వెల్లుల్లిలోని ఆరోగ్యకరమైన లక్షణాలు జ్వరం, జలుబు, దగ్గు వంటి కాలానుగుణ వ్యాధుల లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. వాటిని పచ్చిగా తినడానికి బదులుగా, ఉడికించి కూరగాయలతో కలిపి తినవచ్చు. కానీ రోజుకు రెండు వెల్లుల్లి రెబ్బల కంటే ఎక్కువ తినకండి. పచ్చి వెల్లుల్లి నోటి దుర్వాసనను తగ్గిస్తుంది. బ్యాక్టీరియాను దూరంగా ఉంచుతుంది. కానీ దీన్ని అతిగా తినకూడదు. జీర్ణ సమస్యలు ఉన్నవారు వేసవిలో వెల్లుల్లిని మితంగా తీసుకోవచ్చు. ఇది కడుపు మంట, గ్యాస్ సమస్యలు, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

బాబోయ్ బంగారం..

# ఇక కొనలేమండోయ్..!

## ఈ ఏడాది చివరినాటికి లక్ష దాటి.. భారీగా పెరిగే ఛాన్స్..!!

లకారానికి మూడంటే మూడు అడుగుల దూరంలో ఉంది బంగారం. అది గట్టిగా పరుగులు పెడితే ఒక్క రోజులో లక్ష రూపాయలను దాటేసేలా ఉంది. గోల్డ్ రేట్లు తగ్గొచ్చని చెప్పిన అంచనాలను తల్లకిందులు చేసి మరీ%ా% పదండి ముందుకు అంటోంది పసిడి.

బంగారం ధరలపై గోల్డ్‌మన్ శాక్స్ ఇచ్చిన అంచనాలు చూస్తుంటే గుండె జారి గల్లంతవ్వాల్సిందే. ఇండియన్ మార్కెట్లోనే కాదు.. ఇంటర్నేషల్ మార్కెట్లో సైతం బంగారం హైరేట్ ర్యాలీ ఇంకా కంటిన్యూ అవుతుందని గోల్డ్‌మన్ శాక్స్ అనే రీసెర్చ్ కంపెనీ నివేదిక చెబుతోంది.

లక్ష కాదు.. లక్షా పాతిక ఇది పక్కా అంటుంది గోల్డ్‌మన్ శాక్స్ అనే కంపెనీ రిపోర్ట్. ఈ ఏడాది చివరినాటికి పసిడి ధర రూ.1.25లక్షలు చేరే చాన్స్ ఉందని గోల్డ్‌మన్ శాక్స్ అనే కంపెనీ నిపుణులు చెబుతున్నారు. బంగారం ధరలపై ఈ ఏడాదిలో ఇప్పటిదాకా గోల్డ్‌మన్ శాక్స్ తమ అంచనాలను



మూడుసార్లు సవరించింది. తొలుత ఔన్స్ 3వేల 300 డాలర్లుగా, ఆ తర్వాత 3వేల 700 డాలర్లుగా, ఇప్పుడు 4వేల 500 డాలర్లు అని చెబుతుంది. ఈ లెక్కన మనదేశంలో బంగారం ధర లక్షా 25వేల రూపాయలకు చేరవచ్చని చెబుతున్నారు.

అసలు గోల్డ్‌మన్ శాక్స్ అంటే ఏంటి? ఈ సంస్థ ఇచ్చిన, ఇస్తోన్న అంచనాలకు ఎందుకింత ప్రాధాన్యం..? అంటే ఆర్థిక సేవలు అందిస్తూ, ఫైనాన్షియల్ రీసెర్చ్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్న సంస్థ ఇది. 1869లో న్యూయార్క్‌లో సేవలు ప్రారంభించిన గోల్డ్‌మన్ శాక్స్ ఇచ్చే నివేదికలకు, వేసే అంచనాలకు చాలా ప్రాధాన్యం ఉంది. 20 ఏళ్లలో బంగారంపై 9సార్లు గోల్డ్‌మన్ శాక్స్ నివేదికలు ఇచ్చింది. ఆ రిపోర్ట్స్ చెప్పినట్లు 8 సార్లు బంగారం ధరలు పెరిగాయి. మరి తొమ్మిదో నివేదిక ఊహించినట్లే గోల్డ్ పెరుగుతుందా..? అన్న ఉత్కంఠ నెలకొంది.

అసలు బంగారం ధరలు పెరగడానికి కారణం ట్రంప్ వేస్తున్న సుంకాలే. వేలంపాట రేటు పెరిగినట్లు సుంకాలు పెరుగుతున్నాయి. రెండు ప్రపంచయుద్ధాలను చూసిన ప్రపంచం- ఇలాంటి వాణిజ్యయుద్ధాన్ని మాత్రం చూడలేదు. ఇలాంటి సుంకాల మోతను చూడలేదు. వాణిజ్య యుద్ధం ముదిరితే బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోవచ్చన్న అభిప్రాయాలు ఎప్పట్నుంచో వినిపిస్తున్నాయి. గోల్డ్‌మన్ శాక్స్ కూడా ఇప్పుడిదే చెబుతుంది. ఇప్పటికే గోల్డ్ రేట్లు లక్షకు చేరువైన నేపథ్యంలో ఈ అంచనా అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

నినాదం మార్కెట్

## ధోని మనస్సు దోచిన నయా కారు..

సిట్రోయెన్ కంపెనీకు సంబంధించిన సీ3 కారులో 'డార్క్' ఎడిషన్‌ను ఇటీవల ప్రకటించింది. సీ3తో పాటు ఎయిర్ క్రాస్, బసాల్ట్ కార్లల్లో బ్లాక్ ఎడిషన్‌ను లాంచ్ చేశారు. ఈ ప్రత్యేక ఎడిషన్లు మూడు వాహనాల టాప్ వేరియంట్లలో అందుబాటులో ఉంటాయి. సిట్రోయెన్ వాటిని పరిమిత సంఖ్యలో ఉత్పత్తి చేస్తుంది. దీని ధర సంబంధిత ఎక్స్- షోరూమ్ ధరల కంటే రూ. 19,500 ఎక్కువగా ఉంటుంది. అదనంగా భారత క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోని బసాల్ట్ డార్క్ ఎడిషన్‌కు సంబంధించిన మొదటి యూనిట్ యజమానిగా మారారని కంపెనీ అధికారిక ప్రకటనలో పేర్కొంది.

మూడు సిట్రోయెన్ మోడల్స్ డార్క్ ఎడిషన్ బ్లాక్ ఎక్స్‌టీరియర్‌తో ఆకట్టుకుంటాయి. ఈ పరిమిత-రన్ మోడల్స్‌లో బాడీ సైడ్ మోల్డింగ్ పై డార్క్ క్రోమ్ యాక్సెంట్లు, చెవ్రాన్ బ్యాడ్జ్, ఫ్రంట్ గ్రిల్ ప్రామాణిక వెర్షన్ల నుంచి వేరు చేసే ఇతర అంశాలుగా ఉంటాయి. అదనంగా బంపర్లు, డోర్ హ్యాండిల్స్ గ్లోస్ బ్లాక్ ట్రీట్మెంట్లతో ఆకట్టుకుంటాయి. ఇక ఇంటీరియర్ విషయానికి వస్తే క్యాబిన్ లోపల కూడా బ్లాక్ ఎడిషన్ థీమ్ కొనసాగుతుంది. బ్లాక్ లెథరెట్ సీట్లు, లెథరెట్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెల్స్, 'కార్బన్' బ్లాక్ ఇంటీరియర్లు ఆకట్టుకుంటాయి. ఇతర ప్రత్యేకమైన అంశాల్లో రెడ్ కలర్ డిటెయిలింగ్, వివిధ టచ్ పాయింట్లపై హై-గ్లోస్ ఫినిషింగ్లు ఆకర్షిస్తున్నాయి.

**ధరలు ఇలా..**

సిట్రోయెన్ బసాల్ట్ డార్క్ ఎడిషన్ రూ. 12.80 లక్షలు (ఎక్స్-షోరూమ్)

ఎయిర్క్రాస్ డార్క్ ఎడిషన్: రూ. 13.13 లక్షలు (ఎక్స్-షోరూమ్)

సీ3 డార్క్ ఎడిషన్ రూ. 8.38 లక్షలు (ఎక్స్-షోరూమ్)

# దేశంలో నంబర్ వన్ బ్యాంకు ఏది? టాప్ 10 జాబితాను విడుదల చేసిన ఆర్బీఐ

**ఇటీవలి కాలంలో బ్యాంకు మోసాల రేటు గణనీయంగా పెరిగింది. ఫలితంగా పెద్ద సంఖ్యలో ఖాతాదారులు మోసపోయారు. మనం మన జీవితాంతం పొదుపు చేసిన డబ్బును బ్యాంకులో జమ చేస్తాము. అయితే, ఆ బ్యాంకులో ఒక పెద్ద కుంభకోణం జరిగి, బ్యాంకు విఫలమైతే అది మనకు పెద్ద ఆర్థిక సంక్షోభాన్ని కలిగిస్తుంది. ఇప్పటివరకు ఇలాంటి బ్యాంకు దివాలా సంఘటనలు చాలా జరిగాయి. కానీ మీరు ఎప్పుడైనా దీని గురించి ఆలోచించారా? లేదా భారతదేశంలో అత్యంత సురక్షితమైన బ్యాంకు ఏది కావచ్చు? ఈ విషయంలో ఆర్‌బిఐ ఇటీవల పది బ్యాంకుల జాబితాను విడుదల చేసింది. భారతదేశంలో అత్యంత సురక్షితమైన బ్యాంకు ఏదో తెలుసుకుందాం.**

దేశీయంగా వ్యవస్థాగతంగా పేదరికంలో ఉన్న బ్యాంకుల ఆధారంగా పది బ్యాంకుల జాబితాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ పది బ్యాంకులు దేశంలోనే అత్యంత సురక్షితమైన బ్యాంకులుగా పరిగణించింది. ఈ జాబితాలో నంబర్ వన్ స్థానంలో ఉన్న బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ఇది ఆర్బీఐ జాబితా ప్రకారం దేశంలోనే అత్యంత సురక్షితమైన బ్యాంకుగా పరిగణించింది.

భారతదేశంలో టాప్ 10 సురక్షితమైన బ్యాంకులు

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
2. %ఎణఖీజ% బ్యాంక్
3. ఐసిఐసిఐ బ్యాంక్




4. కోటక్ మహీంద్రా బ్యాంక్
5. యాక్సిస్ బ్యాంక్
6. ఇండస్‌ఇండ్ బ్యాంక్
7. బ్యాంక్ ఆఫ్ బరోడా
8. పంజాబ్ నేషనల్ బ్యాంక్
9. యూనియన్ బ్యాంక్
10. కెనరా బ్యాంక్

డబ్బు పెట్టుబడి పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండండి

చాలా మంది డబ్బు పెట్టుబడి పెట్టేటప్పుడు అధిక రాబడి ఆకర్షణలో పడిపోతారు. అయితే దీని ఫలితంగా ఇటువంటి సందర్భాల్లో వారు మోసపోయిన సంఘటనలు చాలా వెలుగులోకి వచ్చాయి. ఒక క్రెడిట్ యూనియన్ లేదా ఆర్థిక సంస్థ పెట్టుబడిదారులను ఎక్కువ డబ్బుతో ఆకర్షిస్తుంది. ఆశా క్రెడిట్ యూనియన్లు జాతీయం చేసిన బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ రేట్లను అందిస్తాయి. కానీ అవి బ్యాంకుల కంటే విఫలమయ్యే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటాయి. అందువల్ల, అటువంటి క్రెడిట్ సంస్థలు లేదా ఇతర ఆర్థిక సంస్థలలో %ఖీణ%లు చేసే పెట్టుబడిదారులు జాతీయం చేసిన బ్యాంకులలోని పెట్టుబడిదారుల కంటే ఎక్కువ రిస్క్ తీసుకుంటున్నారు. అందువల్ల మీ జీవితకాల పొదుపులు సురక్షితంగా ఉండేలా చూసుకోవడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

## ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు
# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- కోనుగోలు సమస్యలపై రైతులు 08728-224045 నెంబర్‌కు ఫోన్ చేయాలి




పెద్దపల్లి, ఏప్రిల్16 (నినాదం) : పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని , నాణ్యమైన పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నామని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ సైతం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ఐకెపి, ఫ్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గోన సంచులు, లారీల ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 7995050780 ఫోన్ నెంబర్ కు కాల్ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుందని రైతులకు ధాన్యం కొనుగోలు అంశంలో ఎటువంటి ఫిర్యాదులు సమస్యలు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 08728-224045 కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16(నినాదం న్యూస్) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం, పెంచికల్పేట్ మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో బుధవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. దహెగాం మండలానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు, పెంచికల్పేట్ మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి కోసం ప్రభుత్వం లాంఛనంగా ఇస్తున్న ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు కవిత, వెంకటేశ్వర్, ఎంపిడిఓ ఆల్బర్ట్, డిప్యూటీ తహసీల్దార్ ఆత్రం చిన్ను, ఆర్ఐ నాగభూషణం, ఎంసి ధన్ రాజ్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ ధనుంజయ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, భాజపా ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, మండల అధ్యక్షులు రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే ప్రధాన ధ్యేయం



మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 16( నినాదం న్యూస్): పేద ప్రజల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో 253 మంది లబ్ధిదారులకు, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, 345 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుర్మిల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆవేదన

- రాష్ట్ర కమిటీ ఆదేశాలతో దశలవారీగా నిరసనలు



చెన్నూర్ ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న జైపూర్ మండలం పరిధిలోని వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తూనే వారి సమస్యల పై నిరసన చేపట్టారు. బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర కమిటీ విడుదల చేసిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ ఎంపీ ఓ శ్రీపతి బాపురావులకు వినతి పత్రాలు అందించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సంగం జిల్లా ఉప అధ్యక్షుడు సుందిళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి జీతాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబాలు నెల జీతం పైనే ఆధారపడి జీవిస్తున్నట్లు గ్రహించాలని గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కోరారు. ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘానికి అనుబంధంగా మెదులుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని మం డలాల్లో విధులు నిర్వహినే సమస్యల సాధనకై దశల వారీగా నిరసన కార్యక్రమాలకు దిగుతున్నట్లు పేర్కొన్నారు. 19, 20 తేదీల్లో ఆయా జిల్లాల్లోని మంత్రులకు కమిటీల ద్వారా వినతి పత్రాలు అందించి, జిల్లా కలెక్టర్, డిఆర్‌డిఓలకు వినతి పత్రాలు అందిస్తామన్నారు. చివరగా ఈనెల 24 న చలో సి ఆర్ డి హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు వీరికి సంఘీభావం తెలిపి, ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా సలహాదారు రజిని, రాము ,మల్లేష్, శిరీష, తిరుపతి పాల్గొన్నారు,

## మండల పరిషత్‌లో అధికారుల సమీక్ష సమావేశం



చెన్నూర్ ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్) : జైపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తాసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం చేపట్టారు. బుధవారం అన్ని శాఖల ఎజెండా వారిగా ముఖ్యంశాలు సమావేశంలో పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆయా శాఖల పరంగా వివిధ గ్రామ పంచాయతీల వారిగా అభివృద్ధి పనుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం ఉండకూడదు అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ శ్రీపతి బాబురావు అన్ని శాఖల వారిగా పురోగతి పై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటేష్ ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ముస్తఫా, ఇరిగేషన్ ఏ ఏ ఈ అఖిల, ఏ ఏ ఈ పి ఆర్ రాజ్ కుమార్, ఈజీఎస్ ఏపీవో బాలయ్య, సెర్ఫ్ సి సి సరిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత , ఆర్ఐ లు తిరుపతి, అపర్ణాదేవి, విద్యుత్ ఏ ఈ మనోహర్, ఇందారం ఏ ఈ ఓ ప్రణీత, సమస్త గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ధర్నాలు రాస్తారోకోలు చేస్తే ఉపేక్షించేది లేదు

- మంథని ఎస్ఐ డీ.రమేష్



మంథని, ఏప్రిల్16 (నినాదం న్యూస్) : మంథని పట్టణం లో ధర్నా లు, రాస్తారోకోలు చేస్తే ఉపేక్షించేది లేదని మంథని ఎస్ఐ డి రమేష్ గురువారం ప్రకటనలో తెలిపారు. మత విద్వేషాలు, ధర్నాలు రాస్తా రోకోలు అనుమతి లేకుండా ఎవరైనా నిర్వహిస్తే చట్టపరమైన చర్య లు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీ నిర్వహించరాదన్నారు. డీజే లకు అనుమతి లేదని, డ్రోన్ కెమెరాలను ఎగరవేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా నిరసనలు, దిష్టిబొమ్మ దగ్ధం చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదం : వ్యక్తి దుర్మరణం





పెద్దపల్లి, ఏప్రిల్16(నినాదం) : జిల్లా కేంద్రంలోని కూనారం రోడ్డు వద్ద రాజీవ్ రహదారిపై బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మల్యాల రాజేశం (59) అనే వడ్రంగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి పట్టణానికి చెందిన మల్యాల రాజేశం ద్విచక్ర వాహనంపై వృత్తి రీత్యా టేకు కర్ర సామాగ్రి తీసుకొని వెళ్తుండగా, జిల్లా కేంద్రంలోని కూనారం కూడలి రోడ్డు వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేశం తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పెద్దపల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి దారితీసిన కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**బై పాస్ రోడ్డు కుమోక్షం ఎప్పుడు..**

బై పాస్ రోడ్డు లేక మృత్యువాత పడుతున్న వైనం.. బై పాస్ రోడ్డు కోసం పట్టణ ప్రజలు ఎదురు చూస్తు న్నారు. స్థానిక ఎమ్మెల్యే గెలిచిన అనంతరం బై పాస్ రోడ్డు వేస్తానని ప్రగ ల్భాలు పలికారు. కానీ ఇప్పటి వరకు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నదని పట్టణంలో చర్చ జోరుగానే సాగుతోంది. పేరుకే బై పాస్ రోడ్డు వేస్తానని చెప్పి మాటలకే పరిమితమ య్యింది. గెలిచాక ఆ ఊసే ఎత్తడం లేదని పట్టణంలో దుమ్మెత్తి పోస్తున్నారు. బై పాస్ రోడ్డు లేక చాలా మంది మృత్యువాత పడుతున్నారు. ఇక నైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బై పాస్ రోడ్డు వేయాలని ప్రజలు మొర పెట్టుకున్నారు. ఎంత మంది మృత్యువాత పడితే గాని బై పాస్ రోడ్డుకు మోక్షం లభిస్తుందని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు.

## వడదెబ్బ బాధితులకు 4 లక్షల పరిహారం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



మంథని ఏప్రిల్ 16( నినాదం న్యూస్): మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో వడదెబ్బ బాధితులకు వెంటనే 4 లక్షల పరిహారం చెల్లించాలని బుదవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బతో చనిపోయిన వ్యవసాయ కార్మికులకు వెంటనే పరిహారం ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా చేసిన పోరాటాల ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వడదెబ్బతో చనిపోయిన కుటుంబాలకు 4 లక్షల పరిహారం ప్రకటించి జీవో జారీ చేసిందని 4 లక్షలు కాకుండా పదిలక్షల పరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు కూలీల డబ్బులు ఇవ్వలేదని వెంటనే విడుదల చేసి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




చెన్నూర్ ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) : జైపూర్ మండలంలో ఐకెపి వరి ధాన్యం కొల్లూరు కేంద్రాలను వివిధ గ్రామపంచాయతీలో ప్రారంభించినట్లు ఏపీఎం రాజ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం గంగిపల్లి, కుందారం, కిష్టాపూర్, పౌనూరు, శివారం, బెజ్జాల, ముదిగుంట గ్రామాలలోసంబంధిత మహిళా సంఘాల ద్వారా కొనుగోడు కేంద్రం ప్రారంభించామన్నారు. వీటిని ఐకేపీ మహిళా సంఘాల ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు వడ్లను శుభ్రం చేసి, నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. ధాన్యం మ్యాచర్ 17 కంటే తక్కువ ఉండకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. సన్న రకం వడ్లకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందుకోవాలని కోరారు. గ్రేట్ ధాన్యానికి రూ 2320/, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ 2300 ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. రైతులు దళాలను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, సీసీలు, పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల నైపుణ్యత పెంపొందుతుంది

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్
- బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించిన గ్రంథాలయ చైర్మన్




సుల్తానాబాద్, ఎప్రిల్ 16 (నినాదం న్యూస్): పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల నైపుణ్యత పెం పొందుతుంది అని, జాతీయస్థాయిలో బహుమ తులు పొందిన విద్యార్థులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అభినందిం చారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని శ్రీ చైతన్య స్కూల్ యందు ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షల లో వరుస మొదటి, మూడవ, నాలుగు, ఐదోవ బ హుమతులు పొందిన విద్యార్థులను చైర్మన్ అభి నందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జాతీయస్థాయి పోటీ పరీక్షలతో విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెంపొందుతుందనిఅన్నారు. అలా గే లక్ష్యాలను సాధించాలని తపన విద్యార్థుల్లో క లుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మమత రెడ్డి సిబ్బందితో కలిసి గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏ జి యం రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, డీన్ కుమార్, ఉపాధ్యాయులు రం జిత్ కుమార్, సుమలత, శ్రీ లక్ష్మి ,మానస, అక్షర, అ వుట్ సోర్స్ఇంచార్జిరంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే
# పోలీస్ ప్రజా భరోసా ఉద్దేశం

- కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి




కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్): గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంత మైన వాతావరణం నెలకొల్పడమే పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం ఉద్దేశమని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో బుధవారం రాత్రి స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమానికి సీఐ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. నేరాల్లో చిక్కుకుంటే యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందడంలో, విదేశాలకు వెళ్లడం, పైచదువుల విషయంలో సమస్యలు వస్తాయని చెప్పారు...సామాజిక అంశాలు చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతు న్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్, కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, ఏఎస్ఐ లింగారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయండి

- అంబేద్కర్ విగ్రహాన్ని బస్టాండ్‌లోకి మార్చండి
- హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య



భీమదేవరపల్లి ఏప్రిల్ 16 (నినాదం న్యూస్): ఎల్కతుర్తి నుంచి మెదక్ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులలో భాగంగా ముల్క నూర్ బస్టాండ్ వద్ద చేపట్టిన రహదారి నిర్మాణ పనులను హనుమ కొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం పరిశీలించారు. రహదారి పక్కనే ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. రహదారి పక్కనే కొద్ది అడుగుల దూరం లోనే ఉన్న బస్టాండ్ కార్నర్ స్థలానికి అంబేద్కర్ విగ్రహాన్ని మార్చాల న్నారు. ఈ సందర్భంగా స్థానికులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల శాఖ డిఈ మనోహర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ప్రజా గ్రంథాలయానికి వసతులు**

ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయంలో వసతుల కల్పనకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలోని రీడింగ్ రూమ్, కంప్యూటర్ రూమ్, పై అంతస్తును కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయానికి సోలార్ పవర్ సౌకర్యంతో పాటు అదనంగా కంప్యూటర్లను కల్పిస్తామన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవిధంగా గ్రంథాలయంలో ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు
# త్వరగా పూర్తి చేసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



భీమదేవరపల్లి ఏప్రిల్ 16 (నినాదం న్యూస్): మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి లో పలువురు లబ్ధిదారులకు చెందిన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం చేపట్టి ఎన్ని రోజులు అవుతుం దని, నిర్మాణానికి మెటీరియల్ ఎక్కడినుండి తెచ్చుకుంటున్నారని, ఇప్పటివరకు ఎంత ఖర్చయిందని, ఎంత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టారని గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునే విధంగా చూడాలన్నారు. బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు రెండు రోజుల్లో లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో జమా చేయనున్నట్లు తెలిపారు. ఈ గ్రామానికి ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇప్పటివరకు ఎన్ని ప్రారంభమయ్యాయి అని ఎంపీడీవో వీరేశంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధి దారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఆశ వర్కర్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా వైద్యాధికారి



భీమదేవరపల్లి ఏప్రిల్ 16 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముల్కనుర్ ఆరోగ్య కేంద్రం కొత్తకొండ సబ్ సెంటర్ చంటాయ పల్లె గ్రామ ఆశ కార్యకర్త అందె స్వరూప అనారోగ్యంతో ఇటీవల మరణించింది . మరణించిన ఆశ కార్యకర్త కుటుంబానికి ఓదార్పుగా ఆర్థిక సహాయం చేయాలని సంకల్పంతో , ముల్కనుర్ వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి ఆలోచనతో జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య నాయకత్వంలో మొత్తం హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులందరూ ముందుకు వచ్చి 1,10,000ఒక లక్ష్య పది వేల రూపాయలు, సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ ఫాతిమానగర్ డైరెక్టర్ బాల స్వామి రెడ్డి 20,000 ఇరవై వేల రూపాయలు, మరియు మొత్తం జిల్లా ఆశ కార్యకర్తలు42,500నలభై రెండు వేల ఐదు వందల రూపాయలు జమ చేసి ఈ రోజు ఆశ కార్యకర్త స్వరూప కుటుంబ సభ్యులకు అందజేసి ఆమె సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా అల్లెం అప్పయ్య , ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా.అహ్మద్ , డా.మంజుల డెమో అశోక్ రెడ్డి, స్థానిక పల్లె దవాఖాన వైద్యులు డా.మౌనిక డా.నివేదిత ,సూపర్వైజర్ రాజయ్య స్థానిక సబ్ సెంటర్ సిస్టర్స్ అనిత కుమారి,సత్యవేద ,గీత , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి

# రైస్ మిల్లులకు తరలించాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 24 గంటల ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి
- వ్యవసాయ మార్కెట్ యార్డును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సుల్తానాబాద్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యా న్ని సత్వ రమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తర లించాలని జిల్లాకలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.బు ధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలె క్టర్ డి.వేణు తో కలిసి సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి ధాన్యం కొనుగో లు కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ,భారత ఆహార సంస్థ నిర్దేశిం చిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెం టనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చే యాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శు భ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధా న్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం తరలిం పు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తు గా ప్లానింగ్ చేసు కోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొను గోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్మిల్లులకు మా త్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్సూ చించారు. దానంత తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రా ల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అ న్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం నాణ్య త ప్రమాణాలుపై రైతులకు విస్తృతంగాఅవగాహ న కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడే ఏ రకం ధా న్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకంధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉం టుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నా రు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనే జర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, డిప్యూటీ తాహసిల్దార్ మహేష్, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ రాష్ట్రానికి వెలుగునిస్తుంది



- సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించిన ఏకైక పార్టీ
- 27న గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి
- కేసీఆర్ సభకు భారీగా తరలి రావాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** ఈనెల 27న వరంగల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ రాష్ట్రానికి వెలుగునిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ధీమ వ్యక్తం చేశారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహలో ముత్తారం రామగిరి కమాన్పూర్ మంథని మండలాల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి , అనంతరం రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఒక గొప్ప ఆశయం కోసం ఆవిర్భవించి ఆ ఆశయాన్ని సాధించిన ఏకైక పార్టీ అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ టిఆర్ఎస్ పార్టీ గా పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 25 సంవత్సరం లో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ గారి పిలుపు మేరకు ఎప్రిల్ 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు,మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో భీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండా ను ఆవిష్కరించాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని.. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు, కేసీఆర్ గారి స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారన్నారు, ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు, ఈనెల 27న వరంగల్ లో జరగనున్న భీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణాలు, సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు





- విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** ఆలయ నిర్మాణాలు, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు మన సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలుగా చెప్పుకోవచ్చునని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని పాత బజార్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడే జరుగుతున్న హెూమాలను సందర్శించిన ఎమ్మెల్యేకు పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో ప్రజల మధ్యన సఖ్యత ఏర్పడుతుందని, సమిష్టిగా నిర్వహించుకునే ఈ కార్యక్రమాల వలన పండగ వాతావరణం నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రూ.3లక్షల 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చలించిన హృదయం.. అందించెను దాతృత్వం



- మానవత్వం చాటుకున్న మరిపెడ ఎస్సై సతీష్
- రోడ్డు ప్రమాదంలో ఇంటికే పరిమితమైన వ్యక్తికి రూ. 5వేల ఆర్థిక చేయూత
- ఆపన్న హస్తాల కోసం ఎదురు చూపు
- దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలి

**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 16(నినాదం న్యూస్) :** రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం..రోజు కూలికి వెళ్తే గాని గడవని ఇల్లు.. వారిద్దరూ వారికి ఇద్దరు పిల్లలు.. ఇంతలో పెద్ద విషాదం.. పనికి వెళ్తూ ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితమయ్యారు. కుటుంబం అంతా ఆధారపడిన వ్యక్తి ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఇల్లు గడవలేని దీనస్థితి వారిది.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బోట్య తండా కు చెందిన ధరంసోత్ నవీన్ వంటలు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలోనే పనికి వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదానికి గురై అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు.కానీ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినా మతిస్థిమితం సరిగా లేక బయటికి వెళ్లి పని చేయలేని పరిస్థితి.ఇంటి వద్ద ఉండటంతో నవీన్ భార్య కూడా భర్తకు చూసుకోవాలిగా పరిస్థితి.దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా నలిగిపోతుంది.ఈ క్రమంలోనే కేసు దర్యాప్తులో భాగంగా ఇంటికి వెళ్లిన మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ కుమార్ నరేష్ దీనస్థితిని చూసి చలించి పోయారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం అని తెలపడంతో తన వంతు సహాయంగా రూ.5000 నరేష్ కుటుంబానికి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని,నవీన్ కోలుకునే వరకు చేయూత అందించాల్సిందిగా తండావాసులు కోరుతున్నారు..

NINADAM CINEMA


## చిత్రసీమలో ఏఐ వినియోగం



**- త్వరలోపే కంపెనీ ప్రారంభించనున్న దిల్‌రాజు**

టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజు సినీ రంగంలో మరో వినూత్న ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నాడు. క్వాంటం ఏఐ గ్లోబల్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మీడియా కంపెనీని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త వెంచర్ ద్వారా సినీ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో మే 4న కంపెనీ పేరు సహా పూర్తి వివరాలను వెల్లడించనున్నారు. ఈ ప్రకటనను దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధికారికంగా విడుదల చేసింది, ఈ సందర్భంగా ఓ వీడియోను కూడా షేర్ చేశారు. ఈ కొత్త కంపెనీ వినోద రంగానికి ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన ఏఐ సాధనాలను అభివృద్ధి చేసి అందించనుంది. దిల్ రాజు ఈ సహకారం గురించి మాట్లాడుతూ, సినిమా నిర్మాణంలో ఏఐ సాంకేతికత ద్వారా కొత్త అవకాశాలను సృష్టించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ ప్రకటన సినీ అభిమానులు, ఇండస్ట్రీ నిపుణులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## హరిహరవీరమల్లు పవన్ యాక్షన్ సీన్స్




పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమాపై జ్యోతికృష్ణ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను రూపొందించే బాధ్యత పవన్ కల్యాణ్ తీసుకున్నారు. ఈ సినిమా లో మొత్తం ఆరు యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. 20 నిమిషాలపాటు- ఉండే ఒక దాన్ని పవన్ రూపొందించారు. ఇది ఎంతో ప్రత్యేకమైనది. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులు దీన్ని చిత్రీకరించాం. దీని కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. గ్రౌండ్ వర్క్ చేశారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని తెలిపారు. ఇక ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నట్లు జ్యోతికృష్ణ తెలిపారు.

## డ్రగ్స్ అలవాటున్న వారితో నటించను



**- మళయాల నటి విన్సీ సోనీ అలోషియన్**

డ్రగ్స్ అలవాటున్న హీరోలతో ఇకముందు నటించకూడదని మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్న నటి విన్సీ ఈ విషయం చెప్పారు. ఒక సినిమా సెట్స్‌లో హీరో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు. అయితే అతడి పేరును మాత్రం విన్సీ వెల్లడించలేదు. సినిమా షూటింగ్ సమయంలో ఆ హీరో డ్రగ్స్ తీసుకున్నాడు. నాతో అనుచితంగా ప్రవర్తించాడు. ఆ షూటింగ్ జరిగినన్ని రోజులు ఎంతో ఇబ్బందిపడ్డా. తన ముందే దుస్తులు మార్చుకోమని ఇబ్బందిపెట్టాడు. అందరి ముందే ఇలాంటి మాటలు మాట్లాడేవాడు. నా జీవితంలో ఇది ఒక అసహ్యకరమైన సంఘటన. దీని తర్వాత ఇక డ్రగ్స్ అలవాటు ఉన్న నటులతో నటించకూడదని నిర్ణయించుకున్నాను. నేను తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహుశా భవిష్యత్తులో నాకు సినిమాల్లో ఎక్కువ అవకాశాలు రాకపోవచ్చు. కానీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నాను. ఈ వ్యసనం ఉన్న వారితో నేను నటించను. నాతో అలా ప్రవర్తించిన నటుడి గురించి అందరికీ తెలుసు కానీ ఎవరూ స్పందించలేదు. డ్రగ్స్ తీసుకోవడం అతడి పూర్తి వ్యక్తిగత విషయం కావచ్చు.. కానీ, వృత్తిపరమైన వాతావర ణంపై అది ప్రభావం చూపకూడదు. ఇది ఆమోదయోగ్యం కాదని విన్సీ అన్నారు. ప్రస్తుతం విన్సీ సోనీ ఆరోపణలు మలయాళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే ఈ పరిశ్రమలో ఎంతోమంది మహిళలు కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ- గతేడాది ఓ నివేదిక స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో నటి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.



## బంధం బలంగా ఉండాలంటే..

# ఒంటరితనం రావద్దు

**- రష్మిక హాట్ కామెంట్స్**

ప్రజంట్ బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ లో బాగా వినిపిస్తున్న పేరు రష్మిక మందన. సక్సెస్‌లతో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ క్షణం తీరిక లేకుంగా వరుస షూటింగ్‌లతో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో క్రేజీ స్టార్‌గా మారిపోయిన రష్మిక.. ఆయుష్మాన్ ఖురానా తో 'థామా' అనే చిత్రంలో బిజీగా ఉంది. ఇది హారర్ మూవీ కావడంతో గత కొన్ని రోజుల నుంచి నైట్ షూట్ అంటూ తిరుగుతోంది. ఇక మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే. రౌడి హీరో విజయ్, రష్మిక ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారన్నే వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. చాలా సార్లు వీరిద్దరు మేము జస్ట్ ఫ్రెండ్ అని చెప్పిన.. ఏ వెకేషన్‌లకు వెళ్లినా ఇద్దరు కలిసే వెళతారు. ఇద్దరూ ఒకే చోట ఉంటారు.. కానీ వేర్వేరు ఫొటోలను షేర్ చేస్తుంటారు. అయితే తాజాగా రష్మిక రిలేషన్ షిప్ గురించి ఓ పోస్ట్ పెట్టింది.. రష్మిక కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆమెకు సంబంధించిన ప్రతి ఒక అప్ డేట్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'రిలేషన్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే పాటించాల్సిన రూల్ ఏంటో తెలుసా? ఎప్పుడూ ఏ క్షణం అయినా సరే ఒంటరిగా బాధపడే రోజు రాకుండా చూసుకోవాలి.. కష్టసుఖాల్లో ఇద్దరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయి విడవద్దు అనే రూల్ పెట్టుకుంటే చాలు' అని ఎక్కడో వచ్చిన ఓ పోస్ట్‌ను, తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అంతే కాదు 'ఈ రూల్‌ని నేను కూడా నేను కూడా అంగీకరిస్తున్నా.. ఒప్పుకుంటున్నా' అని రష్మిక రాసుకొచ్చింది.

## అరుంధతి,అమ్మోరు లాంటి సినిమా




**- ఓదెల-2పై శర్వానంద్ ఆసక్తికర కామెంట్స్**

'ఓదెల 2' టీ-జర్ చూడగానే 'అరుంధతి', 'అమ్మోరు' సినిమాలు చూసిన అనుభూతి కలిగింది. ఏదో మ్యాజిక్ జరగనుందనే నమ్మకం నాకుందని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'ఓదెల 2' ప్రీరిలీజ్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమన్నా ప్రధాన పాత్రలో సంపత్ నంది సూపర్ విజన్‌లో రూపొందిన పాన్ ఇండియా చిత్రమిది. అశోక్ తేజ దర్శకత్వం వహించారు.హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్ సింహ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. 'సంపత్ నందితో ఏడాదిగా కలిసి ప్రయాణిస్తున్నా. ఆయనొక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు చిత్రాలు చేశారంటే మామూలు విషయం కాదు. నాకు ఆమెను హీరోయిన్ అని పిలవడం ఇష్టం లేదు. తనొక అద్భుతమైన ఆర్టిస్ట్.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741